AADOIE284

CI

AADO1E 284

గుంటూరు శేషేంద్రశర్మ

రక్తపు వంపు

(కవితలు)

THE ARC OF BLOOD

POET'S NOTEBOOK

SESHENDRA SARMA

PUBLISHED BY

The Indian Languages Forum

GOSHAMAHAL, HYDERABAD-12.

First Edition : 1974.

© *Reserved by the Author*

PRICE : Rs. 5·00.

Available at :—

1. C. L. S. Book Shop, Nampally Station Road, Hyderabad.
2. Andhra Pradesh Book Distributors,
   3237, Rashtrapati Road, Secunderabad.

Printed at

Dakshina Bharat Press,
Khairtabad, Hyderabad-500004.

ప్రస్తావన

శ్రీశేషేంద్రశర్మ అచ్చమైన కవి. "ఒక్క పువ్వురంగును చూస్తూ నేను శతాబ్దాలు బ్రతగ్గలను" అంటాడు. కవిగా కవిత్వ తత్త్వానికే ప్రాముఖ్యం యిస్తాడీయన. కవిత్వానికి సత్యాన్వేషణ, సౌందర్యాస్వాదన, సామాజిక స్పృహ, రాజకీయ-విప్లవ చైతన్యం, ఏదైనా వస్తువుకావచ్చు, ప్రయోజనం కావచ్చు. కాని కేవలం వాటి ద్వారా కవిత్వతత్త్వాన్ని నిర్వచించడం కుదురుతుందా? కవి యైన వాడు వేసుకోవలసిన ప్రశ్న, ఒకానొక ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టు కుని కవిత్వతత్త్వాన్నే విస్మరిస్తున్న నేటి ధోరణుల్ని తీవ్రంగా విమర్శించారు శర్మగారి గ్రంథంలో. ఈ విమర్శ న్యాయంగా వుంది. అవసరంకూడా.

ప్రయోజనం మాట ఆలోచిస్తే— మనిషి మనుగడను అన్నం నీళ్ళూ, ఆచ్ఛాదన, వీటితోనే నిర్వచించ గలమా? Man does not live by bread alone. పువ్వురంగును చూస్తూ మనిషి పొందే ఆనందం ముఖ్యం కాదా! చెవికి కంటికి, సర్వేంద్రియాలకూ కావలసిన సామగ్రి లోకంలో ఎంతో వుంది. అవన్నీ లేకుండా బ్రతుకు ఎంత దుర్భరం?

ఈనాటి అతివాద ధోరణి ఎలా ఉందంటే– "నేను సైతం ప్రపంచాబ్జపు తెల్లరేకై పల్లవిస్తాను" అనే కవితలో అబ్జానికి, పల్లవించడానికి అభ్యంతరం చెప్పేటంత తీవ్రంగా ఉంది. "నేను సైతం కుక్కలు నాకే పుల్లియాకై పులకిస్తాను" అంటే అందులోని వాస్తవికతకూ, సామాజిక విప్లవ స్పృహకూ పీళ్ళు హర్షిస్తారు; ఇక్కడ కవిత్వ ప్రయోజనం కాదు ప్రశ్న. కవితా సామగ్రి. కవితా సామగ్రి విషయంలో విప్లవం కోరిన శ్రీశ్రీ అబ్జాలనీ, పల్లవించడాన్ని వదులుకోలేక పోయాడు; పీళ్ళు ఆయన కంటె ముందుకు వెళ్ళారు కుష్ఠునీ కుళ్ళునీ వర్ణించడమే కాకుండా అదే కవిత్వతత్త్వంగా కూడా సిద్ధాంతీకరిస్తున్నారు కవితా సామగ్రికీ, కవిత్వతత్త్వానికీ కూడా సంబంధం లేదని పీళ్ళకి చెప్పవలసి వస్తోంది; తీపి తర్వాత కారమూ, పులుపూ, చేదూ పంటి రుచుల్ని

కోరవచ్చు, ఆ రుచుల్ని చాలనేపు సహించలేము; మనస్సు సౌందర్యాన్ని, హాయినీ వదలుకోలేదు. అది మనో ధర్మం. సాహిత్య ధర్మం కూడా అందుకు భిన్నంకాదు; పువ్వుల్ని వసువుల్ని, ఆకాశాన్ని వెన్నెలనీ కవిత్వం మళ్ళీ స్వీకరించక తప్పదు;

"కవిత్వం, స్థూలమైన భౌతిక స్వరూపం నుంచీ ద్రష్ట విండుకున్న తాత్త్విక బిందువు". (పుట 50) "దృశ్యానికి జీవం యిచ్చే ప్రవాహమ ఏదయితే వుందో దాన్ని వట్టియిచ్చే 'గ్రథనకౌశలం' తో బంధింపబడిన నాలుగు మాటలు కవిత్వం అవుతాయి "(పుట 89)." శబ్దాలూ అర్థాలూ వట్టిమాటలూ కవిత్వం కావు. కవిత్వానికి కవి సృష్టి కావాలి "(పుట 89)." కవిత్వం యొక్క విశిష్టమైన అభివ్యక్తిని ఎప్పటినుంచో వక్రోక్తి, చమత్కారము, ఔచిత్యము, రసము ధ్వని అంటూ పలు విధాల నిర్వచించే ప్రయత్నం జరిగింది. ఆయా ప్రాచ్య పాశ్చాత్య సిద్ధాంతాల్ని విపులంగా ఈ గ్రంధంలో చర్చించి, తన అభిమతం ధ్వనీ, 'సింబాలిజమ్' ల వైపు మొగ్గుతున్నట్లు స్పష్టం చేశాడు శేషేంద్రశర్మ.

ఈయనకు కవిత్వ ప్రయోజనమూ, కవితా సామగ్రీ విషయాల్లో ఆధునికులతో పేచీలేదు. కాని కవిత్వ తత్త్వాన్ని విస్మరించి పై రెండింటికీ ప్రాముఖ్యం యివ్వడంవల్ల నేడు కవిత్వమే కరవయ్యే పరిస్థితు లేర్పడుతున్నాయనే తన ఆవేదన: "ఆకలి కవిత్వం రాయి, ఆవకాయి కవిత్వం రాయి, పద్యంలో రాయి, నీకు చేతనయిన మార్గంలో నీకు చేతనయింది వీడువ్ మాకు తగాదా లేదు కానీ నీవు అసలు కవిత్వం రాయాలి- ఇదీ యీ నాడు తలయెత్తే ప్రశ్న. ఈ ప్రశ్న గురించి స్పృహ ప్రజల్లో రెచ్చగొట్టబడాలి..."కవిత్వం రానే విధివిధానాల మీద పట్టుదలలు వదలిపోయిన ఈరోజు కవిత్వం రానే వాళ్ళకి మరింత ప్రమాదం ఏర్పడిందే గాని మరింత సౌలభ్యం దొరికిందను కోడం పొరపాటు".(పుట 198)

శేషేంద్రశర్మ కవిత్వాన్ని కూర్చి శ్రీశ్రీ మొదలు విశ్వనాథ సత్యనారాయణ, పుట్టపర్తి నారాయణాచార్యులు దాకా ప్రశంసించారు. ఛందోబద్ధమైన కవితలో శ్రీనాథునితోనూ, ముక్తచ్ఛందరచనలో బాలగంగాధరతిలక్ తోనూ ఈయనలో సాదృశ్యము కనిపిస్తుంది నాకు భాషా సౌందర్య రహస్యం ఆధునికుల్లో ఈయనకూ తిలక్‌కూ తెలిసినంత మరెవరికీ తెలీదనే నా అభిప్రాయం. కాని అంత మాత్రం చేతనే ఈయన కవిత్వం ప్రియంకాలేదు నాకు; చాలమంది రచన

ఆపాత మధురమే కానీ, ఆలోచనామృతం కాలేకపోతుంది. శేషేంద్రశర్మ కవిత్వానికి ఆ లక్షణం లేదు. ఒకవైపు ప్రకృతి సౌందర్యము, రసలోలుపత; మరొకవైపు అజ్ఞాతమైన అతీతమైన తత్త్వ సంస్పర్శకోసం తహతహ- ఈ రెండింటి సమ్మేళనం ఈయన కవిత్వాన్ని ఆస్వాద యోగ్యం చెయ్యడమే కాదు, మళ్ళీ మళ్ళీ తనవైపు ఆకర్షించేలా చేస్తోంది కూడా.

''ఆసల్ దీరునె దృష్టిచే, మహితగాఢాలింగ నాయక్తిచే
నా సంయోగనిరంత వేదనము లేయద్వైత సంసిద్ధికో
నైసర్గంబగు నే యగాధకుహరాంత ప్రజ్వలానందకీ
లాసంతర్పణకో శరీరమొక కారాగారమై తోచగన్' (ఋతుఘోష)

"శరీరమొక కారాగారమై తోచగన్'' ఈ మాట కీలకంగా తోస్తుంది. ప్రతి ఖండికలోనూ ఎగిరిపోవాలనే ఆకాంక్షను ఏదోవిధంగా వ్యక్తం చేస్తాడీయన. పక్షులు, ఎగరడం, ఆకాశం- యివి తరచు ఎదురయ్యే కవితా సామగ్రి.

"ఎవడో చాకలి ఆకలిన్ మరచి తానే వన్య మల్లీలతా
నివహక్రోడపుటీ తటాకముననో నిత్యశ్రమాజీవన
వ్యవసాయం బొనరించుచున్న ధ్వనియే వ్యాపించే ప్రాపంచిక
వ్యవహారప్రవిహీన విశ్వహృదయ వ్యాపారమేమోయనన్''

నిశ్శబ్దమావహించిన మధ్యాహ్నవేళ చాకలివాడు బట్టలుతికే ధ్వని 'విశ్వ హృదయ వ్యాపార' మన్నట్లుగా వినిపించిందట! అంతర్ముఖుడైన ఋషి ధ్యానానికి కూర్చునప్పుడు మనస్సు యింద్రియ వ్యాపారముల నుంచి నివర్తిత మయ్యే స్థితిలో వినివించే హృదయ స్పందనాన్ని ధ్వనిస్తూ, ఋషికీ విశ్వానికీ ఏర్పడే తాదాత్మ్యాన్ని సూచించే తీరున సాగిన పై పద్యం "ఋతుఘోష"లో ఒకానొక ఆణిముత్యం. ''ఋతుఘోష" 1963 నాటిది.

కవిలో ఈ అన్వేషణ వాల్మీకి రామాయణంలో ఆధ్యాత్మిక రహస్యాల అన్వేషణగా పరిణమించి 1965లో 'షోడశి' అనే అపూర్వ పరిశోధన గ్రంథంగా ఫలించింది. అటువైన ఈయన యోగాభ్యాసం చేసి యోగిగా మారి కవిత్వానికి స్వస్తి చెప్పినా చెప్పిఉండవచ్చు. కాని ఆ ప్రమాదం తప్పింది. శర్మగారు కవిగానే మిగిలారు. అయితే ఈయనలో వచ్చిన పరిణామం ఏమిటి?

దీనికి కొంత వెనక్కి పోవాలి : 1958లో "నిరీక్ష" అనేఖండిక ఆనాటి మనస్థితికి దర్పణంలా తోస్తుంది. అందులో చివరి పద్యం...

"ఓ వరమేశ్వరా! ఒక మహోజ్జ్వల ప్రేమరసైకరాశినిం
జూపవు, ఈ భయంకర పశుత్వము నాపవు గాంగ నిర్ఝరీ
దీపిత శీతశృంగములదేలెడు వాయు తరంగ డోలలన్
దూపవు నా నిరీక్ష కెపుడోయి సమాప్తము లోక రక్షకా!"

'ఒక మహోజ్జ్వల ప్రేమరసైకరాశి' కోసం నిరీక్షణమే కాదు, ప్రార్థనకూడా! ఆ ప్రార్థన కారణంగా, 'షోడశి' రచనలో చేసిన తపస్సు మూలంగా, జరిగిన దేమిటి! 1968 నాటి "పక్షులు" అనే ఖండికలో ఈ చివరి పద్యం చూడండి :

"అదిగో ఆ చిగురాకులందు చిలుకై ఆనందమందారమై
మృదులస్వాదు ఫలమ్ము ముట్టక సమున్మీలాక్షియై చూచుచు
న్నది యా పక్షి ననున్; క్షణమ్మయిన నుండజాల నిచ్చోట; నా
కదిగో సుందర మందహాసరుచిరాహ్వానమ్ము, నే పోయెదన్"

1958 నాటి ప్రార్థన ఫలించింది. "మృదులస్వాదు ఫలమ్ము ముట్టక సమున్మీలాక్షియై చూచు" యిందీవరాక్షి సాక్షాత్కరించింది. వేదనా జీవి ప్రేమోపజీవియైనాడు "శేషజ్యోత్స్న" (1972) ఖండికల్లో ఎక్కడ చూచినా ఈ ప్రేమ సాఫల్యానుభూతి కవితా మధు స్రవంతిగా దర్శన మిస్తోంది.

"ఇన్నాళ్లెక్కడున్నావు నీవు అన్నాయి
నా వెదవులు మృదువులైన అక్షరాలుగా మారిన
జన్మాంతర నిరీక్షా మధువుతో తడిసి—...
బహుజన్మల సమూహాలకు పూర్వం
నాలో నీవు నీలో నేనూ ఉన్నానుకాబోలు..."

(ఆరెండు కళ్ళు : శేషజ్యోత్స్న)

"నిన్నూహించి రెండు ముక్కలు చెపితే
అవే రెండు రెక్కలయి– ఊహ
విహాయసంలో కెగిరిపోతుంది
ఆదే ఒక గీతం అవుతుంది"

(ఏవో చినుకులు : శేషజ్యోత్స్న)

"ఓహో ఏమిజరిగింది నీ కౌగిట్లో నాకు?
తొలి ఋషులు అగ్ని కీలల్లో మంత్రగ్రామాలు దర్శించినట్లు
నీ కౌగిట్లో ప్రేమజ్యోతిని చూచాను.
నేను నీ భౌతిక మూర్తి కోసంరాలేదు.
వచ్చా నొక కిరణం కోసం ఒక కవితా చరణం కోసం
కిరణాల్లో స్నానం చేశాను
మృదు మధుర స్మరణల్లో గానం చేశాను
నన్ను నేను చేరుకున్నాను." (నీవు : శేషజ్యోత్స్న)

ప్రేమ కూడా తపస్సే. విరహావస్థలో కంటే, సాఫల్యంలో దాన్ని తపస్సుగా, దర్శనంగా, ఆత్మసాక్షాత్కారంగా అనుభవించడం గొప్ప సంస్కార విశేషము : సాఫల్యంలో ప్రేమ, కేవలం లాలనగా, అలవాటుగా శైథిల్యం పొందే ప్రమాదం ఉంది. ఏ జయదేవుడు పంటివారో ఆరుదుగా ఉన్నారు తప్ప మనకు తెలిసిన ప్రేమ తపస్వులైన కవులు చాల వరకు విరహులే; ఆ విధంగా చూస్తే ఈ కవి అదృష్టవంతుడు. ఈయన అదృష్టమంతా అచ్చమైన కవిగా లక్ష్యశుద్ధి చిత్తశుద్ధి కలిగి ఉండటమే. అదే ఈయనకు జీవితంలోనూ శ్రీరామ రక్ష :

శ్రీ శేషేంద్రశర్మతో నాకు పరిచయంలేదు, ఆయన రచనలతో తప్ప. ఇటీవలే ఒక సందర్భంలో కలుసుకున్నప్పుడు, అచ్చవుతున్న 'రక్తరేఖ' ప్రతి నా కిచ్చారు ఉపోద్ఘాతము వ్రాయమన్నారు, అచ్చుకాక పూర్వం వ్రాత ప్రతిగా దీన్ని నేను చూచినట్లయితే ఎన్నో సూచనలు చేసేవాణ్ణి. అందులో ముఖ్యమైన వాటిని యిక్కడ పొందు పరచక తప్పదు. మలి ముద్రణలో నైనా ఈ పుస్తక స్వరూపంలో మార్పువస్తే, పాఠకులకు ఎక్కువ సౌలభ్యంగా వుంటుంది. శర్మగారికి మేధావిగా, భావుకుడుగా న్యాయం జరుగుతుంది :

1) ఇందులో తెలుగు, ఇంగ్లీషు భాగాల్ని విడదీసి, విషయానుగుణంగా వింగడించి ముద్రించితే బాగుంటుంది.

2) పౌనఃపున్యం పరిహరించాలి.

3) పుస్తకానికి విపులమైన విషయ సూచిక (Index) అవసరం.

ఇది ఆయన స్వోపయోగం కోసం వ్రాసుకున్న చిత్తు పుస్తకం (Writer's Note-Book) దాన్ని యథాతథంగా ముద్రించడం జరిగింది. ఇందులో కవిత్వ

తత్త్వ విచారమూ, తెలుగు దేశంలో కవిత్వంపట్ల ప్రబలిన అపోహల ఖండనమూ ముఖ్యమైన భాగం. శర్మగారు చేసిన వివిధ దేశాల పర్యటన ప్రభావంకూడా చాలచోట్ల కనిపిస్తుంది. గ్రీక్ రోమన్ సంస్కృతులతో భారతీయ సంస్కృతిని పోల్చి చేసిన వివేచన ఆసక్తి కలిగిస్తోంది అక్కడక్కడా తొందరపడి సిద్ధాంతీకరించడం కూడా లేకపోలేదు. ఆంగ్ల సాహిత్యంలో శర్మగారికి వర్డ్స్‌వర్త్, కీట్స్‌లతో పరిచయం తక్కువల్లే కనిపిస్తుంది. వర్డ్స్‌వర్తు Preface to Lyrical Ballads, కీట్స్ లేఖలూ చదివి ఉంటే యీయన కవిత్వతత్త్వ విచారం మరింత పరిపుష్టంగా వుండేది. పాశ్చాత్యులలో సాహిత్యతత్త్వవివేచన మొన్న మొన్నటి దాకా పరిపక్వం కాలేదన్న ఈయన అపోహ (86 పుట) తర్వాత పొరపాటని సరి దిద్దు కోవడం జరిగింది (179 పుట). ఇలాంటివి ఈ 'చిత్తు పుస్తకాన్ని' ఎడిట్ చేసివుంటే పరిహరింపబడి వుండేవి కదా!

తర్వాత ఆఫ్రికన్ జాతీయతను గూర్చి, 'Negritude' అనే విలక్షణమైన ఆఫ్రికన్ల స్వాభిమాన సిద్ధాంతమూ, దానిపట్ల తన సానుభూతి వివరిస్తూ ఇంగ్లీషులో వ్రాయబడినవి- ఆసక్తి జనకంగా ఉన్నాయి అసలు ఇంగ్లీషు విభాగమూ తెలుగు విభాగమూ విషయ భిన్నత్వం వల్ల సహజంగానే వేర్వేరుగా వున్నాయి. విడదీసి ముద్రించితే ఎంత బాగుండేది!

తనలో కవిగా భావుకుడుగా వస్తున్న పరిణామాన్ని అవగాహన చేసుకునేందుకు ఈయన చేస్తున్న ప్రయత్నం ఈ పుస్తకంలో ప్రతిఫలిస్తోంది.

ఏ మార్పువచ్చినా ఈయనకు చిన్నపిల్లల మీదా, పశువుల మీదా, పువ్వుల మీదా, ఉదయాస్తమయాల మీదా ఉండే ఆప్యాయతా, మోజూ తగ్గదు! "ఎందుకు వస్తున్నాయి ఈ అందమైన భావాలు నిశ్శబ్ద బంధురమైన నా మందిరంలోకి?" అని తన్ను తనే ప్రశ్నించుకుంటాడు. "నీలాకాశంలో తెలిమబ్బులై పొండి, సాగరాల్లో నావల తెరచాపలై పొండి, దూరతీరాలకు తరలిపోయే పవనాలయి పొండి, రేవటి గులాబీల తోటల్లో ఉషస్సులై పొండి!" అంటూ అంపకాలు పెట్టి లోకం మీదికి తన భావాల్ని వెదజల్లుతూనే వుంటాడు శేషేంద్రశర్మ అచ్చమైన కవి!

అనంతపురం
24-12-74

ఆర్. ఎస్. సుదర్శనం

PREFACE

Living in a world, which is already with one foot in the next century, when I review myself, I realise, that my life and thought have been one of paraphrasing enormous stretches of time through which man trudged his way to reach me and this generation and now will pass through me into the future like the shaft of tomorrow's sun.

So the many rivers of blood that flow in me, carry cargoes of this consciousness, which whenever spelt out in human speech in the dawns and dusks of my time accumulated into scraps of paper showing undecipherable notes in the daylight. For some decades now I have lived on the hope that someday I would unravel the mysteries held by these characters,the hasty zigzag scribblings and perhaps they would one day turn into a poem, a story or a theory, if I am allowed to recapture the moments through which my life passed as it through a sieve.

In life I have travelled long distances, have received unhealing wounds, cruelly mauled and bruised; today the voices of those wounds yearn to pass through me and my flesh. I realise there is hardly any time left to indulge in these ambitious experiments of deciphering the inarticulate script that these stacked bundles carry, since I have no shades to sit and ruminate on the past and dialogue with moments which left me long ago.

Youth looks at life through stained glass-windows of illusion, and maturity bequeaths the gift of appreciating the heartlessness and selfishness of life. In poetry, only an iota of one's experience creeps in, that too, slyly. But in a note-book the tides of our thinking get anchored over the shores of paper, while life still drifts on in the red river.

Recently one morning my wife Rajkumari Indira Devi and I were sitting in the garden in Gyan Bagh; the lilies were blooming

brilliant red around us and the last traces of gulmohur were still seen on the branches. The world looked peaceful, tinged by dawn, but I sighed saying; "Will God ever spare me the time from these cruelties of life to finish all the plans which are lying like unhatched eggs in the nests of my pages ?"

With warmth Indira said : "In my opinion they will make a very expressive poet's Note Book.....which will be a window to your mind, Your mental portrait."

In the next few days she had read them and told me : "I have run through these notes and felt that in these pages a sensitive mind will move through the stirring pageantry of the great struggles and reveries of man on this planet. In my opinion it will undoudtedly be the most interesting Notebook to come from any intellectual." Thus the book emerged.

We are the children of a century which has seen revolutions, awakenment of large masses of people over the earth and their emancipation from slavery and colonialism wresting equality from the hands of brute forces and forging links of brotherhood across mankind. This century has seen peaks of human knowledge, unprecedented intercourse of peoples and perhaps for the first time saw the world stand on the brink of the dilemma of one world or destruction. It is a very inspiring century, its achievements unique. A poet who is not conscious of this context fails in his existence as poet.

In printing this Notebook no attempt has been made to curb honest expression. I firmly believe a poet is the voice of his country which cannot be stifled. This forthright Notebook is printed in the same form as the thoughts came originally, sometimes in Telugu and sometimcs in English. My thoughts recorded in English, incidentally have also become an advantage in making the book accessible to the non-Telugu readers.

SESHENDRA SHARMA.

Gyan Bagh Palace,
Hyderabad-12.
Andhra Pradesh, India.

For my wife Indira
(Rajkumari Indira Devi Dhanrajgirji)

కవి కథ

POET'S NOTEBOOK

రక్తరేఖ

(January 1952 – August 1974)

I dream of living in a house where almost the forest comes into our premises and the birds keep carrying the messages of trees and winds.

In this sanctified moment of meditation I am stringing together all those eternal voices that punctuate the history of mankind singing the glories of love.

Reading ancient poetry is like enjoying the light of stars that died millions of light years ago.

The bird is the voice of the tree and the flowers its dreams.

జీవితంలో మనిషికి సుఖాలకంటే దుఃఖాలే దొరుకుతాయి. ఆ దొరికిన సుఖాలు రాత్రి నక్షత్రాల్లా పగలు పోతాయి. సుఖాల వలలో చిక్కినవాడు విధి తినే చేప; కన్నీటి బిందువులు ద్రాక్ష పళ్ళుగా తోచే వాడికి, విధి చంటిపాప. చివరకు సుఖాలుకాదు మిగిలేది; ఆ మిగిలేదేదో అదే నీకు జీవనసత్యాన్ని చూపిస్తుంది.

అందుకనే మనిషిని కన్నీళ్ళతో చేశాడు దేవుడు.

నడవడానికి దారిలేదు. కాళ్ళరక్తం కారుతోంది, దారి. కానీ నడుస్తున్నా. చీకట్లు చీల్చుకుంటూ పోతున్నా ఉషస్సును కలుద్దామనే ఆశతో.

నేను రక్తనాళాల్లో కవితని ప్రవహింప జేద్దామని ఆశిస్తుంటే, భగవంతుడు విషాన్ని ప్రవహింపజేస్తున్నాడు.

చిత్రలేఖనం నులువు. వాడు కుంచె రంగుల్లో ముంచుతాడు. కవి గుండె బాధల్లో ముంచాలి.- బోదెలేయిర్ మధువయి నా గొంతులోనించి దొర్లి రక్తనాళాల్లో ప్రవహిస్తున్నాడు నఖశిఖ పర్యంతమూ. అందరు మహా కవులూ ద్రాక్ష గుత్తులు. వాళ్ళను పిండి తీసిన మధుసారం తాగి,జీవించే క్షణాలు కొన్ని కలిపితే- అవి నేను. కనకనే వాళ్ళు జీవించిన క్షణాల్ని చెప్పేవాక్యం మనసు కొస్తుంది, ఏ పువ్వునో, ఏ సెలనో, ఏ కన్నిటి అలనో చూచినప్పుడు. అప్పుడు నే నెక్కడఉన్నా ఏ ఆనంద శిఖరాల నఖరాంకురాలు సోకుతున్నా, నాలో వాళ్లు జీవించిన క్షణం జీవిస్తుంది, ఆక్రోశిస్తుంది, ఎలుగెత్తి పిలుస్తుంది. "రష్యాణి పీక్ష్య మధురాంశ్చ నిశమ్య శబ్దాన్, పర్యుత్సుకో భవతి యత్సుఖితోపి జంతుః"

ఆ పాట వినబడుతూ ఉంటుంది. హృదయాన్ని తియ్యటి బాధలతో కలత వెడుతూ ఉంటుంది. కానీ ఆ పక్షి ఎక్కడ ఉందో ఎంత వెతికినా కనిపించదు; తోటంతా గాలించాను।

On the stone of life I was sitting and brooding, silence was weaving feelings of a pathetic mind into poems unborn ..... I heard murmurring foot-steps of the song on the dead foliage of my past while the shadows of coming night crawled towards me.

In the adventure of thought all men are lonely.

With each disappointment and each deep wound, death becomes more and more familiar.

Modern age should pool together the world's material and intellec ual resources which will in turn break the barriers that separate mankind, help self assessment and self criticism among individual countries and quicken the individual and the universal

progress and finally unfold the meaning and purpose of man's story on earth.

The shadow of the vulture of time, hovers on the valleys of life.

Since the requirements of modern poetry include in the new context, communication with different people of different languages, cultures and religions, mythological references may have to be avoided in poetry as they tend to localise its appeal and restrict its universal communication.

Idiom which is considered by the pedantic scholars as the life-breath of a language is today the enemy of modernity because it localises expression to one particular linguistic group of people and operates as a potential handicap in the medium of translation.

In history wounds raise their throats and begin to sing...

The whole sky is there ... .. with its flirtatious clouds, its moon and stars, its overpouring blue and a whole ocean of beauty, of sunsets and sunrises. But to the naked eyes it has no contours, it is too immense to be felt and experienced: yet caught in the frame of a window the immensity of its beauty is brought to the doorstep of your senses, your experience and your limitations. There are millions of desires, crowded in man's horizon but only those framed in words are brought into the ken of his understanding and that which is experienced is the best realised.

ఆ పక్షి ఏ కవిత్వమూ చెప్పనక్కర్లేదు. అలా ఆ కొమ్మమీద ఉంటే చాలు. అదే కవిత్వం అవుతుంది- వరిసరాలు అందంతో స్పందిస్తాయి. నిర్జీవ నిశ్శబ్దంలోకి భావంచేరి జీవం పోస్తుంది.

ఒక్క పువ్వు రంగుచూస్తూ నేను శతాబ్దాలు బ్రతగ్గలను, భగవంతుండు ఒప్పుకుంటే. ఈ సృష్టిలో ఆయన నింపిన రంగులన్నీ నా చూపులు ఆస్వాదించాలంటే ఎన్నియుగాలు కావాలో!

కవులు పోయినా వాళ్ళగొంతులు మాత్రంగాలిలో సంచరిస్తూనే ఉంటాయి, నదుల్ని, కొండల్ని, దేశాల్ని రక్షిస్తూ.

దొంగచాటుగా జీవితపు అవమానాలకు లొంగడానికి కూడా సిద్ధపడ్డాను. కానీ లోపల అంతరాత్మచేసే ఎగతాళి భరించలేక పోతున్నాను. ఈ జీవితానికి ఒకప్పుడు డైరీ రాద్దామనుకున్నాను. కానీ నాతో నా కెందుకీ వివాదమనుకుని ఊరుకున్నాను.

ఇంతగా అంతరాత్మకు విధేయుడివైతే నిన్ను నీవే బాధించుకుంటా వంటుంది మనస్సు; లేకపోతే లోకాన్ని బాధిస్తావంటుంది బుద్ధి. ఆత్మవంచన చేసుకుంటే అధమపక్షం సుఖమన్నా దక్కుతుంది. ఆస్వాదించు నీలోఉన్న నల్లమందు- సగందూరం ప్రయాణం చేసిన తర్వాత ఇవాళ ఇక్కడ నేను ఓడిపోయిన వాడ్ని. పగలెలాగా జారిపోయింది; రాత్రి నక్షత్రాలన్నా పోగు చేసుకో అంటోంది ఏదో గొంతు.

నా నాటకానికి నేనే సామాజికుడ్ని; తెలీదేమవుతుందో ముందు.

The birds of my flesh fly away to the setting sun.

O leave me to myself, let me go – let me return. remove these snares, these nets of lies. Get me my yearnings, my reckless disregard of the worldly, my intellectual obsessions.

The romance of the past ages has an enchantment in the frame of art.

I search for the pearls of night in the roses that bloom.

సాహిత్యం ఒక పరమార్థసాధనకు సాధనం మాత్రమే. వరమార్థం మంచిలోకం. నేను చిన్నవాణ్ణిగా ఉన్నప్పుడు, అంటే పుస్తకాలు చదువుతూ అంతా తెలుసుననుకుంటూ ఉన్నప్పుడు, మంచి గ్రంథాలకోసం కావ్యాలకోసం అన్వేషిస్తూ ఉండేవాణ్ణి; జీవితంలో ఇంకా ముందుకు వెళ్ళిన తర్వాత గ్రంథాల

సంగతి వదలివేసి మంచివాళ్ళకోసం అన్వేషించటం మొదలుపెట్టాను. చివరికి లక్ష సద్గ్రంథాలు దొరుకుతాయి గాని ఒక్క సజ్జనుడు దొరకడం దుర్లభం అని అర్థం చేసుకున్నాను.

గొప్ప పాత్రల్ని సృష్టించి గొప్ప రచనలు చేసేవాడికంటే ఆ గొప్ప పాత్రగా జీవించినవాడు నిజంగా ధన్యుడు, గణ్యుడు, ఒక మహాకవిని, ఒక మహానుభావుడ్ని, నా ముందు పెడితే మహానుభావుడి వైపుకే మొగ్గుతాను. అత్రి జాబాలి ప్రముఖ తపస్సంపన్నులు, వేదశాస్త్ర పారంగతులు, కూడా కేవలం ఒక సత్పురుషుడైన శ్రీరాముడికి చేతులు మోడ్చారు. మంచితనానికి దైవత్వానికి భేదం లేదని నా దృష్టి.

మంచితనం విలువ అర్థం చేసుకోలేక పోవడంచేతనూ, మంచితనం అల వరచుకోలేకపోవడం చేతనూ, మన ఆధునికలోకం అధోగతిపాలవుతూ ఉంది అనుకోవచ్చు. యావత్ ప్రపంచ సాహిత్యంలోనూ మంచితనానికి వాల్మీకి చిత్రించిన శ్రీరాముడిపాత్ర చక్కటి ఉదాహరణగా భావిస్తాను. కఠోర ధర్మ వ్రతము, ఔదార్యము, కోమలత్వమూ, ఇంగితజ్ఞత, ఇత్యాది సద్గుణ పుంజమే శ్రీరాముడు. ఈ సద్గుణాలన్నింటిని సామూహికంగా ఆత్మ సౌందర్యం అంటాను. అదే మానవవంశ వృక్షాన పూచిన మంజుల కుసుమం.

"జీవితంలో ఎందరు మంచివాళ్ళను చూచాను. ఎంత మంచితనాన్ని అలవరచుకున్నాను" అని ఒక నమీక్ష చేసుకోవడం ఎంతో లాభదాయకం. నా మనస్సులో సర్వదా స్పందించే భావతంత్రి యిదే.

No knowledge is useful to me except the one which is useful to save me, it is enough that I have had a share of the world's sorrows and joys in full measure.

Don't ask me how I live. Life chases me like a wild animal. But the smile which got planted upon my lips is the most mischievous.

Be good to me, that is your greatest gift which releases me from the depredations of the crying flesh. I will prove to you

that I am not like the millions; rehabilitate me and restore me to my own instincts and passions.

Today the greatest need of man is the cohesion of human knowledge developed in the East and West. East has suffered great estrangements from its own culture and learning due to successive invasions of the barbaric peoples and latter in the last two centuries of the European nations; therefore it has really lost its living power and the sense to appreciate its heritage. The present generations in the Eastern countries have been living in a total vacuum of culture and tradition.

One should not leave but stay stubbornly and fight for the deliverance of his people, it is in this process that he achieves his own deliverance.

జపాన్‌దేశపు కవి, 15 వ శతాబ్దపువాడు, అరికిడా మొరిటకే. ఆయన ఒకనాడు సీతాకోక చిలుక నేలమీదినుంచి ఎరిగివచ్చి ఒక చిగురుకొమ్మమీద వాలడం చూచాడు. అతడంటాడు, "The fallen flower— I see returning to its branch; Oh! a butterfly." ఇక్కడ ఆయన చూచింది సీతాకోక చిలుకను; కానీ అనుకుంది రాలిన పూవు తిరిగి తన కొమ్మకు వెళ్ళుతున్నట్లు. పువ్వు రాలినట్లు కనిపిస్తుందేగానీ అది మళ్ళీ తన కొమ్మకు తాను తిరిగీ రాగలదు. రాలినట్లు కనిపించేది చర్మ చక్షువుకే. కానీ మళ్ళీ కొమ్మల్లో అది అవతరించడం జ్ఞాన చక్షువుకు కలిగే సాక్షాత్కారం. ఈ సాక్షాత్కారం కావాలి కవికి.

"యో అపాం పుష్పం వేదా పుష్పవాన్ భవతి" అని ఒక వైదిక ద్రష్ట మాట. ఎవడయితే నీటియొక్క పుష్పాన్ని తెలుసుకుంటాడో వాడు పుష్పాన్ని కలిగినవాడే అవుతాడు. దీనికి వాచ్యార్థం లేదు. ప్రాచీన భారతీయ ద్రష్టలకు ఈ విశ్వమంతా నీరుగా స్ఫురించింది. తైత్తిరీయోపనిషత్ 29 వ అనువాకంలో "ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వా భూతా న్యాపః..." ఇత్యాది సుదీర్ఘ మంత్రం ఇదంతా జలమే- విశ్వమంతా- ప్రాణులు అన్నిటి ఛందస్సులు జ్యోతిశ్చక్రము వేదాలు దేవతలు, అన్నీ, అంతా- అంటుంది. ఇట్లా వాచ్యంగా చెప్పిన

మంత్రాన్నే ఒక ద్రష్ట "అపాం పుష్పం" అని ఒక్క ముక్కలో చెప్పాడు. ఈవిధంగానే 20 శతాబ్దపు శిఖరమెక్కి D. H. లారెన్స్ ఎర్రగులాబీని, పరుగెత్తే అగ్నిజ్వాల అన్నాడు. మోరిషస్ నివాసి, ఫ్రెంచివాడు, తత్త్వవేత్త, మహాకవి మాల్కందెషకాల్, దీన్నే ఎంత అద్భుతంగా చెపుతాడో చూడండి. "A flower is pure Poetry. If a man can see a flower smile to him, he is Captured in the essence of Poetry. But if he paints the flower smiling to him, he is in the essence of art. He is Coexistent to God." ఈ మూడు ముక్కలు చాలు మాల్కం మహత్త్వాన్ని కొలవడానికి. అనిగోనీ అని ఒక ఇటాలియన్ చిత్రకారుడు. ఎలిజబెత్ రాణి అంతటి "పెద్దవాళ్లు" ఆయనచేత చిత్రాలు రాయించుకుంటారట. ఒకసారి ఆయన ఒక మహా సౌందర్యవతి చిత్రపటం గీచాడు. ఆమెను ఒక మాంత్రికురాలి రూపురేఖలతో చిత్రించాడట. ఇదేమిటని ఆమె గోలపెడితే, నేను Personality చూస్తానేగానీ మనిషిని చూడనన్నాడట.

చర్మ చక్షువుకు కనిపించింది ఎర్రగులాబీ పువ్వే అయినా లారెన్స్ జ్ఞాన చక్షువుకు కనిపించింది అగ్ని జ్వాల. దీన్నే Kant తన Critique of the pure Reason లో "The thing in itself" అన్నాడు. జ్ఞాన చక్షువు చూచింది చెపుతాడు కవి. చర్మ చక్షువు చూచింది చెపుతాడు అకవి. అయితే ఇక్కడ ఒక సూక్ష్మం. కవితోపాటు ఋషికి కూడా జ్ఞాన చక్షువు సమాన ధర్మంగా ఉంది. అయితే అది తత్త్వ దర్శనం వరకే. ఆ తర్వాత ఎవరిదారి వారిది. ఆ దర్శనాన్ని సామాన్య భాషలో చెపుతాడు ఋషి. తద్భిన్నమైన విలక్షణ భాషలో చెపుతాడు కవి. కవి శబ్దాల్లోఉన్న అసామాన్య శక్తుల్ని కొల్ల గొడతాడు. కనకనే– ఒక పెద్ద జాబితాలో కవిని ఋషికంటె ఒక మెట్టు ఎక్కువ స్థానంలో పెడుతుంది వేదం. తైత్తిరీయ ద్వాదశోఽనువాకంలో. "బ్రహ్మ దేవానాం, పదవీఃకవినాం, ఋషిర్విప్రాణాం, మహిషో మృగాణాం, శ్యేనో గృధ్రాణాం..." అంటుంది. దేవతల్లో బ్రహ్మ, కవుల్లో పదవీఃవిప్రుల్లో ఋషి, మృగాల్లో మహిషం, పక్షుల్లో డేగ. ఇట్లా. కవిని ఋషిని సమానంగా చెప్పడం సామాన్యోక్తి. ఋషికంటె పైన, దేవతలకంటే మాత్రమే క్రింద, వెట్టే వైదిక వాక్యం తత్త్వ వేత్తతా మూలకము. కనక కవి కావలసినవాడు, ముందు

ఋషి, కావాలి. అంటే జ్ఞాన చక్షువును ముందు సంపాదించుకోవాలి; మూడవ కంటివాడు కావాలి. త్ర్యంబకుడు:

కవిత్వం అనేది చూపునించే ప్రారంభిస్తుంది కనక, కవితా విద్యాభ్యాసకుడు, ఈ చూపు జన్మతః లేకపోతే, నిజంగా దాన్ని అలవరచుకునే దగ్గర్నించీ తన విద్యాభ్యాసం ప్రారంభించాలి. ఈ మాటే హేమచంద్రుడు తన కావ్యానుశాసనంలో కొన్ని శతాబ్దాల క్రితం చెప్పాడు. "నాన్యషిః కవి రిత్యుక్తం ఋషిశ్చ కిల దర్శనాత్, విచిత్రభావ ధర్మాంశ తత్త్వ ప్రఖ్యాచ దర్శనం." ఋషికాని వాడు కవి కాలేడు. మరి, ఒకడు ఋషి ఎట్లా అవుతాడు? దర్శనంచేత. దర్శనమేమిటి? వస్తువులయొక్క విచిత్రభావ ధర్మాంశ తత్త్వాన్ని చూడగలగడం. కనక నీవు మొదట ఋషివి కావాలి, కవి అవుదామనుకున్నట్లయితే, ఏదో కవిత్వం రాద్దాం గంతులేద్దాం పదవులు బహుమతులు గడిద్దాం అనుకున్న వాడికి ఈ మాట గుండెల్లో రాయి పడ్డట్లుంటుంది. ఈ బెడద తప్పించుకుందామని పాశ్చాత్య దేశాలకు పారిపోయినా, గండంమాత్రం తప్పదు ఎందుకంటే అక్కడ మహాకవి రేంబో కూడా ఇదే అంటున్నాడు, "I want to be a poet and I am working to make my self a seer. The poet makes himself a seer by a long Prodigious and rational disordering of the senses .....There is unspeakable torture.....during which he becomes the great Patient, the great criminal and the great learned one among men, for he arrives at the unknown".

ఇది వింటే వాల్మీకి జీవితం జ్ఞాపకం వస్తుంది. ఈ కష్టాలన్ని పడాలి. తప్పదు. ఎంత అందంగా చెపుతాడో చూడు రేంబో ఈ సత్యాన్నే- "So much the worse for the wood to find itself a violin." ఒక వట్టి కర్ర ఒక ఫిడేలు కావాలంటే, ముందు అది ఎన్ని బాధలు పడాలి కత్తి చేతిలో. కవికి జీవితమే కత్తి.

O how full of scarlet flowers is this tree, it must have rolled over kaashaya sands of the sunset with its dishevelled branches, has come playing here in the joyous evening...

Life's jingling anklet's move with pains hidden inside.

Thanks to the pretensions of the colonial powers to humanitarian motives and their conviction of their superiority, knowledge of modern Europe infiltrated into the East and sparked off an awakenment which swept across the continents of Asia and Africa.

In literature the East particularly India is in a superior position than the West. India from the days of the remote past has had very advanced literary sciences like Poetics, Prosody, Grammer and others much ahead of Aristotle. It is an admitted fact that Panini's grammer is a highly sophisticated work dealing with the mechanics of language and even though there were a few more such grammers before Panini in India there were none whatever in the world outside, even for centuries there after. It is the study of Panini's grammer by the Europeans a century and a half ago that led to the concept of Comparative Philology. Any research work in the language departments of the Universities particularly in India will be incomplete if it does not keep in view the great work done in India in the past and a lack of awareness of this by any student, poet or critic is to be considered as a serious drawback in his literary and intellectual equipment.

ఎప్పుడూ కవిత్వం జ్ఞాపకానికి నిలవాలి. కాగితంచూచి చదవకుండా నోటితో చెప్పబడగలగాలి. ఒక మాటలగుంపు కవిత్వం కావడానికి అత్యవసరమైన లక్షణాల్లో ఇదొక ప్రధానమయిన లక్షణం. మరి ఈ జ్ఞాపకం పెట్టుకోబడేళ క్తి ఎలా వస్తుంది కవిత్వానికిఁ చెప్పదలచుకుంది సంగ్రహంగా, విశిష్టంగా, వింతగా ఉండాలి. సంగ్రహతలో బంధం వస్తుంది, విశిష్టతలో పోల్చుకోడగిన వ్యక్తిత్వం పస్తుంది, వింతలో 'వ్వా' అనే వైచిత్రి వస్తుంది. ఇన్ని రాగానే దాన్నించి నీవు తప్పించుకోలేవు; నీ నాలికెక్కి నాట్యం చేస్తుందది. కనకనే కవిత ఛందస్సుల నాశ్రయించింది తొలి స్రష్టల, ద్రష్టల వాక్కుల్లో. దానిచూడబడే రూపం కాగి తమూ కలమూ ఇచ్చేది కాదు; ద్రష్ట అయిన స్రష్టయొక్క తురీయ స్థాయిలో ఆవిర్భవించేది. ఆ రూపాన్నే అక్షరాలద్వారా చూస్తున్నాడు ఇప్పుడు పాఠకుడు. అక్షరాలు శబ్దార్థాలను సంకేతిస్తాయి. శబ్దార్థాలు రమణీయార్థాన్ని సంకేతిస్తాయి. కవితలో కవి సృష్టించేది, ఆస్వాదకుడు అనుభవించేది, లేక ఉభయులూ చూచేది, ఆ రమణీయార్థాన్నే. రమణీయార్థం అనుభూతి పరమయింది.

శబ్దార్థాలూ అక్షరాలూ అనుభవింపబడేవికావు. ఆసవం ఒక ద్రవం. ఆ ద్రవాన్ని కాదు నీవు అనుభవించేది, దాని రుచిని కూడా కాదు; రుచే అయితే పాయసం మరింత రుచిగా ఉంటుంది కదా. ద్రవ్యత్వ రుచులకు రెంటికీ అతీతస్థానంలో ఉన్న పరవశత్వం కలిగించే లక్షణమేదో దాన్ని అనుభవిస్తావు అది "అర్థం" చేసుకునేదికాదు.

నా కాగితానికీ నా కలానికీ మధ్య ఏ అడ్డూ పెట్టవద్దని కోరితే, భగవంతుడా, నా దురదృష్ట జీవితాన్ని పెట్టావు అడ్డంగా.

నక్షత్రాలెన్నో ఉన్నాయి. వాటిని గుర్తు పెట్టుకోటానికి, పోల్చుకోటానికి సప్తర్షి మండలం, రోహిణి, ఆర్ద్ర, మృగశిర అంటూ పేర్లు పెట్టుకున్నారు. అట్లాగే ఎన్నో చమత్కార శబ్దార్థాలున్నాయి, సాహిత్య లోకంలో. వాటిని పోల్చుకోటానికి గుర్తు పెట్టుకోటానికి పెట్టుకున్న పేర్లే ఉపమ, ఉత్ప్రేక్ష, సమాసోక్తి ఇత్యాది అలంకారాలు. వాటితో పరిచితి పెంచుకుంటే కవితావిద్యాభ్యాసకుడు ఆ చమత్కారాలు స్వయంగా ప్రయోగించే శక్తి గడించుకుంటాడు; కవిత్వంలో ప్రవీణుడవుతాడు.

గుణం లేని గుండే, వెలుతుర్లేని గుడిసే ఒకటి.

ఈ ఇల్లు ఎంత వేదదయినానరే మబ్బులు పోతూపోతూ ఇక్కడికి రాకుండా పోవు; ఒక కన్నీటి బొట్టు కార్చకుండాపోవు. పోతూపోతూ గాలి ఇక్కడకు వచ్చి ఒక్క కబురయినా చెప్పకుండా పోదు. చంద్ర కిరణాలు గుంపులు గుంపులుగా వస్తాయి. ఆర్ద్రంగా పలకరించి పోతాయి.

The Modern Poet

I wonder whether the world of poetry is on the threshold of a new era and whether the expediency to redefine poetry is imminent I consider that the basic behaviour of poetry has begun to change though its character is the same and is bound to remain the same. It is this new change that gives a new slant to poetry of this century, which has come to be called modern poetry.

Modern poetry does not lie in mere change of form from the traditional; it is wrong to presume that whoever writes a prose-poem is a modern poet. And even a poet who carries the flag of a political party cannot lay claims to be a modern poet.

Modernity in this sphere of human enterprise is the fundamental 'look' that one takes at human life as it flows today. This 'look' is the projection of the essence of his being at this point of time in which the poet lives with his fellow-beings and it is this conscious seeing that determines his thinking and gives birth to a new language, and a new form of expression. In this sense how many of the poets around us could be admitted to the perview of modernity! Their training and their mental make-up is appallingly inadequate and they are anything but modern, at the most prophets of hunger and blood.

It is not the human life but the spirit of the century today. - The common man perhaps may not see this truth but a poet cannot be pardoned if he cannot see it. It was Rilke who said: ..... 'can a mere man follow the lyre's subtle music?' It is the subtle music of the age, the time, that the poets must sing.

Modern poetry shifts its emphasis from the limited canvas of the individual to a wider canvas of mankind, its movements and thinking in which 'man' is positted in a 'spot'. Eliot said of poetry as the mature summing up of the spirit of an age.

It is the flaming human soul which calls out for your 'look', therefore subjectivity is considered the hall mark of poetry as distinguished from the external beauty of human life which was the concern of old poetry. Then the internal world of man was largely the monopoly of philosophy in the past and poetry reached upto the gates of the human soul.

Obviously this is the reason why Bramhananda was placed one step above Rasananda in the ancient world. Something like this Plato also said but today the line between poetry and philosophy has almost vanished on account of poetry's shift of focus to subjectivity.

Subjectivity is to throw open the gates of the soul of an intellectual for the world. It is a spontaneous act as if occuring under the mandates of nature. T. S. Eliot the prophet of modern poetry to the midgets of India remarks that poetry is the extinction of

personality but not expression of personality. This is not a scientific statement seeking to define poetry but attempts to state an opinion about what poetry does in the process of its emergence. The opinion of course is controversial. Because Auden holds a diametrically opposite view. He says it is not merely expression of personality but an assertion of it. Either of the statements cannot be accepted as scientific definitions of poetry; but as products of great minds they enable us to have a glimpse of the notable functions of poetry and its behaviour from age to age.

The element of subj ctivity which is the living core of modern poetry is not necessarily the gross autobiographical content of the poet's mind. It is in fact the essence of his poetic perception, not of the objects but through the objects; or rather it is the emphasis on the vision of the poet in the making of a poem. I would examine the following lines of Vasco Popa: ....

'you slide over the vast countenance
which you will never be able to see
straight to the jaws of the good-for-nothing
.....
turn on to the lifeline of my dreaming palm
before it is too late'

These lines are from his Starry Snail. Though the gross form of the object before the poet is only a snail, the poet in the above lines is not making any statement about the snail as such, but he is milching the intellectual content of the object which he perceives. It is the Kantian 'the thing in itself' which is the subject-matter here. The concept of "the thing in itself" is an echo of Sankara's "Paramarthika Satya". * This is a state even far beyond the intellectual into which a poet passes at the time of attainment

* Kant in a way is the child of Shankara His theory 'the thing in itself 'is Sankara's Maya Theory of differentiating and defining the 'vyavaharika Satya' and 'paramarthika satya'. I referred to Kant because Sankara is a remote name in modern India. He is at the most a religious name today, while Kant enjoys an outstanding popularity with his name adopted for thoroughfares in cities, towns and villages of Germany. I would prefer death than see things happening to such great men in this country. What am I after all? The death of a whole body of light envelopes the civilisation for centuries with darkness.....

of his vision when the object and the subject is merged into each other. Beaudelaire offers a moment like this in his lines: "a little sailing boat shuddering on the horizon, the paradigm in its littleness and its isolation, of my irretrievable existence; monotonous melody of the surge; all these things reflect my thoughts, or I reflect theirs (for in the gradeur of reverie the ego is soon lost)".

A warning is also necessary here against misleading oneself into thinking that subjectivity is only the expression of the gross personal experience of the poet. The gross is never the concern of poetry whether it is the subjectivity of the poet or his objectivity. Even here the poet's vision to see through himself as he does through an outside object is the only means of reaching poetic expression in the modern sense. This is exactly what Rimbaud voices, "it is a mistake to say I think, one ought to say I am Thought .. . I is some one else..... and I have discovered I am a poet". — This 'I' is the subtle 'I' as differentiated from the gross I. The poet even with regard to himself has to reach this subtle 'I' and subject it to his vision at the time he is poet.

It is in this state of being that Paul Valery uttured in his poem:

> "To dream is to understand, my shadow in that hour begins to pass the homes of the dead; I am at home with space."

Surely this is not a statement of the gross personality of the poet. It is the subtle expression of the inner eye.

ఒకనాడు వార్తాపత్రికలో ఒక చిన్న వార్త లండన్‌నుంచి వచ్చింది. ఒక బ్యాంకు భవనం కిటికీలో ఒక పావురం గూడు కట్టుకుందట. ఇక గ్రుడ్లు పెట్టి పొదిగి పిల్లలై అవి పెద్దవై ఆకాశంలోకి ఎగిరిపోయే వరకూ ఆ పావురం కాపురం అక్కడే. ఆ ఆఫీసు బంట్రోతు ఆ గూడు తీసివేసి తలుపులు వేయబోయాడు. కాని ఆఫీసు వారు ఆ బంట్రోతుకు గూడు తీసివేయవద్దని చెప్పి, వాళ్లే ఆ గదిని ఖాళీచేసి మరొక గదిలో పనిచేసుకోవడం ప్రారంభించారట. పావురం కాపురానికి అంతరాయం కలిగించకూడదన్నారట. ఈ వార్తను పత్రికలో రెండుమూడు చదరపు అంగుళాల స్థలంలో ఎక్కడో మారుమూల వేశారు, ఎంతో అప్రధానమైన విషయంగా. నిజమే! అధికారులూ రాజకీయవాదులూ ఆక్రమించుకున్న పత్రికల్లో పావురానికి తావెక్కడుంటుంది? నేనే గనక సంపాదకుణ్ణయితే ఆ వార్తను

మొదటి పేజీలో మొదటి వార్తగా తాటికాయలంత అక్షరాలతో ప్రకటించి ఉండేవాడ్ని. ఆ ఆఫీసువాళ్ళు ఎంత మంచివాళ్ళో! వాళ్ళు ఏం చదువుకుంటే ఏమి, చదువుకోకపోతే మాత్రమేమి? ఏ దేశమైతే ఏమి? ఆ దేశం ఎంత గొప్పది. ఆ ప్రజలెంత ముందుకు వెళ్ళారు- అని ఆశ్చర్య పడ్డాను. అభినందించాను, ఆలోచనలో పడ్డాను.

పావురానికి గడి ఇచ్చారు వాళ్ళు! ఆది సృష్టి పరమార్థం. చివరకు మొత్తం జీవజాలం అంతా మన కుటుంబంగా తీసుకోవాలి. కోళ్లూ, కుక్కలూ, ఆవులూ, గేదెలూ, మన పిల్లలూ, మనం అంతా ఒక కుటుంబం. ఒకే యింట్లో ఉంటాము- మనలో మనకు అన్వయింపజేసుకునే ప్రజాస్వామ్యంలాంటి ధర్మాలు తదితర జీవవర్గాలకూ మనం అన్వయింప జేయాలి. గుర్రాలు, ఎద్దులు, గాడిదలు, వీటి మూపుమీద చిరకాలంగా మన స్వార్థంకోసం మనం మోపిన దాస్య భారాన్ని తొలగించాలి. గడ్డిపరకల్ని కూడా గౌరవించాలి. ఇదీ సంస్కారం. ఇదే మన జాతి పరమార్థం. చివరకు అక్కడికి వెళ్ళుతుంది సృష్టి పరిణామం. ఈ శిఖరాగ్ర స్థాయికి పూర్వం భారతీయ ఋషులు వెళ్ళారు. మన గ్రంథాల్లో కనుపించే ఋష్యాశ్రమాల్లో యీ పరిస్థితులే అమలు జరిపారు. ఆశ్రమ మృగమూ పిల్లీ, ఎలుకా, పాము, కప్పా యిత్యాదుల సామరస్యము, రాలిన ధాన్యమే గ్రహించి భుజించడమూ యివన్నీ ఆ శిఖరాగ్ర స్థాయినే ప్రతిబింబింప జేస్తాయి. అయితే ఈ లోకమంతా ఆ స్థాయికి వెళ్ళగలదా? క్రిక్కిరిసిన భూలోకం తిండికి దెబ్బలాడుకుంటూవుంటే అహింసకు తావెక్కడున్నది అనవచ్చు. కానీ యిక్కడే యంత్రమూ విజ్ఞానమూ మానవుడికి సహాయం చేస్తాయి. మానవుడు విజ్ఞాన పీయూషంతోటి ఆకలి దప్పులు జరామరణాలు జయిస్తాడు. ఇది సృష్టిపరిణామం. దీన్ని ఎవరూ ఆపలేరు.

ఆత్మ సౌందర్యమే మానవత్వం. సృష్టిపరిణామం మానవత్వం అయితే మానవుడి పరమార్థం విజ్ఞానం. మృగాలనుంచి మానవుల్ని, మంచి మానవుల్ని, అక్కడ్నించి దేవతల్లాంటి మానవుల్ని తయారు చేయడం ప్రకృతి స్వభావం అయితే, ప్రకృతి స్వభావాన్ని దినదినాధికంగా తెలుసుకోవడం మానవుడి స్వభావం. ప్రకృతి పరాకాష్ఠ దేవతలు ఆవిర్భవించడం అయితే మానవుడి పరాకాష్ఠ విజ్ఞానులు ఆవిర్భవించడం.- మామూలు నేలమీద సంచరించే అమృత

పూర్ణ హృదయులైన దేవతల్లాంటివారూ గొప్పవారే; నిస్సంగులూ, వైజ్ఞానిక శిఖర సమారూఢులైన జ్ఞానులూ గొప్పవారే. మంచి వారి గొప్పతనం అర్థం చేసుకోలేకపోతే మాత్రం, మన జన్మలు వ్యర్థం.

ధైర్యమూ, నీతీ రచయితకు రెండు నేత్రాలు. నీతికి ధైర్యం, ధైర్యానికి నీతి పరస్పర పరివర్థకాలు. ఇవి లేని రచయిత గ్రుడ్డివాడు; ఏమి వ్రాస్తాడు? అతడి వ్రాతలు లోకానికి ఏ ఉపకారం చేస్తాయి? లోకమే అంధతమస్సులో దారికోసం తడుముకుంటూ ఉంటే, అంధుడైన రచయితను నమ్ముకొనడం "కాననివాని నూతగొని కాననివాడు విశిష్ట వస్తువుల్ కాననిభంగి" అవుతుంది. సాహిత్యం వాయుగుంఠన కాదు. అది ఒక మహోజ్జ్వల కాంతిపుంజం; అజ్ఞానాంధకారాన్ని పటాపంచలు చెయ్యాలి. భయవిహ్వలమై అలమటించే లోకానికి ధైర్యం కల్పించాలి. రైల్లో ఎక్కానా-అమ్మాయి, అబ్బాయి, పూరిపాకలు, దుక్కిటెద్దులు అంటూ ఏవో కబుర్లు చెపితే చాలదు, చేతులు నలిపితే చాలదు; చిత్తం అంటే అంతకంటే చాలదు. నీవు లోకం ఎంతవరకు చూచావు? ఎన్ని బాధలు అనుభవించావు? ఏమైనాసరే, ఈ అన్యాయానికి ఒప్పుకోనని ఎన్ని సంఘటనలు ఎదుర్కొన్నావు? కుచేలుడైనా సరే కుబేరుడైనాసరే ఒకటే అని నిజంగా అనుకుంటున్నావా? జాలి పడి ఎన్నిసార్లు కన్నీరు కార్చావు? లేకపోతే యివేవీలేని వట్టి దొంగవా? ఈ ప్రశ్నలు ముందు తేల్చుకో—ఆ తర్వాత కలం పట్టుకో—అంతేగానీ కలం అంటే కత్తిపుల్ల అనుకున్నావా? గడ్డిపరక అనుకున్నావా? కలం డబ్బు సంపాదించే మంత్రదండం కాదు. కీర్తి శిఖరం ఎక్కించే నిచ్చెనా కాదు. అది ఒక మహోజ్వలకాంతి చ్ఛటలు విరజిమ్మే వజ్రాయుధం—ధర్మ సంస్థాపనకు వినియోగించు. అది ఒక సముద్దండ గాండీవం—ధర్మకురుక్షేత్రంలో చరితార్థం చెయ్యి. నిర్భాగ్య మానవ కోట్లచుట్టూ ముసిరిన శోకతిమిరాన్ని పోకార్చు? విశ్వశ్రేయోదయానికి అంకితం చెయ్యి—అంతేగానీ వీదో వేస్తున్నారుగదా అని వ్రాస్తూ ఉంటే ఎట్లా? చెత్త పెరిగిపోతూ ఉందే—గ్రంథాలయింది, విద్యాలయింది. దీని కంతెప్పుడు?

చంద్రుడు స్మశానంలో కపాలంలా ఉన్నాడు.—

నే నేదో గోప్యంగా గౌరవంగా బ్రతుకుతున్నా. గుండెల్లో గుప్తంగా దాచుకొన్న

నా ధైర్యాన్ని బయట పెట్టుకోవలసిన అగత్యాన్ని, బలవంతంగా కలిగించే వాడ్ని, కత్తితో పొడిచి చంపుతా!

ఒకప్పుడు తెల్లవెంట్రుక కనిపిస్తే ఒళ్ళు జలదరించింది. లోకమే మారి పోయి నట్లనిపించింది. భయోత్కంపం కలిగింది. కళ్ళకు కూడా చూచే శక్తి కొంచెం తగ్గింది. అద్దాలవసరం అయ్యాయి. నత్యం రెండు జబ్బలూ పట్టుకుని బలంగా కుదివినట్లనిపించింది క్రమంగా జీవన రహస్య దేవత ఉన్న గర్భగుడికి చేరు తున్నాను. ఇప్పు డిప్పుడు లోకపు నిజ స్వరూప రేఖలు గోచరిస్తున్నాయి. నాకాలం అయిపోతూఉంది-వెళ్ళిపోవాలి ఆ లోపుగా ఈ లోకపు మాయానగరంలో ఏంచెయ్యాలో, ఏంచేస్తే సార్థకమవుతుందో అది చెయ్యాలి. ఏది పట్టుకెళ్ళాలో అది పట్టుకెళ్ళాలి. ఇవన్నీ తీసుకెళ్ళలేము ఈ లోకపు భవనంలో కుర్చీలు బల్లలు గ్లాసులు నగలు నాణ్యాలు గ్రంథాలు నౌకర్లూ చాకర్లూ-ఇవి ఏవీ లాభంలేదు. ఏది విలువయిందో అది మాత్రమే తీసుకెళ్ళితే సులువుగా ఉంటుంది. విలువ లేని చెత్తంతా ఎందుకు? మోతబరువు -గబ గబా వెతుకుతున్నాను, ఆ విలువయిన వస్తువుకోసం-చాదస్తం! అది బయటెక్కడ ఉంటుంది? సులోచనాలు మొహాన్నే పెట్టుకుని ఇల్లంత గాలిస్తున్నాను,మంద మతిని!ఈ సంగతి తెలుసుకున్న తర్వాత నాలో నేనే నవ్వుకున్నాను.

నెలనిన వెంట్రుక చూస్తే ఎంతకంత ఆయిష్టం? బడి గంట వింటే పిల్లవాడి కెందుకంత ఆయిష్టం? పిల్లవాడికి బడి కంటే గోలీకాయ లాటలో ఆసక్తి ఎక్కువ. మనిషికి జీవన సత్యం కంటె జీవన మాయలో ఆకర్షణ ఎక్కువ.

Play, Short Story, Novel

The spirit of the poet's vision which dawned on the 20th century horizons has begun to pervade all over the literature of the century. Transcending the frontiers of poetry, it has affected the short story, the play and the novel. In the wake of this new impact these three forms of literature have acquired a new technique and a new meaning. The direct result is the emergence of one-act-plays, and stories with crisp little forms pressed in a technique and directed to one point of focus, though novel with its unwieldy caricature and its characteristic wider canvas of operation is still smarting under the new forces.

In the past when Guy de Maupassant and Gustav Flaubert wielded their pen, the behaviour of a short story was pointless though the great minds scattered lightenings of truth in their pages. But when it reached that Russian giant Leo Tolstoy the story had undergone a drastic metamorphosis. Instead of the incidents it was the spirit that received the fccus under Tolstoy's pen; and the story in his influence has acquired a new vigour and technique. The purpose of art rose like a sun tearing the horizons of human intellect. One finds this new turn more pronounced in the unique mind of O' Henry. Under O' Henry each trurh of life had a poignant tale to tell and every story was a gem of everlasting value. 'His Gift of magi' 'The Cop and Anthem', 'The Green Leaf' are a few of the hundreds of his stories which boom like a pageantry in the grand reverie of an intellectual mind. The remarkable point here is that the short story in the new era has become short in the real sense of the term and acquired a specific technique and a specific purpose.

Similarly plays which were hitherto merely a conglomeration of incidents tied together by the three unities of Aristotle moving on the stage like a loose gathering of players aimlessly, appealing only to the gross instincts of human mind rather than to its supra-sensory level, have all disappeared giving birth to the one-act-play.

The costume, the fanfare of human passions and emotions and the violence of life had to molest the attention of the straying human mind in the past. With the mind in the new century shifting its base from the biological to the logical, all the devices of the old drama which worked well on the stage in the past have lost their power now. Today's miod wants the subtle voice of the stage; it wants to know what is it? The question is echoed back and the art does not suggest a solution. Modern mind sandwiched between two questions is crushed to the essence of realisation and this is how art functions today. One should only read to realise what I say, 'Hello Out There' of William Saro Yan, 'A Wagon Full of Cotton' of Tennesse Williams, 'Doll's House' of Ibsen.

In these plays and stories one finds all their characteristics in common with each other. The short story when broken up into dialogues will become a one-act-play, and a one-act-play, when

the dialogues transmuted into narration, becomes short story. The result is that in the west, the line between the short story and one-act-play has virtually vanished. In these two spheres of literary work in the past it was many incidents but now it is only one incident which is strictly relevent in the context. In the past it was gross incident but today it is the essence of the incident. So they moved from the plot to the point. Consequently whereas in the past the story and the play projected character or characters other than the author, today the story and the play project only the vision of the author. The literature today has reached a stage in its intellectual journey when it ceases to tell you all the things as they are around you but of the things in reality. This is perhaps what Graham Hough meant when he said, "there is no reality for man until he has created it in symbolic form; art is one of the systems of symbolic forms".

It is the same influence of the new world that has flooded the realms of painting, sculpture and a hundred other kindred activities of the mind. The schools of symbolism, existensialism, cubism, dadaism, and so on, have all stretched themselves into the above fields. A realistic portraiture of a human being or a landscape or of some thing done in stone or plaster, no longer satisfies the thirst of the modern mind. It asks for what the artist has to say? Does he have any thing individual about him to convey? This is what Emile zola means when he said, "art is world seen through a temperament." The realistic portraiture in any field of art today is only received as the dumb and the voiceless. This is how a Piccaso, a Rodin, rise like giants in the new horizons of mind.

ఇది హిమాలయాల కాలం కాదు. ఈనాడు తేనెటీగలకంటే ఈగలకే విలువ. మండే సూర్యుడికే శిలువ.

మంచివాడి కోసం లోకమంతా వెదికామనుకోండి-కనపడడు-కనపడ్డాడో, వాడే ఋషి. చివరకు ఆ ఋషి అంటాడు, "బాబూ, మంచివాడికోసం వెతకడం వృథా. ఏదో ఉన్నవాళ్ళతోటే సర్దుకో, జీవితం దుఃఖ భాజనం అవగూడ దనుకుంటే...!"

జీవితంలో మనిషి దెబ్బనించి దెబ్బకు నడుస్తున్నాడే గాని చతికిల బడడం లేదు వాడు ఉక్కుమనిషి అవుతున్నాడు. గాయాల్ని చూచి గర్విస్తున్నాడు.

బల్లిలా అతుక్కో ఉన్నాడు సూర్యుడు ఆకాశానికి.....

కవిత్వం నేర్చుకునేవాళ్ళు మొదట కవిత్వం వచనంలో వ్రాయడం అభ్యాసం చెయ్యాలి. ఎందుచేతనంటే వాడు మొదట భావాల్లో సౌందర్యం చమత్కారం చూపించడానికి కృషి చెయ్యాలి. ప్రధానంగా కవిత్వం దానిచేతనే ఆకర్షణీయం అవుతుంది భాషది రెండవస్థానం అట్లా కాకుండా కవిత్వంలో భాషా సాధన తోటే ప్రారంభిస్తే, అందులోనూ వృత్తాల కవిత్వంతో ప్రార భిస్తే, – ఇక Finish; చస్తే నీకు మంచి కవిత్వం చెప్పడం చేతగాదు. ఏ తిక్కనో వెద్దనో కేతనో లేక పోతనో అయి కూచుంటావు. పైగా ఈ వృత్త కవితలో ఉన్న డేంజరేమిటంటే, రచనలో ఉన్న శూన్యత ప్రారంభకుడికి చస్తే అర్థంకాదు. అనలు తెలుగుదేశం భావశూన్యమైన వృత్త రచనా వ్యామోహంలో పడి, పది శతాబ్దాలు గిల గిల కొట్టుకుంది. ఇంకా కొట్టుకుంటూ ఉంది ప్రబంధ కవులు పవిత్రమైన రాక్షసులు. వాళ్ళబారినించి తెలుగుదేశం ఇకనైనా తన్ను తాను రక్షించుకోవాలి. అయితే ఇప్పుడు మరీఘోరం; పూర్వం భావచమత్కారం లేక పోయినా, ఏదో భాషా చమత్కారం అన్నా ఉండేది, ఈ రోజు అదీలేదు ఇదీ లేదు. శతాబ్దాలుగా ఎముకల్లో రక్తంలో ఇమిడిపోయిన తెలుగు లక్షణం, "చాముండి యొనరించు రుంపె తాళమునకు భృంగీశ్వరుండాడె ప్రేంకణంబు" అని శ్రీనాథుడంటే, ఉద్గ్రూత లూగుతారు తెలుగు కవితా ప్రియులు. అరే అందులో ఏమిచమత్కారం ఉంది; వట్టి గణాల కులుకు తప్పితే అని అనరు అనుకోరు. అది కూడా లేకుండా చెప్పినా ఈ రోజు బహుమతులు ఇస్తున్నారను కోండి. అది వేరేసంగతి – తెలుగు కవిత్వం, శతాబ్దాలనించీ వస్తున్న భావ సౌందర్య శూన్యమైన కేవల వృత్త విన్యాసాలుగా మాత్రమే ఉండి పోకూడదను కుంటే, కవిత్వం రాసేవాళ్ళూ కవిత్వం చదివేవాళ్ళూ రచనలో చమత్కారం ఎక్కడ ఉంది, విశిష్టత ఎక్కడఉంది అని వెతకాలి. వృత్త విన్యాసం భావ శూన్యతను కనబడనీదు కనక కవితాభ్యాసకుడు తన పాఠాలు వచన కవిత లోనే ప్రారంభంచెయ్యాలి.నా కుమారుడు వనమాలి కవిత్వం రాస్తాడు.వాడి కిదే సలహా ఇచ్చాను.

ఈనాడు మార్పు చెందుతూ ఉన్న పశ్చిమ దేశాల్లో, స్త్రీ పురుషుల ప్రణయ గాథలకూ, మన దేశంలో ప్రణయ గాథలకూ ఎంతో భేదం కనువిస్తుంది. మన సాహిత్యంలో నాయికలు భర్తకు పరిచారికలుగాను, భర్త్ర దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి జీవించేవాళ్లుగాను ఉంటారు. ఆదే ఆదర్శ భారత నారీమణి పద్ధతి అని యింకా అంటారు మనలో కొందరు. స్త్రీని ఇట్లా చిత్రించే చలన చిత్రాలు చూచినా, సాహిత్యం చదివినా, ఆడపిల్లల్ని కన్న తండ్రులకు కడుపు మండిపోతుంది. "నేను కన్న నా చిన్నారితల్లి ఇట్లాంటి కడగండ్లపాలు కావాలా? అయితేనే గొప్పది లేకపోతే కాదా? అందులో పురుషుడి దుష్ప్రవర్తనకి శిక్ష ఉన్నట్లు చూపించడే? ఎవడీ నవల వ్రాసిన వెధవ, ఎవడీ చిత్రం తీసిన గాడిద?" అని ఆగ్రహ వరవశులవుతారు. అవ్వాలి. అవకపోతే వాడు మూర్ఖుడన్న మాట. నేను తెలుగు చిత్రాలు చూడటం మానేశాను మూడువంతులు ఈ కారణం చేతనే. ఈ కథలు రాసేవాళ్ళు ఎందుకు మార్పు తీసుకురారు. స్త్రీ స్థానం విషయంలో, చిత్రాల్లో ఎందుకు మార్పురాదు, ఈ విషయంలో-పిళ్ళకి తల్లి లేదా అప్ప చెల్లెళ్ళు లేరా కూతుళ్ళు లేరా? ఏమిటీ ఆశ్చర్యం! ఎన్నాళ్ళకూ, ఇంట్లో ఉన్న ఈ చిన్నసత్యం గ్రహించలేరా? మరి సాహిత్య కర్తలుగా పేరెట్లావస్తుంది పిళ్ళకి? పశ్చిమ దేశాల ప్రణయంలో స్త్రీ పురుష సంబంధాలు సమానస్థాయిలో ఉంటూ గౌరవప్రదమైన ప్రవర్తనతో కూడి ఉంటాయి. మన భారతీయ వాఙ్మయంలో బహుశా శరత్‌చంద్ర చటర్జీ సమగ్రంగా కాకపోయినా చాలావరకు గౌరవప్రదమైన పద్ధతిలోనే స్త్రీ స్థానం చిత్రించాడు. ఈసందర్భంలో ఆయన పేరు చెప్పుకోవాలి.

ఆర్థిక సమానతే అన్ని సమానతలకూ మూలకారణం. ఆర్థిక సమానత మూలంగానే వైజ్ఞానిక సమానత కూడా సాధ్యమవుతుంది. ఆర్థిక సమానతకోసం లోకంలో వ్యాపిస్తూవున్న అల్లకల్లోలమంతా చివరికి వైజ్ఞానిక సమానత్వం కోసమే. ఇది, తెలియకుండా జరుగుతున్న సృష్టి పరిణామం. ఈ నిగూఢ సత్యాన్ని ద్రష్టలు అయినవారు అర్థం చేసుకుంటారు. ద్రష్టలు కానివారు ఈ కల్లోల్లాన్ని ఈసడించుకుంటారు విప్లవమంటే ఉపద్రవంగా తీసుకుంటారు, పండుగ అనుకోడానికి బదులు.

మానవులు, ఋషులు అనిమిషులుగా, మారడం సృష్టిపరిణామధోరణి. ఈ పరిణా

మాన్ని ఏ శక్తి అడ్డలేదు. ఈ పరిణామ మార్గంలో వున్న ఆటంకాల నన్నిటినీ మానవుడు అధిగమిస్తాడు. మానవాత్మ భౌతిక అవసరాలనే పంజరంలో బంధింప బడివుంది. కానీ యీ పంజరంలో నుంచి బయటపడి స్వేచ్ఛగా ఊహావిహా యసంలోకి ఎగిరిపోవాలని తహ తహ లాడుతూ వుంది 'మానవాత్మ'.తిండి బట్ట యిల్లు అనేవాటి కొరత మానవుణ్ణి వైకి ఎగిరిపోనీకుండా భూమికి బంధించింది. ఈ భౌతిక బంధాలను త్రెంచుకుంటున్న దృశ్యమే సమానత్వం కావాలనీ, సౌకర్యాలు కావాలనీ అందరికీ తిండీ బట్టా ఉండాలనీ ఈనాడు భూనభోంత రాళం నిండా వ్యాపిస్తున్న కోలాహలం. పూర్వం ఏ ఒక్క జీసస్సో, గౌతముడో ఈ భావాలు చెప్పారు. కానీ సమాజంలో ఏ ఒక్కరి ద్వారానో భావాలు వ్యాపించే దశ గతించింది. భావాలు వాస్తవరూపం ధరించే దశ వచ్చింది. దాని కోసం ఉద్యమాలు బయలుదేరు తున్నాయి. లోకంలో ఒక ప్రజా సంఘటనా ధోరణి ఉదయించింది. అసంతృప్తితో అన్యాయంతో అలమటించే మానవు లందరూ కలుస్తున్నారు. సంఘటిత శక్తిగా రూపొందుతున్నారు. ఎవడిబాధ వాడు తీర్చుకోవడానికి ప్రయత్నించే రోజులు పోయి, సమానబాధలున్న వాళ్ళంతా కలసి సంఘటితమయ్యే రోజులు వచ్చాయి. ఈ సంఘాలు ఈ ఉద్య మాలు అపూర్వం. ఇవన్నీ పరిశీలిస్తే అంతర్గతంగా ఒక సత్యం గోచరిస్తుంది. అందరికీ భౌతికబాధలు నివారణ కావాలి. భౌతికబాధా పంజరం నుంచి మానవు లందరికీ విముక్తి కావాలి. ఎందుకు? ఇంకా ఎత్తుకు ఎగిరిపోవడానికి; కేవలం భౌతిక జంతువుగా వున్న మానవుడు వైజ్ఞానిక జీవిగా మారడానికి. అందుచేత ఈ నూతన అలజడి కేవలం "పొట్ట ఆత్రంతో" చేసే గోల అనుకోడం అవి వేకము, గ్రుడ్డితనము.

గొంతులో నించి పాట పారిపోయింది ఈ దేశంలో
పెదవులు వదలి పరారయింది నవ్వు ఈ దేశంలో.....

పక్షులగొంతు శబ్దాల గొంతుకంటె గొప్పది. పక్షుల గొంతుకంటె పూలగొంతు గొప్పది. పూలభాష, పక్షులభాష, ఉషస్సుల భాష, అస్తమయాల భాష, అద వుల, నెలయేళ్ళ, సముద్రాల ఆకాశాల భాష-ఈ విశ్వం భాషల పర్ణశాల! అది చేరుకోవాలి కవి.

దేవుడు నిన్ను కరుణించలేదు. ఎందుచేతనంటే-నీకు దుఃఖ మివ్వలేదు. సుఖ మిచ్చి నిన్ను నాశనం చేశాడు. నిన్ను నాశనం చెయ్యాలనుకున్నప్పుడే, దేవుడు నీకో మంచి ఉద్యోగం ఇస్తాడు, భోగ భాగ్యా లిస్తాడు. సుఖాలు మేసేవాళ్ళు శాశ్వతంగా అజ్ఞానంలో ఉండిపోతారు గా డి ద ల్లా. దుఃఖాలు నిన్ను వెతుక్కుంటూ నీ యింటి కొచ్చిన ఋషులు:

చీకటి నన్ను Depress చేస్తుంది. నాకు బోలెడు వెల్తురు కావాలి,బోలెడు గాలి కావాలి, పచ్చటి ఆడవులు, పచ్చిక బీళ్ళు, ఏళ్ళూ పశు పక్షులూ కావాలి. ఆత్మ కట్లు తెంచుకుని పరుగిడుతుంది వాటివైపు. తడిపచ్చిక తగిలితే చాలు కాళ్ళకు, శిరస్సులో సహస్రారం విచ్చుకుంటుంది నాకు...

ఆ తోటలోకి పోవాలంటే భయం. ఎందుకంటే-ఒక్కో వరిమళం ఒక్కో జ్ఞాప కాల గుంపుని తీసుకొస్తుంది గాలితో. కొమ్మల సందుల్లో ఇరుక్కుని వ్రేలాడే ఒక్కో నీలి ఆకాశపు వేలిక, గడచిపోయిన దూర దూర జీవిత శకలాల్ని నా కళ్ళ ముందు ఎగరవేస్తుంది. గుండెలో నరాల్ని తెంపే ఆ పక్షుల గాన స్వరా లకు నేను తట్టుకోలేను.

నే నెగరాలంటే నా రెక్కలు నేను నర్దుకోవాలి
నేను పాడాలంటే నా గొంతు నేను సవరించుకోవాలి
నేను రాయాలంటే నా మాట నేను తెలుసుకోవాలి.

మనిషిలో ఒక సర్పం ఉంది-కాలం. బయట వాడు జీవితంతో పోట్లాడుతూ ఉంటే, ఇది లోపల మృదువుగా కాటువేస్తూ ఉంటుంది విషం మెల్లగా ఎక్కుతూ ఉంటుంది. ఒక చేత్తో వాడు గెల్చింది మరొక చేత్తో కోల్పోతాడు, చివరికి:

స్త్రీ పురుషుల మధ్య సమానత్వం రావాలి అని మనం తరచుగా అనుకునేది కేవలం ఒక సాంఘిక దృశ్యాన్ని ఉద్దేశించి మాత్రమే. అంటే అది అడుగుకు పోయి సమగ్రంగా అవగాహన చేసుకుని చెప్పేమాట కాదని భావం స్త్రీ పురుష సమానత్వం అంత సులువుగా వచ్చేదికాదు పునాదుల్నించీ సమాజాన్ని పునర్ని

ర్మాణం చేస్తేకాని సాధ్యంకాదు. వ్యాసాలతో రాదు. ఉపన్యాసాలతో రాదు, లేకపోతే స్త్రీ పురుషులు సమానంగా కుర్చీల్లో కూర్చున్నా ఉద్యోగాలు చేసినా అంతమాత్రంతో రాదు. దానికి ఒక్కటే మార్గం. స్త్రీకి ఆర్థిక సమానతవస్తే సాంఘిక సమానత వస్తుంది. ఆర్థికస్థితి వున్న స్త్రీలు ఇప్పుడు కూడా పురుషుడితో సరిసమానంగా గౌరవంగా వున్నారు. ఇది నిత్యజీవితంలో కనువించే సత్యం. సమాజమంతా ఆ విధంగా నిర్మాణం అయిననాడు అది సుస్థిరం అవుతుంది. సాంఘిక సమానత రావాలంటే ఆర్థిక సమానత రావాలి, అనడం ఒక్క స్త్రీకి వర్తించేదేకాదు. ఎవ్వరికయినా అంతే, అదే స్త్రీకి కూడా నూటికి నూరుపాళ్ళూ వర్తిస్తుంది.

West grew in the confusion of the ruins of Greek and Roman gods-their literature and art tending to supercede Christianity, and Christianity persisting to overlook (over-throw) the domination of what it supposed to be a rooted-out pantheon of the Olympian world — But both persisting to remain though opposed to each-other, that is, Christianity and Paganism. The opposition appears to be only the figment of imagination of the juvenile insurgence of an immature mind condemned to sheer physical labour by centuries of social injustice.

But the surprising aspect which calls for an intellectual explanation is that the glorification of both the opposites continues to this day. West cannot disclaim the Greek and Roman Gods and all that goes with it, because that is their cultural heritage, compared to which Christianity is yet to offer something as a substitute to the past which it seeks to replace. They cannot disown Christianity because it is 20 centuries already that they are Christians.

Greek and Latin continue to command respect in their literary spheres even though they entirely belong to the pagan world, extinguished systematically by their modern religions. This is pronounced in the modern Greek Poets like Sefaris and Cavafy. We find this note in the lines of the spanish poet Lorca, "I will go very far... close to the stars to ask Christ the Lord to give me back my ancient soul of a child mellowed with legends."

In Telugu we had Jashua writing with allusions to the Hindu Mythology though the poet was a Christian.

India offers a basically different picture. All layers of Gods

super–imposed over each other from time to time, are absorbed and unified into a homogenious whole with the result that Indian thought and religion and their heritage have not lost their cohesion and continuity.

So India is one country where the religion of the past world continues in the present still imparting continuity to the growth and development of thought without a break.

The vitality of India to absorb and unify within itself all that is alien, perhaps, stems out of her own geography or rather the unique location that she enjoys on the globe of this earth. I am only trying to point out what has perhaps to be called a genetic characteristic. India is strangely the crucible of all characteristics of all the races of the world. Down the Vindhyas you find the Negroid and the Austrolliod features dominant. East of the Gangetic plains you find mongolloid characteristics predominent and then North and North West of the sub continent is distinguished by the Indo–Aryan features with a sprinkling of the Anglo–Saxon elements. With these basic racial characteristics you find a commingling of all the mental accomplishments of these different races of the world. A study on this aspect of Indian life is bound to yield very interesting results.

చివరకి వస్తుందని నేను కలలుగనే ఆ దూర దూర భావికాలపు సమాజం ఒక స్వేచ్ఛాజీవుల సమూదాయం. ఈనాటి సీతులు ఆనాడు అర్థరహితం అవుతాయి. ఇప్పుడు దయ, త్యాగము, సౌజన్యము గొప్పగుణాలు. ఎందుచేతనంటే యిప్పుడు కొందరు పీడితులున్నారు. ఈ గుణాలు ఉండకపోతే పీడితులకు ఉపకారం జరగదు. ఆ విధంగా నిరంతరమూ ఒకవైపు పీడితులూ మరొకవైపు దయామయులు త్యాగశీలురు ఉండడం ఈ సమాజ లక్షణం. పీడితవర్గం పోయి సమాజంలో అందరూ సమానం అయితే ఎవరి త్యాగమూ ఎవరికీ అక్కరలేదు సర్వమానవ సమానత్వం సాధించిన భావి జగత్తులో ఈ కృత్రిమ మహాపురుషులుండరు. అందరూ అప్పుడు మహాపురుషులే. అందుచేత విశేషమేమీ లేదు.

ఆ దశలో మానవులు నిర్వికారులు, నిర్గుణులు, నిర్లిప్తులు. ఆకాశంలో విహరించే పక్షుల్లా వారికి ఆస్తి ఉండదు. నిరంతరం స్వేచ్ఛగా ఆనందంగా ఉంటారు. కామ క్రోధ లోభ మోహ మదమాత్సర్యాలు అంతరించి శమదమాది గుణసంపత్తే ప్రబలుతుంది. అందుచేత బహిర్గత గవర్నమెంటు పనిలేక అంతర్ధానమై పోతుంది. మానవుడిలో ఒక అంతర్గత గవర్నమెంటు అవతరిస్తుందన్నమాట.

ఆ మానవుడి లక్షణం!"ఒరులేయవి యొనరించిన,నరవర,అప్రియము తన మనం బున కగు,తా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమధర్మ పద ములకెల్లన్" అనే పద్యం ప్రకారం నడుచుకోవడం.

తర్వాత పరిణామం మరొక దశకు సాగిపోతుంది. "మానవ సమాజంలో ఒక వర్గానికి పరిమితమైవున్న జీవన సౌఖ్యాన్ని వర్గాతీతం చేసి సమాజానికంతా పంచి పెట్టాము. యావత్ సమాజమూ అభ్యుదయ పథంలో నిరాఘాటంగా పురోగ మిస్తూ ఉంది; కానీ విశ్వ సృష్టిలో ఈ ధర్మాన్ని ఒక్క మానవ సమాజానికే వర్తింపజేయడం న్యాయమా" అని ప్రశ్నించుకు-టాడు. సృష్టిలో మానవుడే కాదు, ఇంకా ఎన్నో అశేష జీవరాసులున్నాయి. వాటికి జ్ఞానభాగం వర్తించక పోయినా, జీవన సౌఖ్యాన్ని విస్తరింపచేయడం కర్తవ్యం కాదా అనే హేతువాదం ప్రజ్వలిస్తుంది-అప్పుడు ఎండలో తిండిలేక అలమటిస్తూ వచ్చిన కుక్కకు తిండి వెట్టి ఆదరిస్తాడు. మేఘాలు ఉరిమి, ఝంఝామారుతం వీచి, కుంభవృష్టి కురిస్తే కొమ్మల్లో గూడు నేల కూలితే, ఇల్లులేక, చలికి తాళలేక కిటికీలో తలదాచు కున్న పక్షికి ఆశ్రయమిస్తాడు. లేగదూడల నోళ్లకొట్టి గేదెలపాలు, ఆవులపాలు త్రాగడు. తన జిహ్వాచాపల్యం తీర్చుకోవడంకోసం కోళ్ళను గొర్రెలను గొంతులు కోసి వాటి భార్యా పిల్లల కడుపులో చిచ్చు వెట్టడు. చిగురించి, పూచి. కాచి పచ్చగా బ్రతుకుతున్న చెట్లను తీగెలను తన శరీర పోషణకోసం హింసించ డానికి పూనుకోడు. "శాకాహారులు కంద భోజులు శిలోంఛవ్రక్రముల్ తాప సుల్," అనే స్థితిని దాటిపోతాడు. ప్రస్తుత ఆహారం మాని, ఆహారం పరమార్థ మేదో దాన్ని నెరవేర్చే ఏదో నిర్జీవ పదార్థాన్ని శాస్త్రజ్ఞాన సహాయంతో మాత్రలు చేసుకుని భుజిస్తాడు. తనకు పూడిగం చెయ్యడానికి యుగ యుగాల నించీ అణచివెట్టిన ఎడ్లనీ గుర్రాల్ని ఆదరించి వాటి మూపులమీద వెట్టిన దాస్య భారాన్ని తొలగించి స్వేచ్ఛగా వదిలివేస్తాడు. యంత్రం ఈ పరిణామానికి దోహదం చేస్తుంది. శాస్త్రజ్ఞానం సహకరిస్తుంది. ఈ విధంగా యంత్రశాస్త్ర జ్ఞానాల పాత్ర ఆనాడు కేవలం లోక కల్యాణం కోసమే అంకితం అవుతుంది.

ఇట్లాంటి విశ్వవిస్తృత వ్యవస్థ రూపొందేసరికి సమాజ చిత్రం విచిత్రంగా ఉంటుంది శీతాతపాల నుంచి రక్షించుకోడానికి ఇళ్లు ఉంటాయేగానీ, తనది అని దాచుకోవలసిన దేన్నయినా రక్షించుకోడానికి కాదు. అందుచేత తలుపులు, తాళాలు, కాంపౌండుగోడలు అప్పుడు ఉండవు. ఇవి ఇప్పుడు ఉండడం మన

స్వార్థానికి నిదర్శనమేగానీ మన సంస్కారానికి కాదు. మనవారి స్వార్థం ఎంతదోగదా! భూమిలో ప్రతి అంగుళం కొలిచి లెక్కవేసి స్వంతం చేసుకుంటున్నారు. దాన్ని జాగ్రత్తగా కొలపడానికి ఒక సర్వే డిపార్టుమెంటు పెట్టారు. ఉత్తరోత్తరా తప్పిలు రాకుండా ఉండగలందులకుగాను పత్రాలమీద వ్రాసి హక్కును శాశ్వతపరచడానికి రిజిస్ట్రేషను ఆఫీసులు పెట్టారు. దాన్ని రక్షించడానికి శాసనాలు తయారుచేశారు. ఆ శాసనాలు అమలు జరగడానికి కోర్టులు నెలకొల్పారు. వాటికి మద్దత్తుగా సైన్యాలు సిద్ధం చేశారు. ఆ స్వార్థాన్ని సుప్రతిష్ఠితం చెయ్యడానికి ఎంత తాపత్రయపడుతున్నారు!

కానీ ఆ దశలో ఇవేవీ ఉండవు. తన భార్యా పిల్లలే గాక, ఆవులు గేదెలు, కుక్కలు, కాకులు అన్నీ కలసి తన కుటుంబంగా భావిస్తాడు, ఆనాటి మానవుడు. అది, "యస్తుసర్వాణి భూతాని ఆత్మన్యేవానుపశ్యతి" అనే ఉపనిషద్వాక్యం అమలుజరుగుతున్న దశ. ఋషుల దశనుంచి అనిమిషుల దశకు వెళ్తారు.

అంటే సృష్టిచైతన్య రహితమైన నిర్జీవ పదార్థం అయి, తర్వాత, జీవపదార్థంగా రూపొంది చైతన్యవంతమై, ఆ చైతన్యం వృక్ష మత్స్య కూర్మవరా హాది పరిణామంలో క్రమాభివృద్ధి చెంది, మానవదశచేరి, సంస్కారమార్గంలో పురోగమించి, తపించి జపించి తననుతానే అర్థంచేసుకుని, "తత్త్వమసి" అనే మహావాక్యాన్ని అనుభవించి, తనలోతాను లీనమైపోతుంది. సృష్టిలో నుంచే మానవుడు వచ్చాడు. మళ్ళీ సృష్టిలోనే కలిసిపోతాడు. "పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే"

యావత్ ప్రపంచంలో కావ్యమీమాంస మొట్టమొదట ప్రారంభించింది ఈ దేశంలోనే. శతాబ్దాల పర్యంతం జరిగిన ఈ మీమాంసలో ఎందరో మేధా సంపన్నులు పాల్గొన్నారు. చవటలు కాదు. డజన్ల కొలదీ సిద్ధాంతాలు ప్రతిపాదించారు, ఖండించారు, స్థాపించారు. ఇట్లా అతి విస్తారమైన ఒక కావ్య శాస్త్ర వాఙ్మయం, ఈ దేశంలో, అతి ప్రాచీన కాలం నించీ ఇటీవలి వరకూ, అంటే మనదేశం బౌద్ధికంగా చచ్చిపోయే వరకూ, అంటే సుమారు 17, 18 శతాబ్దాలవరకూ, అభివృద్ధి చెందింది. ఈ శాస్త్ర వాఙ్మయం అంతా కేవలం హేతువాద సంహితమయినది. అంటే తర్కంమీద ఆధారపడిఉంటుంది. ఈనాటి ఫిజిక్సు, కెమిస్ట్రీ,

సైకాలజీ, ఫిజియాలజీ మొదలైనవన్నీ ఎట్లా పుట్టాయో, మన దేశపు సాహిత్య శాస్త్రం కూడా అట్లాగే పుట్టింది. ఈ దేశపు తర్కానికీ ఆధునిక పాశ్చాత్య తర్కానికీ తేడాలేదు. స్వల్పంగా మార్పులేవైనా ఉన్నా, ఉభయత్ర తరహా ఒకటే, తాత్పర్యం ఒకటే.వేదాల కాలంలో, ఉదాహరణకి, వృక్ష శాస్త్రం అంటూ ఒకటి పుట్టిందనుకోండి.అది ఒక వేళ కరెక్టయితే ఈ నాటికి అది శాస్త్రమేగదా. ఎట్లాకాకుండా పోతుంది? ఇప్పుడు న్యూక్లియర్ సైన్సు అని ఒకటి పుట్టింది.దాని ఫలితాలను ప్రత్యక్షంగా అందరమూ చూస్తున్నాము. లవందల యేళ్ళు గడిచింది. అంటే సుమారు క్రీ.శ. 2000 లో అది పాతకాలపు శాస్త్రం కనక దాన్ని రాసిన భాష పాతది కనక, రాసిన వాడికి వీలకో, క్రాపో ఏదో ఉండేది కనక అది శాస్త్రంగా ఉండడం మానేసి మూఢనమ్మకం అవుతుందా? నేను అనుకుంటాను, దాని శాస్త్ర ప్రతిపత్తికి దేశకాల భేదాల చేత ఏ భంగమూ కలగదని. బహుశ: కాలగతి చేత దానికి మరింత గౌరవం పెరగాలి బుద్ధి ఉన్నవాళ్ళ వర్గాల్లో.

Standing on the Acropolis in Greece, surveying the ruins, scattered like wounds around, the greatness of Greece spoke in Homeric tones. Taking in the view from there, of the historic city of Athens and later mingling with Greek friends in their own homes, I found Greece to be still pagan despite the co-existence of Christianity. The Greek mind could not be up-rooted from its Classical background by the ravages of history and time.

A poet has no religion, he is neither a muslim nor a hindu, nor a communist nor a socialist. He is not anybody at that level. He is just he –

Dawn is rising like a great flock of white doves.

In the temple of suffering I burn the incence of my body.

My life shall shed light to the world though I waste myself in the process.

మనిషి కో గొంతెలా కావాలో యుగాని కో కవి ఆలా కావాలి. ఈ కవి మళ్ళీ మళ్ళీ పుడుతుంటాడు; కొత్త రూపంతో కొత్త దుస్తులతో, కొత్తపాట

పాడుతూ. వాల్మీకి పాతవాడని ఎవడన్నా అంటే వాడ్ని ఏమనాలి? ఒకడు. "బోదిలైర్ ఏమిటండీ, ఎప్పటివాడు, ఇప్పటికే 200 ఏళ్ళు అవలా అతను పోయి, ఇంకా ఆయన్ని పట్టుకుని వేలాడితే ఎలాగండీ మనం 20 వ శతాబ్దంలో ఉన్నాంగదా, "అన్నాడు. పాపం, 200 ఏళ్ళకే పాతబడి పోయాడన్నమాట. ఎవడు, వాడికి తన వెధవ ఆర్గుమెంటులో సరిపోడో, వాడ్ని పాతకవి అనేస్తాడు. వీడేదో మహా కొత్తకవి అయినట్టు "ఓరిమిత్రా! నీ బుద్ధి బెత్తెడేరా," అన్నాను. నిన్ను కూడా రెండేళ్ళు దాటగానే పాతకవి అన్నట్టయితే, నీ గతేమిటి? ఇంతేనా, కవి అంటే కాదు వాడు Eternal, శాశ్వతం. పోతూ ఉంటాడు వస్తూ ఉంటాడు. ఆ వాల్మీకే కాళిదాసు, ఆ కాళిదాసే భవభూతి, వాడే మరొకడు. ఇట్లా ఇదొక Voice. Voice that ehoes through time ఆ Voice నీవు విను, తెలుసుకో. అది వేణువులో నించి వచ్చిందా వీణలో నించి వచ్చిందా అని కాదు నీవు చూడవలసింది. అది ఒక Voice. నీ యుగానికి అది గొంతు. అదీ కవిత్వం!

పూలు, ఆకులు, ఆకాశాలు-ఆకుపచ్చ, ఎరుపు, నీలిమ, పసుపు ఎటు చూచినా రంగులు...నెమిలి, కోకిల, బుల్బుల్, చిలుక, మైనా ఇంకా ఎన్నో పక్షులు, పేరులేని గాయకులు ఒలికే మధుర శబ్దాలు—దేవుడు మనిషిని రంగులతో మధుర శబ్దాలతో కప్పివేశాడు.

ఒకప్పుడు కవిత్వం చెప్పేవాడ్ని. అంపంగానే ఉండేది. మృదు మధుర శబ్దాలూ అందాలు చిందే భావాలూ చిలకా గోరింకల్లా కలిసి మెలిసి ఆడుకునేవి. కానీ ఆ ఆటలు పోయాయి-జీవిత అగ్నుల్లో దూకి జ్వలిత సువర్ణంలా బయట పడిన ఈ రోజు, కొన్ని జీవన సత్యాలు తటాల్న సాక్షాత్కరిస్తున్నాయి ఈనాడు శబ్దాలు జీవన సత్యపు ఉష్ణోగ్రత పుక్కిలించి ఉమ్మివేస్తున్నాయి. ఇప్పుడు కనివించే సత్యాలు మిలియన్ల జనులకు తెలీవని నాకు తెలుసు. చెప్పినా తెలుసుకోలేరని నాకు తెలుసు. అందుచేత నా గొంతు గాలిలో కలిసిపోతోంది. జీవిత తపశ్శిఖరారోహణలో మనిషి ఎప్పుడూ ఏకాకి. వాడి అవ్యక్త వాక్కే వాడికి శిలువ!

ఒకనాటి త్యాగాలు ఈనాడు కథలయ్యాయి. ఉత్తమ లక్ష్యాలమీద ఆభి

లాష అదుగంటింది. ఏదో తాత్కాలిక సంసార లాభాలకోసం దేవులాడడమే కనివిస్తూవుంది. పూర్వపు ఉద్వేగం, సంచలనం అంతా అణగారిపోయి నిస్త్రాణ పట్టుకున్నట్లుగా కునుకుతున్నాడు మానవమూర్తి. చుట్టూ అంధకారం తాండ విస్తూ ఉంది. ఈ నాడు మళ్ళీ రచయితే దారి చూపాలి. ఏ కాలంలోనైనా, ఏ దేశంలోనైనా, విజ్ఞానులే దారిచూపారు. ఆ మహోన్నత కర్తవ్యాన్ని రచయిత గుర్తించాలి దేశాన్నంతా ఉత్రూతలూ పే. ఉత్తమ లక్ష్యాలవైపు నడిపించే, మహా మహిమాన్వితమైన రచనలు రావాలి మృదుమధుర కవితా రవళి పూరించే మురళీధరుడు కాదు కావలసిందీనాడు, సముద్దండ కవితా గాండీవి-కావాలి. వస్తాడని ఆశిద్దాం.

అర్థమూ, అధికారమూ పరమార్థాలుగా పరిగణించి, అంతకంటే మనం సాధించవలసినవి లేవనుకుంటూ వాటికోసమే ఆత్రులుజాస్తూ, అవి లభించగానే పరమార్థం ఫలించినట్లుగా భావిస్తూ, ఒక సంకుచిత మార్గంలో పోతున్నాము. అర్థం ఏమిటి అధికారం ఏమిటి? ఎట్లా అవి మానవ సమాజంలో ఉద్భవించాయి? అవి ఉత్కృష్టమయినవా? నికృష్టమయినవా? మనం ప్రాకులాడగదిన అర్హత వాటికున్నదా? అవి మన అభ్యుదయానికి అంతరాయాలు కావా అని ఎవ్వరూ సవిమర్శగా ఆలోచించరు. జీవితాలు వ్యర్థం చేసుకుంటారు. ఈ హ్రస్వ దృష్టిని తొలగద్రోసుకుంటేనే వారికి సత్యాన్ని చూచే అవకాశం ఏనాటికైనా లభిస్తుంది.

ఈ కొండ లేమిటి, నదులేమిటి, నక్షత్రాలేమిటి, ఈ చరాచర సృష్టి అంతా ఏమిటి. మనమేమిటి, అనే విచారం లేక కనువించే మేడలు, మిద్దెలూ. అసెంబ్లీలూ. అధికారాలూ, దర్పాలూ. డాంబికాలు, అంతవరకే చూస్తూ జీవించే జీవితం క్షుద్రమయింది. అందులో ప్రశంసించతగినదేమీ లేదు. అట్లాంటి వాడు మానవుడనే బిరుదొకటి తగిలించుకుని తిరగటంలో అర్థంలేదు. వారికి యిండ్లు కాదు, కోష్టాలు నముచితస్థానాలు. పంచభక్ష్యాలు కాదు, పచ్చిగడ్డి సముచితా హారం. అట్లాంటివారిని జీవన భృతికోసం ఆశ్రయించవలసి వచ్చిందని విచారిస్తుంటాను.

అధికారరోగ పూరిత బధిరాంధక శవాలూ. ధనైక లోభులూ, అసూయా, ద్వేషమూ, మొదలైన దుష్టజాధ్య పీడితులూ యిత్యాది నికృష్ట జాతులకు ఆకాశ

పతనం అసమాన ఔషధంగా పనిచేస్తుంది నక్షత్రావలోకనం, నవజీవనాన్ని ప్రసాదిస్తుంది. ఉదయం నుంచీ సాయంకాలం వరకూ, ప్రాపంచిక కోలాహలంలో బురద పూసుకుని యింటికి వచ్చి నిర్మలాకాశం క్రింద పడుకుని పాలబాటలో కాస్సేపు పచారుచేస్తే, ఆకాశగ్రంథాన్ని కాస్సేపు అధ్యయనం చేస్తే, బయట పూసుకు వచ్చిన జంబాలపటలం వదలిపోయి నిర్మల మనస్కుడవుతాడు; ఈ అనంత విశ్వంలో తన స్థానాన్ని గుర్తించడంతో, ఏది అల్పం ఏది అనల్పం, ఏది సత్యం ఏది అసత్యం, ఏది తుచ్ఛం ఏది స్వచ్ఛం అనే సత్యదృష్టి అవతరిస్తుంది. జీవితంలో దేనికి విలువనివ్వాలి అనే విచక్షణా, దేన్ని ప్రతిఘటించాలి అనే ధైర్యమూ ఆవిర్భవిస్తాయి ఇట్లా విశ్వ సూత్రాలను విదితం చేసుకోవడంతో మన దృక్పథమూ, మన జీవితమూ, మన సర్వస్వమూ మారిపోయి, దేశమూ, జాతి అనే క్షుద్రబంధాల నుంచీ భూగోళం సూర్యగోళం యిత్యాది విశ్వబంధాల నుంచీ బయట పడడమే కాకుండా మనం ఇంద్రియ పరిమితమై బాధా బంధుర మైన శారీరక పంజరం నుంచే ఒకానొక ఆత్మ విముక్తి లాంటి అనుభవాన్ని పొందుతాము.

India in the Ancient World

Eversince the dawn of history, man always tended to struggle, aspire, dream, and soar to higher realms of thought and action. He did not remain static, as down-to-earth being, confined to his physical needs only. We find man slowly but steadily making his way towards intellectual ways of life, passing through a long process of culture and civilisation. All these struggles and dreams of man are reflected in literature, which is the flower of human Society.

The literature of a country is the indicator of its status among the peoples of the world, and certainly not her official beurocracy or her armies and ammunition.

Looking at the history of several countries in the past, we find that the range and diversity of thought and literary production is more in India than elsewhere. Comparing the body of literature of Ancient India with her counterparts in Sumeria, Babylonia, Egypt and China, whom the Western Historians were considering

until recently as the credles of civilisation, One can see, in their literature there are no works comparable to The Upanishads, The Darshanas, Brahma Sutras, Tantras and Puranas. DARSHANAS are based on highly developed scientific conceptions and logic, which compare favourably with their modern counterparts; (in certain instances they even excel) for example logic, Gautam's theory of Atoms and the theory of Vedanta. Coming to language and poetic literature we do not find any works comparable to the Sciences like ALANKAR SHASTRA, CHANDAS, and GRAMMAR in the literatures of either Egypt, Sumeria, Babylonia or Greece. The body of knowledge that the Greeks developed later, alone deserves our attention. However even this will show, on careful scrutiny, a loose structure, and does not indicate a high standard of systematization and classification of knowledge.

At the time when the pioneers of history started extending their frontiers of work towards the East, they first met with the material of the ancient lands of Sumer, Babylonia and Egypt, as they were nearer in distance and with the peripheral material that their hands could reach in India, they drew a certain picture of the Ancient World, placing India as the Junior partner of Oriental Civilisation. It must be realised that the early efforts at the assessment of India's contribution did not take into account, the internal evidence of Ancient Scriptures, traditions, customs, practices, folklore, legends etc., of this counrry. Indian history was a haphazard inference of early indologists who were not perfected in techniques of history-writing. History, truely speaking, is never the work of any single person, specialised in one direction. A historian usually is not a scholar in any one or several branches of knowledge. He builds his edifice on other's knowledge; but history-writing involves a special technique, which calls for a wide perspective, a powerful vision, and a creative and imaginative mind, to conceive and project the story of the grand enterprise of human life on this earth through times from hoary past. But the role of a scholar in writing history and particularly of the scholar of language, literature and religion, is of considerable significance. Archeology also has made remarkable contribution to the accuracy of historoical theories and inferences. So much so, as work progresses in the field of history, techniques

should be evolved to collect the talent and work of the pure historian, the scholar, and the archeologist. Yet another point for consideration in this context is, that normally, the history of any country cannot be visualised and evaluated with any appreciable degree of perfection by an outsider. Hence a world history should necessarily be a combined effort of the Intellectuals of different countries of the world, to be anywhere near the picture of truth. This is abundantly proved by a study of History Books like the one of Will Durant, which shows a high intellectual calibre of work, but bristles with half-truths, and untruths.

In the early days when history of the ancient world was first written, East remained vastly unexplored, and later due to subsequent archeological excavations new material started coming to right in the East which compelled the historians to revise their theories and reconstruct the pictures of history. The process of revision and revaluation still continues; for instance, the excavations of Mohenjo-daro and Harappa have forced such a revision in the recent years. But strangely enough a fallacy still continues that the ancient civilisation of Harappa and Mohonjo-daro is contemporaneous, if not junior, to that of Ancient Sumeria and Egypt, all of which are supposed to precede the period of Aryan Influx into the Indo-Gangetic Valley and therefore the civilisation and culture, represented by the Vedas and Puranas, is a junior product, only to be consigned to a later date, around 1500 B C.

This is because two Western Historians still hold on to the theory of the so-called Aryan Race coming into India from outside bringing with them Vedas and fire. In this context two vital questions arise:- one is whether the Mohenjo-daro and Harappa civilization, which revealed advanced civic life agricultural system, fashionable social life and consequently indicated a highly developed society and way of life, cannot be connected to the culture represented by the Vedas and Puranas, and whether it should be classified or not as inferior to the later. On the face of it, would it not be absurd to consider that a highly developed society like the one evidenced in Mohenjo-daro and Harappa excavations, can be dertitute of such a knowledge and culture, and then to identify it with an inferior race of people called Dravidians who are only supposed to be waiting to be

conquered and civilised by the chosen race of the superior people called the Aryans. The very first objection to this is that no where in the entire gamut of ancient India literature the word 'Aryan' is used to cannote a Race. It is only the ill - conceived imagination of the Western Historian.

Valmiki uses the word 'Aryan' to mean gentle breeding or to indicate one coming from cultured stock, e g, "Bhraathruthva marya Bhaavascha Dharmaschaanena Rakshithah" (Kishkindha 24 – 12 Southern recension). It was applied later on to mean a 'noble person' or a person of a respectable status. In the Sanskrit drama of Kalidasa, Shakuntala calls her husband 'Arya Putra' meaning, the son of a noble and cultured person or it must mean a person coming from a cultured stock. The word Arya therefore naturally denotes a respected person. This survives to this day. In Andhra among the educated sections, Arya or Mahasaya is used in letter-writing to address the other person. It is only in this sense that when the word occurs in the phrase 'Aryaavartha', it means again the land of the noble and cultured people. If this phrase were to mean the land of a distinct race of people known as Aryans then what interpretation should be given to an equally important phrase 'Bramhaavaarta' which is also alternatively used. Could it mean that this is the land of Bramhas? Or a race of people called Bramhas? This is only to point out that the theory of the Aryan race as the civilisers of Indo-Gangetic Valley is utterly untenable. In this way any number of absurdities can be exposed. It may be noted here that the culture and civilisation discovered in Mohenjo-daro and Harappa was not limited to Sind and Baluchistan; subsequent excavations at Lothal, Rangpur and other places in the Central and Southern parts of India have revealed traces of exactly similar civilisation thereby leading to the inferennce that what is called the Mohenjo-daro and Harappa civilisation extended over large areas of Indla.

Now if the invasion of the so-called Aryan race were to be true, could it be possible to prove that they came in such large numbers to influence the people of a whole sub-continet. And then whether the theory of Aryans being the more civilised than the indeginous people of India is not contradictory to the well accepted theory that the ill provided and uncivilized tribes of the ancient world were nomadic and that such tribes invaded upon

the settled peoples who developed civilisations on the river-sides. According to the later theory, if the Aryans came from outside India as invaders, it is more reasonable to think that they came in smaller numbers, only to be assimilated and absorbed by the peoples of the already existing highly developed civilisation and culture of Mohenjo-daro India.

Against the background of this discussion, it logically follows that ancient Vedic Literature can be connected to the indeginous population of India of Mohenjo-daro Harappa period rather than to the so called Aryan invaders.

The only possible argument against this hypothesis could be, the possible dissimiliarity between the language of early Vedas and the language of Mohenjo-daro. At the moment, there is no evidence worth the name, to rule out the possibility of connecting the early Vedic Literature with the Mohenjo daro language. All attempts at deciphering the language of Mohenjo-daro yeilded no appreciable result. On various grounds it can be mentioned that the early Vedas, must have had a lot to do with the lost world of Mohenjo-daro. For example, the lands and rivers, the stories and episodes of ancient personalities mentioned in the Vedas, point to the origin of Vedas as India. It is felt in this context, that the internal material of Vedas has not been fully expolited. And the reference of Mahabharata, to the loss of Vedas in an ocean stolen by a demon and later on recovered, is a valuable piece of evidence, indicating that certain early portions of Vedas must have been lost in a deluge; and just as the earliest part of Vedas now available, are composed in a language which is rather remotely connected to, and widely varies from the language of the Vedas of the subsequent periods, the language of the lost portions of Vedas can probably be different from the language of the earliest part of the available Vedas and that such language of the lost Vedic portions could be the same as the language represented by the script of Mohenjo-daro seals, or may be one of a group of languages, or dialects spoken by the Harappa and Mohenjo-daro people. It is also possible, that the language of the Mohenjo-daro seals and the language of the Vedas, can be different and yet both the languages or dialects may belong to the same people, of the same period, just as during any given period of time the language of literature or higher thought, is not the same as the language of

coins, inscriptions, seals or common parlance. Therefore, if the language of Mohenjo-daro seals does not tally exactly with the language of Vedas, even so it cannot be ground enough to conclude that Videc Literature has no links with the Mohenjo-daro. Thus it must be realised that the dates fixed, and the theories advanced by the previous historians are not immutable. Indian civilisation does not begin with the Aryan Invasion, nor does the Indian history begin with Alexander's invasion.

(it is worthwhile noting here that sir Rawlinson, the great Research Scholar who did most valuable work hundred years ago in deciphering the language of the cuneiform Script of the Sumerian civilization, came to the conclusion that the language revealed by the script was closely akin to the Vedic Samskrit and only a knowledge of vedic samskrit and zend gave him clues in unravelling the cuneiform script. See Relevant Passage of Sir Rowlinson quoted elsewhere in this diary).

సాహిత్యంలో చక్కటి లక్ష్యలక్షణజ్ఞానమున్న నాగరకుడు ఏది కవిత్వం ఏది కవిత్వంకాదు అనేది చప్పన పోల్చుకుంటాడు, గాడిదలా గుడ్లప్పజెప్పి వింటూ కూర్చోడు. ఒకాయన తన పద్యం చదువుతున్నాడు సీసాతోతాగు గిన్నెలతో తాగు ఈ కన్నులతోతాగు అని ఒకవాక్యం వచ్చింది. కరతాళధ్వనులుమోగాయి. కానీ ఇందులో ఏం కవిత్వముంది అన్నాను. అది ఎంత చచ్చురకపు వాక్యం అంటే ఆ ఊపులో ఇంకాముందుకు పోతే "గంగాళాలతో తాగు" అనేమాట కూడా రావచ్చు. అది వట్టి వచనపు statement. కన్నులతో తాగు అన్నప్పుడు స్పర్శ కొంచెం ఉంది. కానీ సీసా ఇచ్చే ఈ మధుర సందేశం తాగు అని ఉంటే అక్కడే వెంటనే కవిత్వం అయి ఉండేది-

Visit to Hampi

"It is a dream in stone." said Indira when we reached the Hampiruins that evening, scanning around thoughtfully the terrain strewn all over with huge bare rocks; in the distance a faint line of hillocks running along the horizon; andbefore us boulders of huge stones balancing the Temple structures. "A magnificient dream at that". I added. We had walked a few miles from the car which failed on the way, as we drove into Hampi.

Tungabhadra here, at the heart of Hampi broke into canals and flowed like arteries through the town, through the fields into the forests which were ever green. In the canals the river jingled amidst the silent voices of ancient stores that had watched history pass this way for centuries. Amidst the hilly tracks were silent eyes of stone all watchful, for time had here gathered in its sweep, kings, queens, princes, palaces, empires, battles, priests, poets and bards. All, all, had gone this way. A small bird was sitting on the top of a rock in grim meditation, his eyes penetrating into the distant horizon. Thls bird symbolised the life of bye-gone times hovering over the glorious ruins of man.

We Stood there amidst the ruins of history while the evening shadows came creeping around us out of the collapsed palaces, crumbled temples, broken pillars and platforms, forgotten streets and courtyards where life once buzzed with human voices and people, with the hectic imperial activity. I was struck with the profound stillness of the scene today- the scene which was once a metropolis.

We walked around the queen's bath, and the magnificent high platform studded on all sides with carved stone panels of beautiful sculpture; from here the monarch spoke to his subjects on the eve of victory celebrations after his return from the Kalinga Conquest.

From there, we moved on to the renowned Bhuvanavijayam hall where Krishnadevaraya held his darbar, as it were in the thin air Krishnadeva Raya's poems moved in circles. The voice of his vision was everywhere. Now we were in the Lotus Mahal as if the lotuses of time were still blooming here, blooming until generation after generation rose and fell before the mighty Rudra of time. And finally we passed into the premises of what is perhaps wrongly called the Elephant stables. Here I was caught all of a sudden in a whirlpool of feeling, as my eyes went around the extensive open museum, over numerous stone carvings of what are called Naginis and Sati-stones. It is to be naturally inferred by their apperance that these stones are related to the sad events of a husband's death in battle, not by disease or old age. This was borne out by the other name 'hero stones'. My heart went numb to find these stones in such large numbers; actually they were in thousands all over Hampi, together with the numerous

idols of Naginis which meant something very significant in the history of the times. Their very sight plunges an imaginative mind into intense feelings of pathos and anguish. Particularly the stones on which the women is shown as holding the hand of a little boy (in a standing posture) with her left hand and with her right hand she is waving to her distant husband. It is most touching this farewell scene of a family carved in stones, strewn over the arid land of memories.

Looking at them, deep remorse filled my heart. The Imperial ruins, the thoughts of their historicity. Was this not also an inheritance of man? My eagerness to acquire first hand knowledge by sensory satisfaction of touch and feeling of all these, which was upper most in my mind till then, disappeared suddenly and I stood absorbed within myself. What kind of times were those? What must be the number of men that died fighting in the battle-fields? When tidings of victory must have come home and not the man, what sobs and sighs must have rent the hearts of their kith and kin, their women and children, what cries and wailings must have rocked the towns and villages. What were those days like? The pages of history are filled only with glittering reports about the Kings and Queens, thrones and palaces, pomp and poetry. How was this possible while rivers of blood and tears flowed on the one side. What poetry could they write and what pleasure could they derive from life hemmed around by death, battle and invasion ? They must be as brave as the Japanese who live on the slopes of volcanos which are ready to erupt any moment. This is one reason why the poetry of those times was singularly lacking in originality. It lacked the freshness and vigour of an adventurous mind. Man's mind in those days crushed between feelings of constant anxiety, unhappiness and grief consequently lived in a certain lack of self-confidance, essential for brilliant self expression. The mind of those times in literature and arts began to seek superficial satisfaction and indulged in translations, commentaries and pedantic scholarship. Emphasis shifted from thought to the word, with the result that all the excellence of literature of that period was confined to the word only, preponderently showing bankruptcy of thought. Literature was like a game of chess or

like sorting out a crossword puzzle. It is an erroneous idea to think that great poetry is born out of great grief.

In my mind raced the life of Valmiki who witnessed the grievous incident of a hunter killing one of the birds and the poet in the man got involved in the pain of the bird. Poet's involvement arises out of a subjective pain or grief. it is the characteristic of a creative artistit. Everything he writes about does not happen to him. Then I thought how the works of Mahabharat and Ramayan describe that their authors went into profound medltation and when they attained mental equilibrium and peacefull poise, they were able to see the poems like the Vedic Rishis. Therefore those works are today ever-lasting monuments of man's creative genius. They are evidences that man can become a seer.

Russians are the makers of the Novel in the modern literature and curiously enough the Russian Novel from Tolstoy to Boris. Pasternak consistently preserved its characterics, out of which the choice of a wide canvas of background, perhaps of giant size, is the most remarkable one. Russian Novel as a matter of fact, thrives on its enormity: however, when scanning with a careful eye, it impresses us with the imposing power of the background in which the relevence of the plot becomes inseparable from the background itself. The genius of each country or language thrives best in only one of the various branches of literature-like Novel in Russia, plays in England and poetry in Franee and so on and so forth, though France seems to have diffused intellectualism in all branches of its literature. However the best of the poetry is only behind the poetry of many eastern countries,—middle east, far east and India. Perhaps poetry is an eastern characteristic just as criticism is a western characteristic. We find the clue in Upanishads which are apparently the products of critical accumen of the human intellect but containing beautiful passages of great poetic calibre.

'నదీం పుష్పోడువవహాం'అని ఒక వాక్యశకలం.ఇది మన కళ్ళకు తెచ్చే దృశ్యంలో సారభూతమైన ఆత్మ-ప్రవహించే అందం; సౌందర్య లహరి. అదే సృష్టిలో ఎడతెగకుండా ప్రవహించే జీవనది. ఆ దృశ్యంలో ఇదే దర్శించాడు మహర్షి

వాల్మీకి. —ఇది చదివినప్పుడు నాకు బోదిలేర్ వాక్యాలు గుర్తుకొస్తాయి, "The flowing streams even are as though asleep. The universal ecstacy of created things does not express itself in any sound" వాల్మీకి వాక్య శకలానికి అర్థం పూలపడవలు మోసే నది అని. ఈ చిన్నమాట లోతుల్ని ఆవిష్కరించడానికి ఒక మాటల సమూహం తెచ్చుకోవాలి "గట్టుమీది చెట్లు రాల్చినపూలు పడవల్లా తమ ప్రవాహాల్లో తేలిపోతున్న నదులు," అని చెపితేగానీ కవి ఉద్దేశించిన మొత్తం చిత్రం ఆవిష్కృతం కాదు. కానీ ఈ చిత్రాన్ని ఆవిష్కరించిన మాటల గుంపంతా కవిత్వంకాదు. దృశ్యానికి జీవం ఇచ్చే ప్రవాహిమ ఏదయితే ఉందో దాన్ని పట్టిఇచ్చే, "గ్రథన కౌశలం"తో బంధింప బడిన నాలుగు మాటలు కవిత్వం అవుతాయి. పూల పడవలు అన్నప్పుడు కవిత్వపు శీర్షోదయం అయింది; మోసేనదులు అన్నప్పుడు గుండెకాయతోసహా మొండెమూ ఉద్భవించింది. పూలు వడవలు నదులు అన్న వస్తువుల్లోగానీ వాటిని చెప్పేశబ్దాల్లోగానీ కవిత్వంలేదు. ఆ శబ్దాలతో కవి ఒక సృష్టిచేస్తాడు. ఆ సృష్టే కవిత్వం. Graham Hough అనే ప్రసిద్ధ సాహిత్య శాస్త్రవేత్త అన్నాడు.'

"There is no reality for man untill he has created it in symbolic form. Art is one of the systems of symbolic forms."

శబ్దాలూ అర్థాలూ వట్టిమాటలు, కవిత్వంకావు. కవిత్వానికి కవిసృష్టి కావాలి, ఆ సృష్టి లేని శబ్దార్థాలు కవిత్వంకావు అన్నట్లయితే - ఏమిటాసృష్టి? ఆ సృష్టి స్వరూప స్వభావాలేమిటి? అని ప్రశ్నవస్తుంది.

ఈ దేశంలో సామాన్యభాష నించి మొట్టమొదట కవిత్వభాష విడదీశాడు భామహుడు తన "వక్రోక్తి"చేత; "సైషా సర్వైవ వక్రోక్తిః అనయార్థో విభావ్యతే." అన్నాడు. "వక్రాభిధేయ శబ్దోక్తిః ఇషావాచాం అలంకృతిః" అన్నాడు మరోచోట మహానుభావుడు. నిజంగా భామహుడిదే వక్రోక్తిమతం, కుంతకుడిది కాదు. కుంతకుడు భామహుడి వక్రోక్తికి భాష్యకారుడు మాత్రమే. దాని రూపాంతరమే జగన్నాధుడి "చమత్కారం."

మామూలు మనుషులు మాట్లాడేభాషకూ కవిభాషకూ ఏ తేడా లేదనుకోండి. వీడ్నే కవి అని ఎందుకనుకోవాలి? ఈ ప్రశ్న వస్తుందా రాదా? రావాలా అక్కర్లేదా? ఏం మాట్లాడవేం—నిజంగా ఆ రెండు భాషలకూ చాలాతేడా ఉంది. కవి భాష విచిత్ర శబ్దార్థ సంవిధానంతో కూడి ఉంటుంది. దీన్నే వాల్మీకి బాలకాండలో "విచిత్రార్థపదం....." అన్నాడు. (4 స-27ఏ శ్లో) ఈ వైచిత్రి లేని.

మాటలు అంటే మామూలు శబ్దార్థాలు చస్తే కవిత్వం కావు-ఒక్క దౌర్భాగ్యపు తెలుగుదేశంలోనే కాగలవు.

మరి ఏమిటీ వైచిత్రిః ఈ చమత్కారంః సాహిత్య శాస్త్రంలో చరమవాక్యం చెప్పిన జగన్నాథపండితు తన సాహిత్య శాస్త్రగంథంలో అన్నాడు, "పుత్రస్తే జాతః ధనం తే దాస్యామి ఇతి వాక్యార్థ ధీజన్యస్య ఆహ్లాదస్య న లోకోత్తరత్వం. అతః న తస్మిన్ వాక్యే కావ్యత్వ ప్రసక్తిః;" అంటే—నీకు కొడుకు పుట్టాడు, నీకు ధబ్బిస్తున్నాను అనే వాక్యాలు ఆహ్లాదం కలిగించేవే అయినా అది లోకోత్త రాహ్లాదం కాదు కనుక వాటిలో కవిత్వంలేదు అని తాత్పర్యం. అమెరికన్ కవి, సాహిత్య శాస్త్రకర్త, హార్వర్డ్ ప్రొఫెసర్ ఆర్చిబాల్డ్ మెక్లీష్ అదే అంటున్నాడు, "Words–in–the Poem...They seem to have, what I can only call, more weight than the same words have, when we run across them in ordinary conversation or on the page of a news paper..,"

జగన్నాథుడికి పూర్వం కుంతకుడు కవిత్వాన్ని, "శబ్దార్థౌ సహితౌ వక్రకవి వ్యాపార శాలిని" అన్నాడు తన 'వక్రోక్తి జీవితం'లో. అందరూ మాట్లాడే మాట సామాన్యోక్తి, కవి మాట వక్రోక్తి. అందుచేతనే ఆయన "మహాకవి ప్రబంధానాం సర్వేషాం అస్తి వక్రతా," అన్నాడు. ఈ వక్రత ఏమిటిః "ప్రసిద్ధాభిధాన వ్యతి రేకిణీ విచిత్రైవాభిధా" అని ఆయన వివరించాడు. లోకం ప్రసిద్ధంగా వాడు కునే అవే మాటల్ని ఒక విథమైన వైచిత్రితో అల్లి చెప్పడం వక్రోక్తి. ఈ అల్లిక తర్వాత అవే మాటలు సామాన్య వ్యవహార పద్ధతికి విరుద్ధంగా ప్రవర్తిస్తాయి. ఇదే వైచిత్రి ఇదే చమత్కారం. ఇదే జగన్నాథుడు 700 ఏళ్ళ తర్వాత అతీవ తార్కిక ధాటితో "చమత్కార జనక భావనా విషయార్థ ప్రతిపాదక శబ్దత్వ... మేవ....కావ్యత్వం," అన్నాడు. అంటే ఏ శబ్దం దాని అర్థాన్ని మనచేత మాటి మాటికీ ఆలోచింపజేసి అట్టి ఆలోచనా పోసఃః పున్యం చేత ఒక చమత్కారాన్ని ఉత్పన్నం చేస్తుందో, అట్టి ఏ చమత్కారం ద్వారా లోకోత్తరాహ్లాదం కలుగుతుందో ఆ శబ్దమేకావ్యం. ఈ చమత్కారమే ఆ వైచిత్రి. దీన్నిగురించే అంటాడు మెక్లీషు, "Words as sounds, are malleable and may be made to multiply their meanings by the management of their shapes and movements in the ear." "విశిష్టా పదరచనా రీతిః" అన్నప్పుడు వామనుడి తాత్పర్యం కూడా ఇదే. కుంతకుడు ప్రతిపాదించిన వైచిత్రి గానీ, జగన్నా థుడు చెప్పిన చమత్కారం గానీ, మెక్లీష్‌చెప్పిన management of shapes and movements గానీ, వామనుడి విశిష్ట పదరచన గానీ వట్టి మాటల్లో లేవు

గనక అవి కవిత్వం కాదు. ఈ సంగతే తెలుగు దేశంలో కవిత్వం రాసేవాళ్ళూ కవిత్వం చదివే వాళ్ళూ ముఖ్యంగా అర్థం చేసుకోవాలి. వాళ్ళు మొట్టమొదట వేసుకోవలసిన ప్రశ్న-ఈ వాక్యంలో ఏదన్నా ఒక వైచిత్రి అంటే చమత్కారం ఉందా, లేదా? రెండవ ప్రశ్న-ఈ వాక్యం అందరూ మాట్లాడే మామూలు వాక్యాల్లాగే ఉందా, లేక విభిన్నంగా ఉందా? ఈ వాక్యంలో చమత్కారం లేదు వైలక్షణ్యం లేదు అని సమాధానం వస్తే, కవి అయితే ఆ వాక్యం చింపెయ్యాలి; పాఠకుడయితే ఆ వాక్యం చెత్త బుట్టలో వెయ్యాలి. ఈ సూత్రం పాటిస్తే తెలుగు కవిత్వంలో ఎన్ని పుస్తకాలు మిగులుతాయి, ఈ చింపివేతకు చెత్త బుట్టకూ మధ్య!! మొత్తంమీద తెలుగు దేశపు పరిశుభ్రత, ఆరోగ్యము పెరుగుతుంది అప్పుడు ఆ స్వర్ణయుగంలో.

వట్టి శబ్దార్థాలు కవిత్వం కావు కనకనే కవిత్వం రాయడానికిగానీ కవిత్వం ఆస్వాదించడానికిగానీ కేవల శబ్దార్థ జ్ఞానం చాలదు. "అపర్ణాం పార్వతీం ఏకాం ఓషధిం మృగయామహే, శూలీ హాలా హలం పీత్వా యయా మృత్యుం జయోఽభవత్." వట్టి శబ్దార్థాలకు అర్థం—ఆకులు లేనటువంటి, కొండజాతి దయిన, ఒక ఓషధి గురించి వెతుకుతున్నాము; ఏ ఓషధీ అంటే-హాలాహలం తాగి శివుడు ఏ ఓషధిని సేవించి మృత్యుంజయు డయ్యాడో ఆ ఓషధి కోసం: ఇంతే దాని వాచ్యార్థం. ఇందులో ఏ విశేషమూలేదు. పైగా కొన్ని వైపరీత్యాలు అడ్డు వస్తాయి. శివుడు కొండ మూలిక తినడమేమిటి, ఆ వెధవ మూలిక చేత అమరుడు కావడమేమిటి? కొండమూలిక అమరత్వాన్ని ఎలా ఇస్తుంది?-కానీ ఇక్కడ చమత్కారం-అపర్ణాం అంటే ఆకులు లేనిదే కాకుండా జగన్మాత దుగ్గకు పేరు; పార్వతీ అంటే కూడా పర్వత ప్రాంతపు మూలికే కాక పార్వతి అని కూడా; ఆమె ఓషధి ఎట్లా? సంసార వ్యాధి బాధితులకు ఔషధమే. మరి ఈ ఔషధం కేవలం మానవ మాత్రులకు మాత్రమే ఉపయోగించేది కాదు. దేవతలకు కూడా ఉపయోగిస్తుంది, వాళ్ళ తాత ముత్తాతలక్కూడా పని చేస్తుంది. సర్వ దేవతలకు సర్వలోకాలకు ప్రభువైన పరమేశ్వరుడు కూడా హాలాహలం తాగి జీవన్మరణ సమస్యలో చిక్కుకున్న తరుణంలో ఈ ఔషధం ఆయన్ని మృత్యువు నించి బయట పడెయ్యడమే గాక మృత్యుంజయుడ్ని చేసింది అంటే అమరుడ్ని చేసింది, ఆదిమధ్యాంతరహితుడ్ని చేసింది. శాశ్వతుడ్ని చేసింది. ఇదీ ఆ మూలిక మహత్తు. కనకనే దానికోసం నేను ఈ కొండల్లో గుట్టల్లో ఎండనక

వానినక వెతుకుతూ ఉన్నా, అంటున్నాడు శ్లోకకర్త, ఇదే సౌందర్య లహరి మొదటి వాక్యానికి తాత్పర్యం: "శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభ వితుం, న చే దేవం దేవో నఖలు కుశలః స్పందితు మపి..."-శివుడు శక్తి యుక్తుడైనప్పుడే సృష్టి కర్త అవగలుగుతున్నాడు: ఆ దేవుడే ఎప్పుడు శక్తి విరహితుడవుతాడో అప్పుడు కదల్లేడు మెదల్లేడు, అని దీని ఆర్థం. ఇదే చమ త్కారంతో చెప్పిన మొదటి అపర్ణాం శ్లోకం. ఇంత అర్థముందన్నమాట అపర్ణాం శ్లోకంలో; ఆ శ్లోకంలోని శబ్దార్థాలను ఇంతదూరం మననం చెయ్యాలి. చేస్తే గోచరిస్తుంది.అందులో శ్లోకకర్త చేసిన చమత్కారం. అప్పుడు ఆ చమత్కారం ద్వారా మనకు ఆహ్లాదం కలుగుతుంది. కనక అట్టి ఆహ్లాద హేతువైన చమ త్కారం కావాలి, శబ్దార్థాలు కవిత్వం కావడానికి.

వెనకటి శ్లోకంలో శబ్దార్థాలన్నీ సులువైనవే. కానీ ఒక చమత్కారాన్ని ప్రతి పాదించడానికి సమర్థతఉన్నవి గనక అవి కవిత్వానికిమూలమైనాయి, లేకపోతే ఆయ్యేవికావు. కనక శబ్దార్థాలకు అతీతమైన చమత్కారాన్ని ఆర్థం చేసుకునే నిపుణత సంపాదించుకోవాలి కవితా స్వాదనకు. వట్టి శబ్దార్థజ్ఞానమాత్ర పాండి త్యం చాలదు. దీన్నే మెక్లీష్అంటాడు."A Poem should not mean but be" దీనికి Graham వివరణ 'This implies that the referential content of a poem is only a small part of its totality". Referential content అంటే వాచ్యార్థం దీన్నే భారతీయ ఆలంకారికా చార్యుడు ఆనందవర్ధనుడు ఇట్లా అన్నాడు,"శబ్దార్థశాసనజ్ఞాన మాత్రేణైవ న వేద్యతే వేద్యతే న తు కావ్యార్థ తత్త్వ జ్ఞైరేవ కేవలం". అంటే కావ్యార్థ తత్త్వం కేవల శబ్దార్థ జ్ఞానానికి లొంగేది కాదన్నమాట. ఆనంద వర్ధనుడికి వృత్తి రానిన అభినవగుప్తుడు ఈ విధంగా వివరించాడు,"వ్యంగ్య వ్యంజకాభ్యామేవ సుప్రయుక్తాభ్యాం మహా కవిత్వ లాభో మహా కవీనాం; నవాచ్య వాచక రచనా మాత్రేణ." సుప్రయుక్తాభ్యాం అన్న మాటచేత చమత్కార ప్రయోగం కావాలని సూచన అవుతూ ఉంది.

మొత్తంమీద పిండితార్థం శబ్దప్రయోగ కౌశలం చమత్కార సాధనకు కీలక స్థానంలో ఉందన్నమాట. కనక శబ్దమే అంతటికీ మూలాధారం. జగన్నాథుడు అందుచేతనే "రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం" అన్నాడు "శబ్దార్థ యుగళం న కావ్య శబ్దవాచ్యం...శబ్ద విశేషస్య ఏవ కావ్యపదార్థత్వం", అని గొప్పతర్కంతో నిరూపించాడు. ఇదే మాటను Graham Hough, "The

medium of literature is Verbal. Literature is made of Words," అని చెప్పాడు. ఇంతెందుకు ఆధునిక కవితా మార్గానికి మహా ప్రవక్త ప్రఖ్యాత ఫ్రెంచికవి స్టిఫెన్ మల్లార్మే అన్నమాటలు చూడండి. "Poetry is not made with ideas; it is made with things or words that Signify things". దానికి ఆయనే చేసిన వివరణ, "Poetry is not made with words — as-expression-of-ideas, but words themselves."

కవిత్వం ఎప్పుడు శబ్దవిశేషం అనబడిందో అప్పుడు కవికి శబ్ద శక్తిని గురించి బాగా తెలుసుకోవలసిన భారంనెత్తిసపడింది. ఇక్కడే తన Symbolism లో Graham అంటాడు," "Literature exploits other properties of words besides their referential ones: e. g. their capability of being organized into rythmical groups, their auditory and muscular suggestions, their fortuitous kinships with other words. Latent and undeveloped in ordinary language, these qualities become decisive in literature". ఈ విషయాన్నే చమత్కార భాషలో Ted Hughes అనే సాహిత్యశాస్త్రి తన "Poetry in the making" అనే గ్రంథంలో ఇట్లా చెప్పాడు, "So it is with most words. They belong to several of the Senses at once; as if each one had eyes, ears, tongue, fingures and a body to move. It is this little goblin in the word which is its life, and its Poetry; and it is this goblin which the Poet has to have under Control".

మన దేశంలో అతి ప్రాచీన కాలంనించి సాహిత్య శాస్త్రజ్ఞులందరూ, వరా వశ్యంతి మధ్యమా వైఖరీ నామక చతుర్విధ రూపాత్మక వాక్కును, అభిధా లక్షణావ్యంజనా అనే త్రివిధ శబ్ద శక్తులను సమ్యగ్విచారం చేసినవారే, చేయ మని కవులకూ కవిత్వ రసాస్వాదకులకూ ఉపదేశించినవారే. ప్రతి అలంకార శాస్త్రగ్రంథంలోనూ ఇదొక ప్రకరణం. ఈ విజ్ఞానం ఎంత ప్రాచీనమంటే, "ఏకః శబ్దః సుష్ఠుప్రయుక్తః సమ్యక్ జ్ఞాతః స్వర్గే లోకేచ కామధుక్ భవతి", అని ఒక వైదిక వాక్యమే ఉంది. స్ఫోటవాదమని ఒక శాస్త్రం ఉంది. అదేమిటో తెలుసుకోవాలి.

The handicap of the Western mind is that it is the product of Greece and Rome who considered time beginning with them and world extending only upto the bounderies of their living experience. So the Western mind appears to presume even today that

they are the leaders of civilization. Plato, himself a Greek living in the 5th Century B. C. refers (Plato's collected works, Oxford texts Vol. IV) to the episode of Solon a Greek thinker meeting an "extremely aged priest" in Sais a town in the Egyptian Delta and the Priest telling our Greek friend, "Solon! Solon! You Hellenes are perpetual children..... Your minds contain no thoughts handed down from antiquity by ancient tradition and no knowledge hoary with age..... Human Society in Hellas or eleswhere has always first arrived at the point of equipping itself with written records and the other requisites of civilization when after that regular interval, the waters that are above the firmament descended upon you like a recurrent malady and only permit the ill terate and the uncultivated members of your society to survive, with the result that you become as little children and start again from the beginning with no knowledge whatever of ancient History either in Egypt or in your own world.

Flavius Josephus of Jerusalem, a Jewish historian in 37 A. D. also remarks (Teubner Text, collected works Vol. VI) "..... the region in which Hellas lies has been exposed to innumerable ravages of nature which have obliterated the record of the past; her inhabitants have been constantly under the necessity of starting life afresh, on each of which occasions they have regarded their own epoch as the beginning of all things".

Dionysius a Roman Historian of 1st Centry B C. eulogising about the extent, stability and achievements of the Roman empire and underrating those of other empires like the Assyrian, the Median, and the Macedonian, says, "the Persians who overcome the Medes and eventually established their dominian over almost the whole of Asia, met with limited sucess....." Persians establishing their domain over the whole of Asia is obviously a statement revealing the ignorance of Dionysius about the Geography of Asia. Because it is established knowledge today that even in the reign of Darius the greatest of Persian Emperors, the frontiers of Persian empire never stretched beyond the river of Indus.

గత50,60, ఏళ్ళనించే పాశ్చాత్యదేశాల్లో కావ్యతత్త్వ విచారం జరుగుతూంది. మనదేశంలో మాదిరి శాస్త్రరూపం ధరించకపోయినా అతి సౌష్ఠవంగా సమగ్ర

శాస్త్రీ దృక్పథంతో జరుగుతోంది. వాళ్ళు ప్రతిపాదిస్తున్న సాహిత్య సిద్ధాంతాలు చూస్తే అవి మన ప్రాచీన ఆలంకారిక సిద్ధాంతాలకు కేవలం అనువాదాలు మాత్రమే అన్నంత ఆశ్చర్యకరంగా ఒక్కటిగానే ఉన్నాయి ఇదే ఈనాడు మన కవులు గ్రహించవలసిన విశేషం ఎంత ఆశ్చర్యం! ప్రాచీనకాలంలో ఇండియా రంగస్థలంగా జరిగిన కావ్యమీమాంస, ఈనాడు పాశ్చాత్య రంగస్థలం మీద జరుగుతూ ఉంది. మాటకు చావులేదు. అది అలా శాశ్వతంగా భూమిచుట్టూ తిరుగుతూ ఉంటుంది. భాషనించి భాషకు, యుగం నించి యుగానికి, దేశంనించి దేశానికీ-మాటకు పాతకొత్తల్లేవు. ఈ సత్యాన్నే పాల్ గోగే ఇలా అన్నాడు. "The word remains. Nothing of this word is dead. The Vedas, Brahma, Buddha, Moses, Israel, Greek Philosophy, Confucius The Gospel, all exist."

గిల్గమేష్ ఇతిహాసం తర్వాత క్రీ. పూ 14 వ శ.లో ఇఖ్నాటన్ అనే ఈజిప్టు రాజు సూర్యుడ్ని గురించి ఒక చక్కటి స్తోత్రం వ్రాశాడు. ఈ రెండింటి ఇంగ్లీషు తర్జుమాలు నేను చదివాను. వీటిలో సాహిత్య లక్షణాలు అంతగా గోచరించవు. అవి ప్రపంచపు తొలి కవితలని ఎవరన్నా ఔత్సాహిక మూర్ఖులు అంటారేమో అని భయం.

ఋగ్వేదం ప్రపంచానికి మొదటి కవిత్వం అని నా అభిప్రాయం. కవిత్వానికి ప్రధాన లక్షణాలుగా గుర్తించబడినవి, కవి, ఛందస్సు, విచిత్ర పదవిన్యాసము, ఇవి ఋగ్వేదంలో సర్వత్రా కనిపిస్తాయి. వేదాన్ని గానం చేస్తారు. (దాని దారిలో నడిచిన రామాయణం కూడా అటాగే గానానికి ఒదిగే ఉదేశంతోనే కూర్చబడింది). ఋగ్వేదంలో ఒక మంత్రగ్రామాన్ని ఇచ్చిన కవి పేరు మధుచ్ఛందసుడు. మధురమైన ఛందస్సులు ప్రయోగించేవాడు. ఇది కవిత్వ దీక్షా నామంగా కనిపిస్తుంది.

ఋగ్వేదం ప్రాచీన ఈజిప్టు సుమేరియాల వాఙ్మయంకంటే పూర్వపుదిగా కనిపిస్తుంది. సుమేరియన్ నాగరకతకు చెందిన, ఎండబెట్టిన లేక కాల్చిన ఇటిక రాళ్ళను కాగితాలుగా రాసిన ప్రాచీన క్యూనిఫారం లిపిని పరిశోధించి కొన్ని రచనల్ని ఆవిష్కరించిన మహా పరిశోధక పండితుడు సర్ హెన్రీ రాలిన్సన్ (1810-1895) ఇట్లా వ్రాశాడు. "I have been enabled with the help of Sanskrit and zend affinities to analyse nearly, every word of the cuneiform tnscriptions hitherto copied in Persia," మరొక చోట,

"Its interpretation depends on the collateral raid of Sanskrit and zend....."ఈ జెండ్ ఏమిటి? సింధులోనించి పుట్టిందా? సింధునాగరకతా ప్రజల భాషా? ఆలోచించాలి. మరొకచోట ఆయనవ్రాస్తాడు ఆక్యూనిఫారం లివిలోఉన్న భాషను గురించి, The examination of a language so venerable from its age and so interesting from its close affinity to the Vedic Sanskrit." ఈ మాట మన ఆధునిక యువతరం వాళ్ళు ముఖ్యంగా గుర్తించాలి. చరిత్రకారులమాట చెప్పక్కర్లేదు. వైదిక సంస్కృతంతో ఇంత సంబంధం ఉన్నభాష, ఆ భాషలో సాహిత్య లక్షణాలు ఋగ్వేదంలో కంటే తక్కువగా ఉండడంచేత, ఋగ్వేద భాషా సంస్కృతుల ప్రభావంలో ఆప్పుడప్పుడే సాహిత్య సంపన్నత ఆర్జించుకుంటున్న భాషగా అనుకోవాలి సుమేరియన్ గిల్గమేష్ ఐతిహాసిక భాషను.

కవిత్వ శాస్త్రం ఎందుకు చదవాలి? ఇదీ ప్రశ్న ఈనాడు తెలుగుదేశంలో. ఇవేవీ చదవకుండానే తాను రాసే చెత్త, మహా కవిత్వంగా చలామణీ అవుతూఉంటే పదవులు బహుమతులు తెస్తూఉంటే, అవన్నీ చదివి చెమట పట్టించుకోవలసిన అవసరమేమిటి? ఏం చెపుతాం ఈ మహా ప్రశ్నకు జవాబు! ఏదో చదువుతూ ఉన్నా ఒకరోజు రాత్రి. బహుశా రెండు గంటలయి ఉంటుంది టయిం. తలుపు కొట్టిన చప్పుడయింది. తీస్తే అప్పలస్వామి, మునిసిపల్ కౌన్సిలరు! "ఏమిటండీ ఇంతరాత్రప్పుడు వచ్చారేమిటి," అన్నాను. "ఏమిటండీ, ఇంతరాత్రప్పుడు చదుతువున్నారేమిటి" అని ఎదురు ప్రశ్న వేశాడు ఆయన నవ్వుతూ. నేను సమాధానం చెప్పకుండా నవ్వాను. "ఎందుకండీ! అలా రాత్రింబవళ్ళూ చదువుతుంటారు. మీ కేమన్నాపరీక్షలా, ఏం గనక. ఎందుకీ కుస్తీపట్లు. చక్కగా బియ్యే ప్యాసయ్యారు. మంచి ఉద్యోగం చేస్తున్నారు. ఇంకా ఎందుకండీ చదువుతారు," అని అడిగాడు హంతకుడ్ని Red handedగా పట్టుకుని అడిగినట్లు. "ఏం లేదూ, నిద్ర పట్టకపోతే టీ తాగి అలా వెడుతూఉన్నా, మీ గదిలో ఇంకా లైటు వెలుగుతూఉంటే చూచి వచ్చా అంతే" అంటూ వెళ్ళి పోయాడు సమాధానంకోసం ఆగకుండా.

One may have talent for writing and could have well succeeded in producing a book which is a best seller, but if it does not conform itself to the spirit of the tradition of this land of ours, it is disentitled from deserving public attention.

A book which misleads young minds is harmful. Genius cannot be granted special concessions in this regard. The ideal should be the well being of the eommunity.

Literature should take mankind forward.

ఆకర్షణీయమైన తర్కం: ఎంత స్వచ్ఛంద విహార మనోహరమైన భావన! వాళ్ళ ఆలోచనా దేశాల్లో కిరణాలే ప్రజలు:

ఆర్చిబాల్డ్ మెక్లీష్‌ని చదివితే పంచేంద్రియాలు పారవశ్యంలో మునిగిపోతాయి; మాలిష్‌చేసిన కందరాలు ఎలా కలలు కంటూనిద్రిస్తాయో ఆలా, ప్రతి రక్త బిందువూ ప్రవహిస్తూ ఉందో నిద్రిస్తూ ఉందో తెలీని దశలో తేలుతూ ఉంటుంది. జార్జ్ శ్యాంటాయనాను చదివితే బెలూనయి రోదసిలో తేలిపోతావు కోటానుకోట్ల మైళ్ళ నీలిమదాటి. ఓహ్! గత మూడు శతాబ్దాల్లో యూరపియన్ మేధ విరిసిన ఇంద్రధనుసులు, విసిరిన కాంతిబాణాలు, మానవ దిగంతరేఖల్ని మహోత్తర ఆశ్చర్య తరంగాల్లో ఉద్భూత లూపుతున్నాయి. సైన్సు టెక్నాలజీల్లో ఎంత ప్రతిభ చూపిస్తున్నారో సాహిత్యంలో కూడా అంత ప్రతిభ చూపిస్తున్నారు.ఆధునిక ప్రపంచంలో మన బ్రతుకును గురించి మెక్లీష్ చెప్పిన ఒక్క వాక్య గుచ్ఛం వినండి—

"It is a curious situation for many reasons and not least because the public street is precisely where we live our lives in this century. There is always an outdoor war to go to in our time or a huge public death in the sky or a revolution down at the corner of a couple of continents or a march past of Great Decisions dressed up like elephants in scarlet words or a band of concert of mortal trumpets and drums from over every horizon on earth..... I don't suppose there was ever a generation that lived in the public world more persistently than we do. We no longer worry much about our private souls. We worry about the soul of America or about the soul of mankind.....".
(Poetry and Experience-Ch. 6.)

గ్రీసు నించి డెల్ఫీ వెళ్ళాము. కొండల్లో మలుపులు తిరుగుతూ ఆలివ్ తోటల మీదుగా పొదల ప్రాంతాలమీదుగా బస్సు వెళ్ళింది. డెల్ఫీలో పురాతన దేవాలయ శిథిలాలు చూచాము. రాళ్ళమీద చెక్కబడిన మహాకవి పిండారు కవిత మాచాము. దారిపొడువునా, సోఫొక్లీస్, యూరిపిడీస్, సోక్రటీసు, ఇత్యాది గ్రీకుతత్వవేత్తల్ని గురించి నాటక కర్తల్ని గురించి వాళ్ళ పౌరాణిక కథల్ని గురించి మాట్లాడుకుంటూ ఆ హోమర్ దేశాన్ని చూస్తూ తిరిగి వస్తున్నాము. దారిలో ఇందిరకు మొహం తిప్పినట్లయింది; ఇక బస్సులో లాభం లేదని దారిలో ఒక కెఫే దగ్గర

దిగిపోయి ఒక టాక్సీలో సాయంకాలానికి ఏథెన్సు చేరాము. ఆ రాత్రి ఒక గ్రీకు స్నేహితురాలి ఇంట్లో భోజనం. ఆమె ఇంటికి వెళ్ళాము. ఆమె లైబ్రరీలో మొదట గణపతి విగ్రహము, శివుడి విగ్రహము చూచాము. ఒక విచిత్రమైన ఉత్సుకత రేకెత్తింది. తర్వాత పుస్తకాలు, చూస్తూఉంటే ఎక్కువగా ఉపనిషత్తులు, బ్రహ్మాండ పురాణము ఇలాంటి గ్రంథాలు బయట వడ్డాయి. గ్రీసు చాలా చిత్రమయిన దేశము; ఇండియాలా కనివించింది నా కళ్ళకు. పురావస్తు పరిశోధనశాస్త్ర మూలపురుషుడు ష్లీమన్ హెన్రిక్ గ్రీసును ఎంతో ప్రేమించాడు. మొట్ట మొదట హోమర్ ఇతిహాసంలో వేర్కొన్న ట్రాయ్‌ని 1873 లో తన పరిశోధనల ద్వారా ఆవిష్కరించాడు. 1876 లో మైసినే త్రవ్వితీశాడు. పురాతన సంస్కృతి నాగరకతల మీద ఆయనకు ఎంత అసామాన్య అభిమాన విశ్వాసాలంటే, ఆయన పురాతన సంస్కృతి ఉన్న దేశంలోనే మనిషి బ్రతకాలి అని ఉద్ఘాటించాడు. జర్మన్ దేశస్థుడైనా ఆయన గ్రీసు వెళ్ళి అక్కడ స్థిరపడిపోయాడు. గ్రీసు యువతిని పెళ్ళాడి తన కుమార్తెకు అఖిలిస్ అనీ అగెమెమ్నన్ అనీ ఇట్లా హోమర్ ఐతిహాసిక మహారథుల పేర్లు పెట్టాడు. ఆ గడ్డమీదే ఆ గాలి పీలుస్తూ ఊపిరి విడిచాడు!- ఆ రాత్రి గ్రీకు స్నేహితురాలి ఇంట్లో భోజనం నాకు బాగా నచ్చింది. బహుళా యూరోప్‌లో ఏదేశాల్లోనూ అట్లాలేదు. ద్రాక్ష ఆకుల్లో మడిచి, ఆలివ్ నూనెలో వేయించిన ఏదో కాయకూర. మసాలా వేసి చేశారు మన గుత్తి వంకాయ లా ఉంది! భలే రుచిగా ఉందనుకుంటూ తిన్నాను. ఇండియా గ్రీసులకు ప్రాచీన నాగరకతలు మిగిల్చి పోయినవి రెండు. ఒకటి మసాలా భోజనము రెండు చాదస్తపు పండితులు! ఇవి నాగరకత చచ్చిన తర్వాత మిగిలిన గుర్తులు.—

Africa heir of the coming world :

I visualise that the rise and fall of world forces in future will be in the following pattern: Europe which held the reins power over the world for nearly three centuries handed over the reins to America and stepped down at the end of the world war. England which was in the front rank of European nations with an empire on a global scale, suddenly shrunk down, after that, to the size of a small island practically left with negligible influence. America which was like a sleeping colossus prior to world war

isolating herself to her own frontiers and never stepping into the world politics inspite of numerous temptations and external pressures, walked into the international arena with giant strides commanding enormous resources behind, which no other nation in the world could. America which formed into a nation within the short time of a 100 years from out of the odd bits of European population who crossed the Atlantic under circumstances of doubtful sources of livelihood, emerged as a most powerful nation closely knit by hard labour directed towards common aspirations. America for milleniums past was an entirely virgin soil whose enormous natural resources were completely untouched by any human agency, despite the rise and fall of Ancient civilisations on that soil in the hoary past. History reports there was no agriculture worth the name and what the texture of those civilisations was like and to what extent they demanded the use of the country's natural resources is completely shrouded still in the mists of hoary past. When Columbus actually reached the shores of America, America was a pure simple virgin; not even one inch of its soil upturned to put it to the use of human society. The European people who made up later the American nation, were already veterans in the activity of nation-building and reconstruction. Under the touch of their hands the giant continent of America succumbed; and today her mines, her forests, her plains are all fully exploited and as the science and technology developed with greater leaps and bounds in America than elsewhere, the pace of exploitation of natural resources in America increased tremendously and by the turn of the first half of the 20th century, America emerged as the mightiest nation in the world. Contrariwise, Europe which exhausted its resources and spent up her energies by ceaseless activity for over three hundred years became a tired continent.; whereas Russia has been recovering from the devastations of its Soviet Revolution and rebuilding her economy, while the rest of the world remained till recently, one large colony of the European nations. This was the context in which America stepped into participate in world politics.

America quickly revealed herself in the international politics as a minor who just then attained majority inheriting enormous wealth from parents. Her manner in the society of nations was

brusque and always born out of a certain consciousness of wealth· Soon she dominated the scene scattering her dollar power all over the world, creating all kinds of political treaties and regional organisations of small nations like NATO, SEATO, CENTO etc.,- And then the early Marshal Aid Plan-interfering in every part of the world as if it were her divine mission to set the world to order.

The speed with which America is rushing in the international scene, gives us the impression that she might soon exhaust herself and reach the place to which Europe is today is relegated. Europe could hold the scene for a remarkably longer period because world-leadership comes by contributing a dinstinct culture to an age and Europe played that role during her tenure. America being only a transplantation of Europe on the other shores of the Atlantic, could not show yet any signs of such significant contribution to world history. Naturally the dominant role of America in the ultimate analysis is only her financial power not backed up by any cultural or moral force.

In the same stretch if we turn our survey to other parts of the world, we find Russia, more exhausted, her endeavours of reconstruction not equal to the pace of progress in the outside world. This is not to underrate the significance of the Great Experiment that the people of USSR are making, pursuing with tenacity the road to the realisation of the great dream of the20th Century. However, a cold blooded analysis of the world situation reveals to us the rising of unforseen historical forces which are tending to interfere with the execution of those plans which were hached originally on the soil of Russia. We find the camp of world communism divided into bits and also undergoing drastic modifications. Today we have what could be discribed as the Chinese brand of Communism then the Indian brand of Communism, the Yugoslavian brand etc. Africa, the one most fertile soil for the growth of Communism is neither receptive to that creed due to her preoccupations with her more basic issues nor is communism remaining the same without drastic modifications in those few places in that continent where it could penetrate. The velocity with which communism as a political doctrine made its headway in the 30s and 40s has later on suffered serious retrogression in different parts of the world. Together with this, other

very significant causes like capitalism itself undergoing serious changes and the concept of state evolving into an istitution bearing tremendous responsibilities of the society, all rendered the relevance of communism, ineffective in the new context of today's world, more or less removing the wind out of its sails. No factor in history robbed of its context could bear the same magnitude of influence constantly, as for instance wars of crusades may not have the same appeal or justification today as they had when they occured.

In such an order of things it is only Africa that stands out as the one historic possiblity surcharged with the moral and intellectual potentialities to play the leading role in the world affairs. They are a race who are now like molten gold with splendid mobility of spirit, passing through the fires of centuries of suffering and purification. Their intellect is like the dazzling steel freshly drawn out of the furnace. World does not offer leadership to any people because they have money or political power. It is by a vigorous, dynamic and dominant participation by a race of people in the making of an age that they find themselves at a stage, in the position when the rest of the mankind becomes susceptible to their voice. The cry of the 'black' is the voilent cry of the oppressed millions of the world, tearing across the Earth. The voice of Africa is emotional and intellectual. She is enchanting beyond all powers of resistence. I am sure she is the heir to the coming world.

మడగాస్కర్ రాజధాని 'టన్నరీవ్'లో దిగినప్పటి నించి, మాకు 'రబిమనం జారా'ను చూడాలని కుతూహలంగా ఉంది. మడగాస్కర్ ఫ్రెంచికాలనీగా ఉండేది. కనక ఫ్రెంచి భాష ఫ్రెంచి వాతావరణం ఆ ఊళ్లో. టన్నరీవ్ అంటే అర్థం వెయ్యి గ్రామాలట. ప్రజల భాష మలగాష్. మలయా ఆదిమవాసులు ఆఫ్రికా ఆదిమవాసుల సంపర్కజాతి. నెగ్రిట్యూడ్ (నీగ్రో జాతీయతా సిద్ధాంతం)లో మడగాస్కర్ విజ్ఞానులు కొంచెం ఆలస్యంగా చేరారు. రబియారె వెల్లో పూర్వం ఆ దేశపు ఉత్తమ కవి రబిమనంజార ఇప్పుడు మడగాస్కర్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రి. కవి, విజ్ఞానవేత్త. రబియారెవెల్లో శిష్యుడు. ఆయిమెసియెజెర్, లెపోల్డ్ సెంఘోర్, డేవిడ్ డియెప్ ఇత్యాది అగ్రశ్రేణి నెగ్రి

ట్యూడ్ కవుల్లో ప్రముఖుడు ఆయన గొంతువిప్పి తన ప్రెంచి పద్యాలు చదువు తుంటే మేము ముగ్ధులమయి పోయాము. మాకు ఆ భాష తెలీదు। కవిత్వ భాష అర్థం అవనక్కరలేదు కవితా స్వాదనకు అని ఎవరో అన్నారు, బహుశా పోల్ వేలరీ, లేక పోతే మెక్లీష్ లేకపోతే పోల్ క్లో డేల్ ఎవరో వాళ్ళలో ఒకరు అన్నారు. గుర్తు రావడం లేదు. అది మాకు మడగాస్కర్లో అనుభవం అయింది. రబిమనంజార గొంతు సముద్రంలా ఉంది. ఆయన పుస్తకాలిచ్చాడు ఇండియాకు తెచ్చాము.

నిర్జీవపదార్థం జీవపదార్థంగా మారే సందర్భంలో ఒక గమనించపలసిన ఘట్టం ఉంది. రాగి, ఇనుము, నైట్రోజన్, ఆక్సిజన్, కార్బన్ ఇట్లాంటివి నిర్జీవపదా ర్థాలు; జీవపదార్థాలు వైరసు, అమీబా, ఫంగస్, నాచు, చెట్లు, జంతువులు వగై రాలు. వెనకచెప్పిన నిర్జీవ పదార్థాలే తర్వాత చెప్పిన జీవపదార్థాలయినాయి. అది ఆధునిక విజ్ఞానం. అయితే ఇట్లా నిర్జీవపదార్థం జీవపదార్థం అయ్యేముందు నైట్రోజన్, హైడ్రోజన్, కార్బను, ఆక్సిజన్ వగైరా మూలపదార్థాలు ఒక ప్రత్యేక శీతోష్ణ పరిస్థితుల సానుకూలతవల్ల నిహెచ్, ఎన్ హెచ్, ని ఒ, ని ఒ2, ని ఎన్ వగైరా గ్రూపులుగా రూపొందుతాయి. వాటినే ఆర్గానిక్ కాంపౌండ్సు అని విభాగం చేశారు. వీటి రూపాలు రూపాంతరాలు జీవపదార్థ ప్రపంచంలో సర్వత్రా ద్యోతకం అవుతాయి. ఈ ఆర్గానిక్ పదార్థాలు జీవపదార్థం రూపొందే పరిణామ మార్గంలో ఒక దశగా పరిగణించాలి. వీటి తర్వాతనే వైరసులు ఆవతరించి ఉంటాయి. ఆర్గానిక్ పదార్థాల్లో జీవపదార్థ లక్షణాలులేవు. వైరసుల్లో జీవపదార్థ లక్షణాలూ నిర్జీవ పదార్థాల లక్షణాలూ ఉన్నాయి. కనక వైరసు ఉభయ ప్రపంచాల మధ్య లంకె అంటారు. వైరసుకు ఆహారం తీసుకోవడం, వెరగదం జాతిని అభివృద్ధి చేసుకోవడంలాంటి ప్రాణిలక్షణాలున్నాయి తర్వాత చక్కెర, గ్లిజరన్, లాంటి (ఎన్ హెచ్, ని హెచ్ వగైరా గ్రూపులు కలిగిన) ఆర్గానిక్ పదార్థాల మాదిరిగానూ ప్రవర్తిస్తుంది. జీవలక్షణాలు లేవు గనక ఆర్గా నిక్ పదార్థాలు నిర్జీవ ప్రపంచ సరిహద్దుల్లోనే ఉండిపోయాయి. వైరసు ఆ హద్దు మీద చేరి అటు ఒక కాలు, ఇటు ఒక కాలూ పెట్టి నిల్చుంది. తాత్పర్యం ఏమి టంటే ఆర్గానిక్ పదార్థాలు, నిర్జీవపదార్థం, జీవపదార్థంగా రూపొందే పరిణామ

మార్గంలో వైరసు అవతరణకు ముందు వచ్చిన ఒక విస్పష్ట దశగా భావించాలి అని.

ఈ భావాలను యింకా విపులంగా పరిశోధన చేసి విస్తృతం చేస్తే సిద్ధాంతాలుగా రూపొందవచ్చునని నా శాస్త్రజ్ఞ మిత్రులు అభిప్రాయపడుతున్నారు. ఆలోచనాపరులకు ఆశ్చర్యకరమైన వూహలు వస్తుంటాయి. ఆ వూహలే మహత్తర కార్యాలకు కారణాలవుతాయి. భవనాలు, కావ్యాలు, నగరాలు, యిత్యాది యావన్మానవలోకమూ మొదట వూహలే. అది రూపం ధరిస్తే భవనాలవుతాయి. నగరాలవుతాయి. కావ్యాలవుతాయి ఏవేవో అయే ! వపంచమంతా వ్యాపిస్తాయి. ఆమాటకొస్తే సృష్టి కూడా మరొక మహత్తరశక్తి వూహ అంటారు. అయితే అది మనల్ని ఒక వివాదరంగంలోకి ఈడ్చుకుపోతుంది. కానీ మనకు కావలసింది వూహ మానవవిజ్ఞానంలో ఎంత ప్రధాన పాత్ర వహిస్తుంది అనేది. మానవ విజ్ఞాన చరిత్ర సర్వస్వమూ చూస్తే వూహ ముందు, విజ్ఞానం (ఫలితం) తర్వాత నడచినట్లు స్పష్టంగా గోచరిస్తుంది. అణువుల్లోంచి విశ్వం వచ్చిందని కణాదుడు చెప్పినప్పుడుగానీ ఐన్‌స్టీను సాపేక్షసిద్ధాంతం ప్రతిపాదించినప్పుడు గానీ వూహే దారి చూపించి ముందుకు తీసుకువెళ్ళింది. కాంతికిరణం అయస్కాంత కేంద్రంలో కేంద్రబిందువు వైపుకు కొన్ని డిగ్రీల కోణంలో వొంగుతుందని ఐన్‌స్టీను చెప్పినప్పుడు ఆయనదగ్గర ఉన్న సాధనాలన్నీ ఒక్క కాగితమూ,కలమూ మాత్రమే. దాన్ని ప్రత్యక్షంగా నిర్ధారణ చేసుకోడానికి శాస్త్రజ్ఞులు సూర్యగ్రహణం ఎప్పుడు పస్తుందా అని కాచుకుని ఉండి ఉండి, అది వచ్చినప్పుడు భూగోళం మీద అనేక స్థలాల నుంచి దూరదర్శిని యిత్యాది శక్తివంతమైన ఆధునిక యంత్రాల సహాయంతో ఆకాశంలో నక్షత్రాలను పరిశీలించి ఐన్‌స్టీన్ చెప్పినదాన్ని సత్యం అని తెలుసుకున్నారు. ఆయన యిచ్చిన కొలతలు, వారికి ప్రత్యక్షంగా వచ్చిన కొలతలు, ఇంచుమించు సమానంగానే ఉన్నట్టు వాళ్ళు హర్షించారు. ఇదేమిటి? ఊహ విజ్ఞానంలో ఎంత ప్రాణభూతమో స్పష్టం చేస్తూ ఉంది ఇదంతా. కానీ ఇల్లాంటి వూహలకు మనం యిస్తున్న గౌరవం ఏమిటి?

Living in a country like India, what a relief it is to suddenly find oneself in the beautiful island country of Mauritius. It is like a bird escaping into the limitless expanse where everything is freedom and everything beautiful. Even if it is to forget for

one moment the ugly facts of a crude country like ours, one should journey to that island, at the pinnacle of which presides the grand figure of Rt. Hon. Dr. Siv Sagar Ramgoolam, who is the very embodiment of Indian culture.

When I saw Mauritius and breathed its air, I felt instantly that the beauty that was India once, fled to save itself and took shelter in this tiny island surrounded by emerald sea.

Breathing the foul atmoshere of India, I have unconsciously grown to dislike democracy, which is quite unlike my natural instincts. But the first effect of my trip to Mauritius and Africa was a spontaneous outbrust of love for democracy. It was as if my natural instincts were released. When I saw the Prime Minister in Mauritius playing the role of an elderly member of a family of people, I realised that it was the human boundage that sweetens the entire system of Government and renders the concept of democracy really meaningful. The bureaucratic bossing which strangles all the sensitivities of culture and civilization is characteristically absent in that island: Unfortunately that is the only thing that makes up for the Government in India.

The relationship between the office-bearers of the Government and the people of that country is one of enlightened equality and mutual respect, ultimately demonstrating the oneness of both the wings. Within the administrative machinery, it is very pleasing to note that the internal relations give due regard to the human values.

The final picture of that Island which still lingers in my mind is that the administration is mostly managed by the learned sections of the society. And that is perhaps the reason why the people in administration there, give great respect to the intellectuals. I find enthusiasm alround to promote education and culture with a certain sense of personal involvement, which is conspicously absent in India.

Homer and Valmiki

The epic commemorates perpetually the glories of the past in the arches of man's history. That is why, the epic flows with the rivers of the country and rises with its hills for all times to come.

Homer and Valmiki, have flowed down the centuries irrigating the minds of generations and culturing them. The two Epics,

have more in common with each other. Perhaps Homer is the later product of the same line of culture and civilisation which enveloped the earth in the ancient times, with India as its epicentre. That culture might have undergone modification in different parts of the world like Peru, Sumeria, etc., But the texture and the fabric of the material appears to be the same. It is like the creed of world communism today undergoing serious changes at times even affecting its roots and even giving rise to frictions in the same camp. I am inclined to believe that the Greek culture and thought is not entirely different from the Indian culture and I have an enormous scholarly authority behind me, M. L. West's 'Greek Philosophy and The Orient' being one out of the many examples which I would cite at the moment.

The dissimilarities in Homer should not mislead the unwary reader to think that Illiad is entirely different from the Epics of India. The cultured mind tends to discover always the universal features in varying objects.

However I would point out a few interesting things about these epics. Trojan war was fought between two different countries and peoples; so we find ships sailing on oceans. In Mahabharata the war was in the same country and in the same family whereas in Ramayana again the sea intervenes in the scene though it cannot be presumed that the conflict was between two civilisations., may be between two regionalised variations. Rama belongs to Vedic culture; Ravana belongs to the same culture. Valmiki describes as "aahitaagnihi" "vedaantagaha", "karmasucha agrya veeryaha". Ravana speaks Sanskrit and is a Bramhana whereas Rama is a Kshatriya, one rung lower in the ladder of caste system.

Homer does not take sides in his epic. He is like a disinterested chronicler though made a great Epic through his vision. Valmiki and Vyas take sides in their Epics drawing a clear line between virtue and vice. This may be due to the varying degree of experience of culture which the Indians and Greeks had in the corresponding periods of time.

The pantheon of gods, the paraphernalia of State, the tools and techniques of warfare, outlines of social conduct, were all common between Greece and India, or perhaps all over the world in those days. Gods interfering in human affairs, taking

sides, intercourse between heaven and earth, were clearly common to both the places.

In battle, warriors of rank fight single combat as a final stroke. When they confront each other they make long speeches of accusation and boastfulness; this is the same in Homer or Valmiki or Vyas.

In warfare in the Indian Epics, we find a rigid code of moral conduct. For example a warrior cannot fight with an unarmed warrior. So we find whenever one of the two fighting warriors loses his weapon while the combat is in progress, the other warrior stops the combat and supplies the weapon but does not take advantage of the situation and kill the unarmed. A fleeing enemy is not chased and killed. The battle is not fought after sunset or before the sunrise. There are no such codified rules of war in Homer.

Helen of Troy is entirely different from Sita.

Greece was born out of contributions of culture from all directions East, West and South.

Cretan scene is a part of Homer, and Greek mythology. Example Mines—Minautor—Daedalus—Labyrinth. The Asian Troy and all that goes with it is a part of the paraphernalia of Greek mythology.

కాళిదాసు మేఘసందేశం వాల్మీకి కిష్కింధకాండ, సుందరకాండల్లో కొన్ని భాగాలకు కాపీ అంటూ, కాళిదాసు ప్రతి శ్లోకానికీ వాల్మీకిలో మూలం చూపిస్తూ మేం వ్రాసిన "వాల్మీకి రామాయణానికీ మేఘసందేశానికీ ఉన్న సంబంధం" అనే సిద్ధాంత వ్యాసాన్ని జర్మనీలో గొట్టింగెన్‌లో ఇండోలాజికల్ యూనివర్సిటీలో చదివాను. ఆ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పరిశోధక పండితులు (జర్మన్ దేశస్థులు) అది సుమారు మూడు గంటలసేపు సాగినా చాలా ఆసక్తితో విని, నన్ను ప్రశంసిస్తూ మాట్లాడారు. నేను ఉప్పొంగి పోయాను. ఆ ప్రొఫెసర్లు మన ప్రొఫెసర్ల లాంటి వాళ్ళు కారు. డా॥ష్మిట్ట్ అనే ప్రొఫెసర్ మహావిద్వాంసుడు; ఒక్క సంస్కృతంలోనే కాదు, అనేక తత్సంబంధ భాషల్లో కూడా. మరునాడు సాయంకాలం గొట్టింగెన్ టౌన్‌హాల్లో, వాళ్ళు నా ఉపన్యాసంకోసం ఒక సభ ఏర్పాటు చేశారు. నేను భారతీయ సంస్కృతి, సాహిత్యము, వాల్మీకి అనే విషయం మీద మాట్లాడాను. ఉపన్యాసానంతరం సభలో వారు నన్ను చాలా ప్రశ్నలు వేశారు.

అన్నిటికీ తృప్తికరంగా సమాధానం చెప్పాను. అంతా సంతోషించారు. డా. ష్మిడ్ట్ ఆ తర్వాత మాతో ప్రత్యేకంగా మాట్లాడుతూ తాను మధ్య ఆసియా ఉజ్బెకిస్తాన్, టజ్కిస్తాన్ ప్రాంతాల్లో చేస్తున్న చిత్రమైన పరిశోధన గూర్చి మాకు సంగ్రహంగా చెప్పాడు. ట్యుకేరియన్ అనే ఆ ప్రాంతపు పురాతన భాషలో పూర్వం అక్కడ రామాయణం ప్రచారంలో ఉండేదనీ ఆ భాష లిపి నాగరి లిపిని పోలి ఉంటుందనీ, ఆ లిపిని తాను ఆవిష్కరించి ఆ గ్రంథంలోని కథా భాగాలను జర్మనులో వివరిస్తున్నాడనీ చెప్పాడు. చాలా ఆశ్చర్యంతో విన్నాము. ఏం దేశాలండీ అవి! ఎంత హాయిగా ఉంది వాతావరణం అన్నివిధాలా! నిర్మలమైన గాలి పీల్చవచ్చు!

"An age produces at the most one poet or so, but not many". I do not think this is true. It may be true of one language or one people; but when you are assessing the content of an age it is a sweep across centuries and countries, wiping out the feeble differences that apparantly divide mankind and their thoughts and actions.

The Elizabethan era of England or the period of symbolism in French poetry or the times of Kalidasa, produced in fact galaxies of men of genius. It is the conventional drawback of judgement to assign a disproportionate place to one single individual at the cost of others. Surely Kalidasa was not greater than Bhavabhuti though Shakespeare may be over Ben Johnson and others; but that is a lone case. Besides Beaudelaire there were many other symbolists of note like Mallarme, and Rimbaud, who inspired and set models in literature across continents.

An age flowers not one flower, but many.

జ్ఞాన్ పోల్ సార్త్రి కు ఎప్పుడో నోబెల్ బహుమతి ఇస్తే, నేను తీసుకోనని నిరాకరించాడు (మన తెలుగు "కౌన్"లా సిగ్గు లజ్జ విడిచి ఎగబడలేదు) నిరాకరించడానికి ఆయన చెప్పిన గొప్ప కారణాల్లో ఒకటి- "పాబ్లో నెరూడా కు నా కంటే ముందు ఇవ్వవలసింది ఇవ్వలేదు" అని.

ఆ పాబ్లో నెరూడా దక్షిణ అమెరికాలోని చిన్న చిలీదేశం వాడు. కానీ విశాల ప్రపంచానికి చెందినవాడు. గొప్ప కమ్యూనిస్టు. కంఠంలో సర్వదా అంతర్జాతీయ గీతం స్పందించే మహానుభావుడు. ఆయన గీతిక ఒకటి.-

సముద్ర పక్షికి నా గీతిక : (Ode to a seagull)

తీరాన కాళ్ళని ఆకాశంవైపు అధరాలు చాచే
పైన్ చెట్ల అరణ్యాల మీద ఎగురుతున్న
సముద్ర పక్షికి.....నా గీతిక కంఠంనించి జారి
గాలిలో ఈలవేస్తూ విహరించే అక్షరం, ఇదిగో—
నా ఆందాల పద్య నౌకలో వయనించు ఓ విహంగీ!
రెండు రెక్కల జెండావు, వెండి శరీరం,
గగన నీలిమలో నీ జెండా ఎగరవేయ్
నీ లలిత పేశల వాయువిహారం
అనంత ప్రయాణానికి గొంతెత్తిన
ప్రేమగానం—
గాలి బొంగురు గొంతు గగన సీమల్లో గర్జిస్తున్నప్పుడు
ధవళ హిమబాణంలా
తుఫానులో దూసుకుపోయే అచంచల నౌకవు;
వాయుయానం ముగిసిన తర్వాత
పూచిన పొదరిల్లు లాంటి నీవు
ఎగిరే త్రికోణం లాంటినీవు
నీ వెండి జలతారు దుస్తులు ముడిచివేసి
నీ తొలి రూపానికి తిరిగి వస్తావు,
ధవళ కాంతి సంపన్నవు ఒక సున్నవు అవుతావు,
వాయుయానం గర్భంలో దాచుకున్న ఒక తెలిమొగ్గ వవుతావు,
ఒక గుండ్రటి గింజవు
సౌందర్యం పెట్టిన గుడ్డువు అయిపోతావు.
మరొక కవి అయితే తన గెలిచే గీతాన్ని
ఇక్కడ ఆపేవాడు-నేను
అర్థంలేని నురుగుతో అఖండ శ్వేత సంపదగా తృప్తిపడేవాడ్ని కాదు:
క్షమించాలి ఓ పక్షి ! నేను వాస్తవికతా కవిని: నీ కంటే
ఆకాశ హృదయం ఎరిగి ఎగిరే వేదాంతిని.
తిను, తిను, ఇంకా తిను; నీవు తిననిది లేదు...

బిచ్చగాడి కుక్కలా నీవు సమీప సీమల్లో తిరుగుతుంటావు,
చేపలో మిగిలి పోయిన చివరి ముక్కల కోసం పరుగులిడుతావు,
రక్షణలేని సముద్రపు చెత్త కుప్పల్నించి దొంగిలించి
తింటావు, నీ తెల్ల చెల్లెళ్ళని కూడా ప్రోత్సహిస్తావు ముక్కతో
పొడుస్తూ : సముద్రం పారేసిన కుళ్ళుకోసం పొంచి చూస్తుంటావు...
కానీ ఆ తిన్న దాన్నంతా
నిర్మల నీలిమలో ఎగిరే రెక్కగా మారుస్తావు
తెల్లటి త్రికోణంగా మారుస్తావు
కోమల వ్యోమయాన రేఖగా మారుస్తావు:
అందుచేత ఎగిరే ఓ ధ్రువతారా,
నీ సర్వస్వాన్ని స్మరిస్తూ ఉత్సవం చేసుకుంటాను
నీ అపారమైన ఆకలిని
తుఫానులో నీవు వేసే కేకని
తుఫాను నించి ఊడిపోయిన హిమశలాక లాంటి
నీ తను తంగిమను
నీ ప్రశాంతిని నీ పవన విహారాన్ని
అన్నిటినీ స్మరిస్తూ ఉత్సవం చేసుకుంటాను
ఓ పక్షీ
నా భూమండల బద్ధమైన శబ్దాన్ని
నీకు అంకితం చేస్తాను
ఎగరడానికి రెక్కలు విప్పుతా
నా గీతంలో ఒక వ్యోమయాన బీజం
నాటుతావేమో చూస్తా.

మన తెలుగు పండితులు తిక్కన సోమయాజి ఊహ అని భావించిన హరిహర నాథుడు, ఊహకాదు. దేవాలయాల్లో అర్చావతార మూర్తిగా ప్రతిష్ఠింపబడి ఈ నాటికీ అనేక ప్రాంతాల్లో పూజింపబడే దైవతమని సాక్ష్యం చూపిస్తూ ఎప్పుడో బహుశా 1960 లో అనుకుంటా, నేను కొన్ని వ్యాసాలు ఫోటోగ్రాఫులతో సహితంగా ఆంధ్రప్రభలో ప్రకటించాను-తర్వాత నేను స్వయంగా భద్రానదీ తీరాన

ఉన్న హరిహర్ అనే పట్టణంలో (కర్ణాటక) 10, 11 శతాబ్దాలకు పూర్వం నించీ ఉన్న హరిహరనాథుడి దేవాలయానికి వెళ్ళి ఆ దేవుడ్ని దర్శించాను కూడా. అక్కడ అతి ప్రాచీన శిలా శాసనాలు పది పండ్రెండు శిలా ఫలకాల మీద వ్రాసినవి ఉన్నాయి. దేవాలయశిల్పం హలేబీడు, రామప్పలను పోలి ఉంటుంది. ఆ దేవాలయాన్ని కట్టినవాడు జక్కన అని ఆ ఊరివాళ్ళు చెప్పారు.

తర్వాత రాజపలాయం సమీపాన శంకరనారాయణ్ కోయిల్ అనే ఊళ్ళో (తమిళనాడు) శంకరనారాయణ విగ్రహం అంటే హరిహరనాథ మూర్తి దేవాలయం బ్రహ్మాండ మయింది ఉంది. మేము తిరువాంకూరు వెళ్ళినప్పుడు అక్కడ అనంతపద్మనాథస్వామి ఆలయంలో సంగీత మంటపంలో ఒక స్తంభంమీద చెక్కబడి ఉన్న హరిహరనాథ మూర్తిని చూచాను. బాదామి గుహల్లో ఉన్న శిల్పమూర్తి అని శ్రీ టి. గోపీనాథరావుగారు ప్రకటించిన హరిహరనాథమూర్తి ఫోటో చూచానేగానీ స్వయంగా బాదామి గుహల్లో ఆ మూర్తి చూడలేదు.

తర్వాత చాలా ఆశ్చర్యం: నేను ప్యారిస్‌లో మ్యూజీగిమే అనే మ్యూజియంలో లావోస్, కంబోడియా, బలి మొదలైన దూరప్రాచ్య దేశాల శిల్పవిగ్రహ విభాగం చూస్తూ ఉండగా, అవన్నీ చూపిస్తూ ఉన్న డైరెక్టరు ఇది హరిహరనాథ్ విగ్రహం అని ఒక శిల్ప విగ్రహాన్ని చూపించింది. 5, 6 అడుగుల ఎత్తు ఉంటుంది. అది కంబోడియా నించి తెచ్చిన విగ్రహం:

ఒక ఊహ ఆలోచనాళువులకు ఆహారంగా యిస్తాను. కాంతి అయస్కాంత సీమలో కేంద్రంవైపు వంగుతుందనీ, కాంతికి మాస్ (అంటే వస్తుత్వం అని తర్జుమా చేయవచ్చు) ఉందనీ ఆధునికశాస్త్రం తెలుసుకుంది. ఈ రెండు లక్షణాలు శక్తికిలేవు. ఇవి పదార్థానికి మాత్రమే వున్న లక్షణాలు. అయితే శక్తి రూపం అయిన కాంతికి ఈ పదార్థలక్షణాలుండడం ఒక చిత్రమైన, ఆలోచనాయోగ్యమైన విషయం. సృష్టి పరిణామఫలితం. ఈ పరిణామం కోతుల నుంచి మనుష్యులు రావడం వరకే అన్వయించి, మిగతా సృష్టిజాలానికి అన్వయించకుండా ఉండదు. అందుచేత యావత్ సృష్టి పరిణామఫలితమే అనుకోవాలి. నిర్జీవపదార్థం కూడా ఒక పరిణామఫలితమే. నానావిధ నిర్జీవపదార్థాలు పరిణామఫలితంగా ఏర్పడడమే కాకుండా నిర్జీవ పదార్థం కూడా మరొకదానిలో నుంచి

పరిణామఫలితంగా వచ్చి ఉండాలిగదా, అనే భావం స్ఫురించక తప్పదు. ఎందు చేతనంటే నిర్జీవపదార్థం సృష్టికి ఆదికాదు. నిర్జీవపదార్థం శక్తిలోంచి వచ్చింది. నిర్జీవపదార్థం ఆఖరు యిటుక అయిన ఆటము యొక్క రెండు శక్తికణాల కలయికవల్ల వచ్చింది. అందుచేత పదార్థానికి శక్తి మూలకారణం. అయితే శక్తి పదార్థంగా ఒక్కసారిగా మారిందా అని ప్రశ్న వేసుకుంటే మనం ప్రస్తుత సందర్భానికి వచ్చి వాలుతాము. శక్తి విశ్వంలో తొలుత ఉండి ఉంటుంది. తర్వాత శక్తి క్రమేణా నానా రూపాలుగా పరిణమించింది. చివరకు ఒక ప్రాథమిక ఆటంగా అంటే ఒక ప్రోటాను ఒక ఎలెక్ట్రాను ఉన్న హైడ్రోజన్ ఆటంగా రూపొంది ఉంటుంది. తర్వాత అక్కడి నుంచీ రక రకాల ఆటములు వచ్చి ఉంటాయి. అయితే శక్తి పదార్థంగా మారే మధ్యయుగంలో శక్తి నానా రూపాలు ధరించింది. వేడిగా, ఎలెక్ట్రో మాగ్నెటిక్ తరంగాలుగా, ఇన్ఫ్రారెడ్ కిరణాలుగా, అల్ట్రావైలెట్ కిరణాలుగా, యిట్లా రక రకాల రూపాలెత్తి చివరకు నమగ్ర కాంతిగా రూపొంది ఉంటుంది. కాంతి పదార్థం అవుతుంది. కాంతే పదార్థంగా మారుతూ ఉందని శాస్త్రజ్ఞులు ఖగోళ శాస్త్రంలో చెపుతున్నారు. విశ్వంలో ఉన్న మండే గోళాలు శూన్యంలోకి ప్రసారం చేసే కాంతి నెబ్యులాగా రూపొంది చివరకు గోళం అవుతుందని అంటారు వాళ్ళు. అంటే కాంతే విశ్వంలో నూతన గోళాల ఉత్పత్తికి మూలకారణం అని వారి ఉద్దేశం. అందుచేత శక్తి పదార్థంగా రూపొందే పరిణామ మార్గంలో కాంతి ఓక సంధి దశ అనుకోవచ్చునని నా భావన. కాంతికి యిటు శక్తి లక్షణాలు అటు పదార్థ లక్షణాలు ఉండడమే దీనికి కారణం. అటు జీవలక్షణాలూ యిటు జడలక్షణాలూ ప్రదర్శిస్తూ జీవనిర్జీవ పదార్థ ప్రపంచాలకు సరిహద్దుల్లో ఉన్న వైరసును పోలిఉంటుంది కాంతి. అందుచేత నేను కాంతిని ఉపపదార్థం (ఇంగ్లీషులో సబ్ మ్యాటర్) అంటాను.

ఒక శబ్దం చెవిలో పడింది. ఆగు చెపుతాను. కన్నీళ్ళు ఆపుకోనీ.-ఆపుకోవద్దు, అవే మనిషిని చేసే పదార్థాలు.

If you spill the wine of moments that dazzle right in your hand, stain your mind with doubt, not only your wine but the seasons are lost. There will not be twilights nor moons in the goblet of your darkness.

కొండలు సముద్రాలతో స్నేహం చేస్తాయి, మనిషి కష్టాలతో స్నేహం చేస్తాడు.

Nothing can occur when you want it to occur, but when the time comes catch it by its forelock.

ప్రేమ నా మార్గం హృదయం నా లక్ష్యం

మహళ్ళ తోటల్లోనే కాదు ఋతువులుంటాయి; ఎడారిలో కూడా ఋతువులుంటాయి.

ఇసుక పొరల్లోంచి ఒక చిట్టి పువ్వు తొంగిచూస్తుంది, సూర్యోదయాలు బంగారం ఒలకబోస్తాయి. ఆకాశం నీలి దుకూలం కప్పుకుంటుంది. సంధ్య సిందూరం చిందుతుంది. తారల్ని పళ్ళెంలో పోసుకుని, చీకటి మేలిముసుగు ధరించి నిశాసుందరి అవతరిస్తుంది.

These crowds of stars that people the sky, like a caravan forever moving from east to west, marching in grim silence set my mind to the tune of thinking.

కాలక్రమంలో చివరకి చిన్న మొక్కలు కూడా పెరిగి పెద్ద వవుతాయి కానీ నా జీవితం ఎంతకాలం గడిచినా ఎక్కడి దక్కడే ఉంది. ఇక మనిషి అంటే అర్థమేమిటి.

My love for you roars like the sea, the great thirst of ages is woken.

Europe and Colonialism

It is a paradox of the 20th century how Europe, the great originator of modern age, has at the same time functioned as the giant oppressor of large masses of people in the world. Colonialism and Renaissance– mind linked up in European history make strange bed – fellows. Perhaps it is not the same mind that is responsible for both the trends in history. Behind the overseas adventures of Europe we do not find the mind of a Newton or a Copernicus. We find the mind of a Columbus, a Vasco de Gama. The latter mind probably would be something like that of an Alexander, a Chengis Khan, Mohammed Ghori or Ghazni. The latter types of minds are primarily marked by the curiosity not merely to know but to know only to grab, whereas the mind of a Newton symbolises only the thirst for knowledge. H. G. Wells observes in his 'Outline of World History?

"It is a misfortune for science that the first Europeans to reach America were these rather incurious Spaniards, without

any scientific passion, thirsty for gold, and full of the wild bigotry of a recent religions war. They made few intellegent observations of the native methods and ideas of these primordial people. They slaughtered them, they robbed them, they enslaved them and baptised them; but they made small note of the customs and motives that changed and vanished under their assaults".

Surely we cannot compare the mind of Columbus or even Edmond Hillary to that of Newton or Albert Einstein, though both the types were responsible for great discoveries in the 20th century, extending profoundly the boundaries of human knowledge. However it was the strange combination of these two types of minds that opened the new chapter of history in which we live today.

It is not unlikely that some of the intellectuals of Europe are also at times the by-products of the first type of mind, that is, the Columbusian rather than the second type the Newtonian. This perhaps explains the vituperative language of Bernard Shaw against Shakespeare. He said, "The first literary result of the foundation of our industrial system upon the profits of piracy and slavetrading, was Shakespeare. It is our misfortune that the sordid misery and hopeless horror of his view of man's destiny, is still so appropriate to English Society that we even today regard him as not for an age but for all time:" Shaw one of the pioneers of the Fabian Socialism of England perhaps may be justified in the assessment of the Shakespearean content from the point of view of his political dialectics; but one can easily see through his lines that he was consumed by an egregious desire to oust Shakespeare from his high national status and install himself in it. All his literature testifies to this unambigously. But that is another story.

We cannot overlook at the same time the fact that there were great minds among European intellectuals who had great vision, who surpassed all barriers big and small and reached the ultimate spirit of oneness of mankind. H. G. Wells himself accuses the colonial powers of Europe of being guilty of gross violations against humanity. He did not spare his own countrymen who slaughtered large masses of palaeolithic people in Tasmania and turned it completely into whiteman's land. He says:

"they (Spaniards)were as destructive and reckless as the early British settlers in Tasmania, who shot at sight the palaeolithic men who still lingered there and put out poisoned meat for them to find".

ఒక స్నేహితుడు, హిందీ మహాకవి దిన్‌కర్ డైరీ, తెచ్చాడు. దినకర్‌కు జ్ఞాన పీఠం బహుమతి ఇచ్చింది. "ఈ డైరీలో దినకర్ నీ కవిత్వాన్ని మెచ్చుకున్నాడు" అని 288 పేజీ తీసి చూపించాడు. 1972 నం. ఆకాశవాణి వారి జాతీయ కవి సమ్మేళనంలో కాశ్మీరీ కవిత తెలుగు కవిత ఈ రెండే బాగున్నాయి అని వేర్కొన్నాడు దినకర్ అందులో. ఢిల్లీలో జరిగింది ఆ సమ్మేళనం. శ్రీ దినకర్ అధ్యక్షుడు. నా "పడవలు-తెరచాపలు" చదివాను ఆరోజు. సభానంతరం దినకర్ ప్రత్యేకంగా దగ్గరకు వచ్చి గాఢంగా కరచాలనం చేశాడు నాతో. నా అడ్రసు అడిగి వ్రాసుకున్నాడు. మాట్లాడిన 10, 15 నిమిషాలూ నన్ను గురించిన ప్రశంసతోటే గడిచింది. మరునాడు మేమున్న అశోక్ హోటల్లోనే మోరిషస్ ప్రధాని సర్ శివసాగర్ రాంగులాం మన ప్రధాని ఇందిరా గాంధీకి విందు ఇచ్చారు. శ్రీ రాం గులాంతో మాకు నన్నిహితంగా స్నేహితం. నేను, ఇందిర, బి. కె. రావు గారు వెళ్ళాము. అక్కడ కూడా దినకర్ చాలా ఆర్ద్రంగా మాట్లాడాడు. రాంగులాం ఇంకా వాళ్ళ విదేశ వ్యవహారాల మంత్రి గైతో ఇత్యాది మోరిషస్ మిత్రుల హార్దిక సంభాషణల్లో ఆ రాత్రి హాయిగా గడిచింది.

O suffering my faithful eompanion, pardon me for my neglect. You open the flood-gates of truth to the fools and the ignorant men that dope themselves with luxuries and comforts and lose sight of realities. O suffering, thou art light. Thou art truth.

Logic is to be used for self-disciplining and tolerance for dealing with others. Logic to deal with others is disastrous. And tolerance to deal with ones own self is degenerating.

Artist is forever lonely. As he comes, so he goes without a whisper a word of support or solace- The one agony of his life is that he is scarcely understood by anybody in his surroundings. His idea at the moment of creation is unintelligible even

to his ardent admirers. Thus even the celebrated artists are never fully assessed. That very idea of his which is ever in the limbo of oblivion, unknown and unfelt by anybody, becomes his cross. By his own mind, his own likes and dislikes, his sentiments and suseptibilities he makes his cross with his own hands.

సుమేరియన్ నాగరకతకు చెందిన గిల్గమేష్ ఇతిహాసం క్రీస్తుకు పూర్వం 3000 సం. నాటి దన్నారు. ఈజిప్టు ప్రపంచంలో నాగరకతకే జన్మస్థానం అన్నారు. మన ఋగ్వేదం మాత్రం B. C. 1500 అన్నారు ఈ నాడు చరిత్ర కారుల పరిశోధనలూ వైద్య విద్యా పరిశోధనలు ఒక్కలాగే ఉన్నాయి. నెల రోజుల క్రితం సూర్యకాంత పువ్వునూనె మనిషిని గుండెపోటు రాసీకుండా రక్షిస్తుం దన్నారు. నెల తిరక్కముందే ఆ నూనె లివర్ కేన్సర్ తెస్తుందంటాడు. అంటే మనిషి ఈనాడు గుండెపోటుతో చావడమో లేక లివర్ కేన్సర్‌తో చావడమో, రెండేమార్గాలు; బ్రతకడానికి మధ్యేమార్గం ఏదీలేదు. ఇట్లాగేఉన్నాయి ఈ చరిత్ర తారీఖులు కూడా, కాళిదాసు గుప్తుల కాలంవాడు 10 వ శతాబ్దంలో వుట్టాడు చచ్చాడు అంటాడు. నాలుగు రోజుల తర్వాత క్రీ. పూ 2. వ శతాబ్దం వాడం టాడు. బుద్ధి ఉన్న వాడెవడూ ఈ తారీఖుల్ని అంతగా పట్టించుకోడు.

It was while reading Gandhi's, "My Experiments in Truth", I realized that fact is stronger than fiction. Gandhi's auto-biography was more interesting than the most interesting of the novels or stories I have ever read. It is significant to note that this great work has compelling power to bring about a voluntary transformation in the reader from within. Without this Power, all literature is futile.

ఈ రోజుల్లో అందరు మానవులకూ తిండీ బట్టా ఇల్లూ ఉండాలి, అందరూ సమానమే అనే మాటలతో ఎవరికీ భేదాభిప్రాయం లేదు. కనక ఈ మాటలు ఎవరి ప్రయివేట్ ఎస్టేటూ కావు. అందరు కవులూ అవే రాస్తున్నారు- కొత్తవి రానే డొక్కఋద్ధి ఎవడికీ లేదు గనక. కానీ మాళ్ళు రాస్తున్నది కవిత్వమా అన్నదే ప్రశ్న ఈనాడు. వాళ్ళేమి రాస్తున్నారో దాంతో ఎవడికీ వివాదం లేని

ఈ రోజు సాహిత్యంలో ఒక చారిత్రక నందర్భం; నీవు రాస్తున్నది కవిత్వమా కాదా అన్న ప్రశ్న ఒక్కటే సమాధానం కోరుతున్న ఈ నందర్భం దొంగకవుల పాలిటి మరణ దినం.

తన Socialist Verse ఉపోద్ఘాతంలో Alan Bold ఇక్కడే అంటాడు,

"I personally do not believe that a socialist will automatically produce a greater work of art than a politically apathetic artist."

కవిత్వం రాజకీయ సిద్ధాంతాలకోసం చదవము. అదే దాని పరమార్థం అయితే మార్క్స్, జైప్రకాష్ నారాయణ్, పుచ్చలపల్లి సుందరయ్య వీళ్ళంతా మహా కవులనిపించుకోవాలి. నిజంగా ఆ సిద్ధాంతాలకు వాళ్ళే ప్రమాణం, కవులు కారు. కానీ ఆ సిద్ధాంతాల్ని కవిత్వంలో చెప్పాలంటే కవులే కావాలి. మార్క్స్ ప్రభృతులు ఏమీ చేయలేరు. ఈ సత్యం తెలుగు దేశంలో సాహిత్యవాదుల కంటే రాజకీయ వాదులకే బాగా తెలుసు అనుకుంటాను.

కవిత్వాన్ని కవిత్వంకోసం చదువుతాము కానీ రాజకీయ సిద్ధాంతాలకోసం చదవము. అందులో కవిత్వం లేకపోతే దాని జోలికిపోము, దాన్ని మన జోలికి రానీము కనక T. S. Iliot అంటాడు.

"A political association may help to give poetry immediate attention; it is inspite of this association that the poetry will be read, if it is read tomorrow. Because unless the political matter is humanized and transformed into poetry, it deserves to be forgotten".

Perhaps there is no God. Otherwise how to account for my utter helplessness. Fate is dragging me to the alter of suffering and any amount of my wailing and resistence is rendered utterly useless.

When God can not help against fate, man should learn to take suffering rather than seek the help of God foolishly. So I rebel against the idea of God.

My time :

I do not know what time is, plainly speaking, in the sense in which it has come to stay in the jargon of westernised intellectuals. I do not even know exactly what that literature of the Vedic and Puranic periods of India which overflows on the

subject of Time, means, though I cannot say I do not derive some sensory satisfaction listening to those sounds and sentences which are ingrained into the marrows of my bones. Perhaps this state, apparantly physical in nature, is also poised on the intellectual precipice. Yet, I do not know what it is, honestly.

I can say this much, Time to me is something which is intertwined with my life. I cannot look at it separately, though I can do an intellectual excersice to try and disentangle it from the intricacies of my personal experience and sketch out its contours atleast roughly.

All that I am at this point of life, good and bad, I was also then at the point of birth, but like a seed. Life takes time to manifest its details or rather I take Time to manifest my details. This Time and those details are inseparable, irretrievable and immutable. Time in the absolute sense may not exist like matter or energy. It is our conception to understand the manifestation of the details of our experience, which I may, for convenience, call occurances. The gaps between occurances is comprehended by human mind as Time; their irretrievability and immutability lend them a sense of Time. The crucial element in time is its irritrievability-cum-immutability.

Occurance is the other form of change and change is the life breath of creation: so creation, is interlinked with Time inexorably. That is why a seed cannot show its colours instantly at the point of its being 'seed' except after passing through the occurances of becoming plant, then tree, then flower, and then fruit, so on. Then the fruit closes one generation, one book, and passes on its interest to the next generation opening another book, contents again remaining the same yet revealing a new poem, in new colours. Whole of creation is thus a library of occurances. In this way, goes on the eternal story of creation which is a rigmarole to the subtle eye and a most colourful legend to the involved mind.

In this analysis of Time, which is essentially a physical phenomenon, we see the occurance which is the basic unit of Time, existing on two legs, the Space and the Time; because no occurance can take place except in terms of these two. Even in far off galaxies beyond the comprehension of man this is bound to be. This is a universal phenomenon so to say. An occurance is

to be located in point of Time and Space for the complete human comprehension.

In the common man's understanding the measuring rod of Time could be anything that moves along Space. So it is motion transmuted into periodicity of occurances that forms the basis of the common measure of Time, a flowing stream or a sand flowing through a crevice could be used for the purpose. But man took the motion of the celestial bodies as the infallible yard-stick.

The subjugating power of Time is some thing that can be understood only passing in the process of Life. A historian who could visualise this secret of the moving phenomenon of human occurances, would make a really competent writer of history because he could cull out the meaning of occurances in History. Man's life is ultimately his struggle with Time, it is his 'Will to Be' that predominates in Man. But Time supercedes that will and subjects him to the process of Becoming, Time being the duration between Being and Becoming. Time and the creative force of the universe are two faces of the same force. Time is therefore insurmountable to all things in the universe, "Kaalohi durathikramaha" (Valmiki).

To explore the relationship of Man and Time is perhaps a more interesting escapade of the thinking mind than the unfruitful exercise on 'Time Absolute', which, to me seems to be the figment of an overworked imagination. Man's natural tendency is to function to produce occurances. Here comes the question 'what is the relationship of man with the occurance'? I would illustrate this with the case of a sculptor. He has a point to reach in his medium, stone or plaster any material of his choice. The 'point' is his conception of a certain form. He works on the medium to produce it that is to say to reach that point. From the starting point of his work to the final point of his arrival, his journey is one of search. He keeps on working out various forms and tallying them with 'that form' which is in his mind. They keep failing him and finally he reaches that point where the external form and the internal form agree. Then that object of search is found and the journey ended. Some may reach that point and some may not, that is another matter.

At this stage a variety of questions arise why can't the sculptor produce the intended from instantaneously, abolishing the Space–Time–Continum between the points of starting and reaching. If he cannot abolish it, then, is it the Space–Time–continuim or the sculptor that is the cause of the occurance of the intended form? Then what about his tools? Could he produce it with his bare hands; and then the last but not the least, how could he get the conception of the form itself. Was it not the effect of the thought–pattern which he received genetically from the culture and civilization of the society to which he belongs, together of course with his personal characteristies which are again the by products of and subordinate to the predominating force of Social characteristics.

Here it will be more interesting to transpose this illustration to man, say to cerain individuals like Shankara, Alexander, Lenin or for that matter even God. Lenin had a dream. He worked to achieve it in reality; the USSR was born. Now the questions are, is it Lenin that is the architect of the USSR? USSR was not his dream; it was originally the dream of Marx; Lenin did not even conceive it, then why was it achieved only in 1920and not in 1917? Why he failed in his earlier attempts? There were several other figures in combination with him in the struggle to achieve it; suppose they were not there and he was alone. And then suppose Lenin was born a hundred years before the date of his actual birth Could he have sculptured USSR into its existence, even then? Similarly suppose Alexander, the Conquerer of lands between Egypt and Indus, was born in 1961; could he have had the same achievements? Why these people removed from the context of time and circumstances, are not the same. What are these circumstances? Are they not the developments of Time? The intricate causes which produce these results, are very often beyond the ken of human understanding, perhaps due to the biological limitations of the human mind.

In an analysis like this, man is reduced to the position of playing a relative role, as he cannot arrogate entirely to himself the achievements of history, though at that moment of time he seemed to be their architect. Everything seems to occur on its own by the imperceptible force of some insurmountable unknown agency, whether you like it or not. Let us take God; you sow a

seed in the soil and wait for some time for the plant to come and the plant to grow into a tree and bear fruit-why should you have to wait for the fruit for such a long time? Can not God produce the fruit at the point of seed being seed without becoming tree?

ప్రజలు ఎవరు? మొహంమీద మొహం పెట్టి ఆవులించేవాళ్ళు; మనమీద దగ్గేవాళ్ళు; హోటళ్ళలో చిన్న చిన్న గదుల్లో క్రిక్కిరిసి కూర్చుని, సిగరేట్ల పొగలో మునిగి పోయి, ప్లేట్లమీద చంచాలతో నీచమైన చప్పుళ్ళు చేస్తూ తింటూ ఉండేవాళ్ళు;- దేనికోసమో ఓట్లిచ్చేవాళ్ళు, డబ్బుకు గడ్డితినేవాళ్ళు, ప్రతిదానికీ భయపడి పారిపోయేవాళ్ళు; అన్ని అన్యాయాలకూ నోరుమూసుకొని పడిఉండేవాళ్ళు- ఇలా ఎన్నో ఉన్నాయి వాళ్ళ లక్షణాలు; అనిర్వచనీయమైన ఒక ముడి పదార్థం వాళ్ళు. గోధుమపిండిని మనం వాడుకున్నట్లు వాళ్ళని వాడుకుంటారు రాజకీయ వాదులు.

కానీ వాళ్ళలో ఒక భగవదంశ ఉంది. సామూహికంగా ఉన్నప్పుడు అది కనిపిస్తుంది. అప్పుడు వాళ్ళ ఆలోచనలు కూడా వ్యక్తిగతంగా ఉండవు; ఒక సామూహిక స్పృహ ఒక నూతన చేతనని రగుల్కొల్పుతుంది. వాళ్ళు ఆ దశలో ఉన్నప్పుడు ఎంత ఎత్తుకయినా వెళ్ళగలరు. చరిత్ర సృష్టించగలరు. ఎవడో ఒకడు సూత్రధారుడు కావాలి దీనికి. సృష్టిలో మనిషి ఉత్తమ పరిణామస్థాయి చేరే వరకు ప్రజలకు మహానుభావుల నాయకత్వం తప్పదు.

ఆర్థిక సమానత, సాంఘికసమానత, సుఖశాంతులు లభించడంలో సమానత, అవకాశాలు లభించడంలో సమానత-ఇలాంటి సమానతలు ప్రజలకు లభ్యం కావాలి. అంతే కానీ మనుషులంతా సమానం అంటే బుద్ధి బలంలో కాదు. గాడిద గుర్రం ఒకటే అనే సమానత ఇప్పుడు మనకు అపకారమే చేస్తుంది. మార్క్స్ గానీ లెనిన్‌గానీ ఆ మొదటివి ప్రతిపాదించారే గానీ రెండోది కాదు.

గుళ్ళో రాతిమీదికి దేవత ఆవాహన అయినట్లు నారాయణరావు మీదికి గాన దేవత ఆవాహన అయినప్పుడు ఆయనకు మొక్కాలని నా చేతులు లేస్తాయి.

The earliest temples in Andhra are exactly the same as those in North India, particularly of the Puri type in Orissa. The very ancient temples of Alampur on the banks of Tungabhadra near

Kurnool must be seen by everybody to realize this fact. Then in Mahanandi also, behind the Sanctum Sanctorium we see small structures in stone, standing to this day, which are like toy-temples, epitomes of the Alampur temples. The styles of even Halebid and Belur in Karnataka and Ramappa in Andhra are only extensions of the north-western styles of temple-building in India. It may be noted that the temples of Alampur and Mahanandi seem to be conversions from Buddhism.

I was surprised to see while going to the village, Dyvamdinne in Kurnool District, in another village a comple of miles from there, a Jain temple clearly converted into Siva temple. My friend who was coming with me showed the Jain idol thrown on the side of the village tank and said that whenever there is drought, the villagers go to the idol in large numbers and spit on it with the belief that rains will come if that ritual is observed!

దుఃఖాన్ని సుఖాన్ని కన్నిటిని వన్నిటిని అన్నిటిని అందంగా ఆనందంగా చేసే ఇంద్రజాలం కవిత. పట్టుపురుగు తనలో నించి తానే సిల్కుదారాన్ని బయటికి తీసినట్లు కవి తనలోనించే అందపు దారాలు తీస్తాడు, ఆ ఇంద్రజాలం అల్లుతాడు.

I am Beaudelaire reborn, come from distant shores.

ఈ గాలి పల్చగా సురభిళంగా మధురంగా స్ఫాటికంగా ఉంది. నిర్మలాకాశంలో మిళితమై పోయినట్లుగా ఉంది. సర్వజీవరాసులూ ఆడుతూ పాడుతూ ఎగురుతున్నాయి పచ్చటి ఈ కొండలోయల్లో. ఆకులు ఆడుకుంటున్నాయి. కీటకాలు ఆడుకుంటున్నాయి. పక్షులు ఆడుకుంటున్నాయి. చివరకు రాలిన ఆకు కూడా నేలమీద పడేముందు గాలిలో చిలిపిగా ఆడుతూ పడుతుంది.

It is seldom realised in this country that translation has a very crucial role to play in building the modern world. Consciously and unconsciously on various planes of activity and thought, our world is fast evolving into a single family of intellectual and cultural unity. Several literatures and cultures flow like several rivers, inter-mingle and merge into the vast sea of humanity. West is the vanguard of the modern world. Though the west includes different peoples speaking different languages it has evolved into one intelle-

tual unit. So much so human throught either in philosophy or science orhistory or literature is the common wealth of all the peoples of the west today, not a patchwork of different odd bits, belonging to different countries pieced together. Countries in the West have produced knowledge on the basis of universal conception and have acquired a certain universal consciousness; they are on the road to world literature.

The phrase modern poetry in the West does not signify the poetry of any single country. It brings into its range a whole panorama of various poets of various countries from Mexico to Moscow. Today the modern world welcomes into its fold the new star rising on the horizons of the dark continent the NEGRITUDE, the brotherhood of African poets.

A civilised people tend to eliminate State from society. Who would let a government boss over them unless they are primitive and crude human material. The ultimate goal of mankind is certainly to abolish the State, root and branch. The Concept of world government, the United Nations Organisation and similar other ideas appearing in modern times are only perhaps the first rays of that distant dawn.

I personally consider the best form of government is the least interfering in the lives of people. Consequently the welfare State being the most interfering is the most monstrous form of government.

శాకుంతలంలో కామం కంటే కామ నిగ్రహం వస్తువు అనాలి. ఆంధ్ర ప్రబంధాల్లో కామం శృంగారంగా భావింపబడడంచేత ఆ సాహిత్యం కలుషితం అయింది. శృంగారరసం ఏదయినా, అసలు ఆ రసానికి అన్ని రసాల్లో అగ్ర స్థానం ఇవ్వడం ఒక గొప్ప పొరపాటు.

In the Peri Hypsous of Longinus there is a quotation from an unknown author to describe the everlasting fame of a poet, it readss: 'As long as rivers run and tall trees flourish'—

This was also quoted in Plato's Phaedrus. To my mind this sounds like the welknown shloka of Ramayana 'Yaavath sthaas-yanti girayaha' etc.,

India Centre of old World

It is interesting to watch the progress of the ever-expanding science of antropology. Early finds of the anthropological field were confind to Europe, as the research work was mainly restricted to Europe and its vicinity. For example the theory of HESPEROPITHECUS is based on the molar tooth found at Nebraska, and the theory of NEONDERTHAL men is based on the finds of the place NEONDERTHAL which is now modern France. Theories, concieved of until then had to be revised when they discovered the Jaw Bone, a part of the skeletel remains of a giant size human body in Java; this was attributed to what the antropologists described as PITHICANTROPUS ERECTUS (walking-apeman). Later came the discovery of

skeletel remarins of the Hiedelberg Man and Piltdown man and those of the Rhodesian skull and then the Chinese Cave skeletons, all of which kept on changing and expanding the antropological pages of man's story.

In a context like this where the out-standing importance of the contribution of the Mohenjo-daro Harappa excavations is not fully realised, it would be appropriate to voice my feelings of anxiety for the safe preservation of the historical places and monuments all the world over. It may be realised that the excavations revealing the ancient cultures may not be of any interest or may be even of adverse interest, to the Governments and the peoples of the lands in which they are located. Further there is the possibility of these valuable evidences being tampered with, or destroyed totally to wipe out every credulous record. It may also be that the concerned governments may not have sufficient funds to maintain and preserve them in good condition even though they may have interest. So I suggest that all such places of excavatios and monuments should be taken over by a world body of the stature of U.N O. itself, under their direct authority for the preservation of the story of civilisation and look after their maintenance and the various concerned governments may be required to contribute to a general fund to be raised and administered by such a body for their maintainance. Because history belongs to the world and not to a particular sect or people or country.

It is interesting to note that the important role played by the language of Sanskrit in throwing light on the History of the Ancient Peoples, between India and Europe, is scarcely realised either in India or outside. Though it is only a matter of one or two centuries, it has receded into the pages of forgotten history. Prior to the discovery of Sanskrit and the other ancient languages of India, the frontiers of western knowledge about Man's Story were considerably limited, and the whole edifice of world history revolved round Greece and the Hebrew language, which they considered as the parent language of the world, that broke up into a diversity of tongues due to a curse of God against the tower of Babel. Later, towards the end of the 17th Century and the begining of the 18th Century after the discovery of Sanskrit, the Western World was inclined to believe that Sanskrit, was the

parent of the languages of the world, until Sir William Jones, President of the Asiatic Society of Bengal conclusively showed that Sanskrit along with other languages of a certain uniform character, like Greek and Latin had a common parent language, from out of which these languages branched off at a later date. By the same time that unparalled work of Panini the Grammer of Sanskrit Language, with its extra-ordinarily brilliant analysis of the language and the etymological derivations of words and that profound conception of 'roots' of verbs, has sparked off a tremendous idea, later on called the Science of Comparative Philology. E. J. Rapson, Prof of Sanskrit at the Cambridge University in his book "Ancient India" observes,

"The Science of Comparative philology which received its first impulse from the study of Sanskrit, represents by no means the least among the intellectual triumps of the 19th Century". He further says "such were the first fruits of the study by the Europeans of the Classical Language of Ancient India, a complete revolution in our conception of the nature of human speech and the recovery from the past, of some of the lost history of the peoples who in historical times have played a predominant part in the civilisations of both India and Europe." The studies of Franz Ropp, The Founder of Comparative Philology stirred the Western mind and the work consequently done in the field of comparative Philology illuminated the dark past of the ancient peoples between India and Europe revealing a picture of cogency in the histories of their culture and civilisation.

An imaginative and well informed student of Indian History who is familiar with the trend and spirit of modern approach to world History, can visualise that the peoples of the ancient world were not living in isolated geographical or political boundaries working their own separate ways of life without taking from or giving to others. Looking at our ancient scriptures, the picture one gets, is that the ancient world was not split up into separate countries in the rigid sense in which it is understood in the modern or mediaeval times. There must have been free intercourse of peoples, all of them consciously or unconciously participating in the combined enterprise of the great human drama. That is why we find Indian Puranas talking of distant lands and distant peoples in an unrestrained and homely fasion just as they

narrate their own stories and talk of one Dharama for all of them. It is said of 'Nala', the great legendary Emperor that he belonged to Nishadha which is supposed to be modern Turkey. Attempts made to locate various cities and towns, rivers and mountains mentioned in the Indian Mythology started leading to lands far beyond the boundaries of modern India.

In a picture of the ancient world like this, India seems to be the centre of human activity. One who can perceive into the inner forces of the story of mankind can read the great historical trend of a culture or a civilisation emerging from a centre of human activity tending to go round and envelope the whole world. That is how we can account for the many common features of a particular time spreading all round the world. For example costumes, manners of social life, government, warfare, marriage, priesthood, Construction of houses, cities, and planned towns and things such as these, had by and lage a certain commonness, a certain similarity among them, all over in the ancient world. From Egypt to India passing over Mesopotomia, Sumeria etc. we find kings thrones, palaces, priests, dieties, chariots, wars, legends etc; all most the same. Similarly today Europe is the centre of human activity from where the modern civilization ensues and spreads round the globe. So Just as the modern world belongs to Europe, the ancient world belonged to India.

బాధవడకుండా ఉంటే చెపుతాను–కాదు బాధవడ్డా చెప్పాలి–ఈనాటి కవులు (బిరుదులు సంపాదించినవాళ్లతో సహితంగా) రాసే కవిత్వానికీ దినపత్రికల్లో కనిపించే రిపోర్టులకూ అట్టే తేడా కనిపించదు. రెండూ సామాన్యప్రజల బాధలూ గాధలూ సమానంగా ప్రతిబింబిస్తున్నాయి. రెండూ స్పష్టమైన అకృత్రిమమైన భాషలో రాయబడుతున్నాయి. రెంటికీ ప్రజాదరణ మెండుగా ఉంది; కనక రెంటికీ ప్రజాకవిత్వమనో అభ్యుదయ కవిత్వమనో అనడానికి తగిన యోగ్యత ఉంది. అయితే నా దురదృష్టమేమిటంటే నాదృష్టిలో ఆ రెంటికీ తేడా కనపడక పోవడం కనపడే అదృష్టవంతులు అదృష్టవంతులు. అదృష్టం సాహిత్యానికి పర్యాయపదమయింది నేటి తెలుగుదేశంలో.

మనం రాసింది కవిత్వం అవుతుందా అవదా అనే ఆలోచన లేకుండానే రాసిందంతా కవిత్వమనే దృఢవిశ్వాసంతో, దాన్ని ఏదో ఇచ్చే ఒక నెచ్చెనగా

చేసుకుందామన్న దృఢసంకల్పంతో కవిత్వం రాసేవాళ్లు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొస్తున్నారు. ఈ వర్తమాన భయంకర సాహిత్యాన్నంతా చూచి సాహిత్య సమరాంగణసార్వభౌముడు గోపాలచక్రవర్తి ఏమన్నాడంటే- ఆంధ్ర సాహిత్యాన్ని పురాణయుగము, ప్రబంధయుగము, దక్షిణాంధ్రయుగము అంటూ చేసే విభజనకంటే, మంచినీళ్లగ్లాసుమీద మూతబెట్టుకోనుపయోగించే గ్రంథాలు, కిటికీతలుపులు కొట్టుకోకుండా అడ్డుపెట్టుకోడానికి ఉపయోగించే గ్రంథాలు, తలగడగా పెట్టుకోను ఉపయోగించే గ్రంథాలు- ఇల్లా విభజిస్తే మరింత సహేతుకంగా ఉంటుందంటాడు ఈ హేతువాదయుగంలో. ఈ తెలుగుదేశపు సాహిత్య గ్రీష్మంలో శాస్త్రి ఒక గొప్ప చలివేంద్ర. అందుకే అక్కడుంటాడు శేషేంద్ర.

అసలు మనిషికి సిగ్గే భూషణమనే నాగరకతా సిద్ధాంతం నాశనమైపోయింది. కనకనే రాసింది బాగుందా, లేదా బాగుండకపోతే ఎవరన్నా ఏంటే ఎట్లాగా, మొహాన ఉమ్మేస్తారే అన్నభయం లేకుండానే రేడియోల్లో సభల్లో చదివేస్తున్నారు, పత్రికల్లో వేసేస్తున్నారు.

ఇక వినేవాళ్లసంగతి చెప్పక్కర్లేదు- వాళ్లూ చాలా గొప్పవాళ్ళు. కవిత్వం అంటే ఏమిటో తెలుసుకోడానికి 'ట్రైంవేస్టు' చేయలేని మహానుభావులు, సాహిత్యం మీద అభిరుచి ఉంటే ఎందుకయినా మంచిదనుకునే ప్రజానాయకులు, మరేపని లేకపోతే నరదాగా కాలక్షేపం చెయ్యవచ్చు అని వచ్చే వినోదప్రియులు. వీళ్లే మనకు తరచుగా కవిసమ్మేళనాల్లో తారసిల్లే ప్రజలు. అసలు నిజమైన కవిత్వాన్ని వీళ్ళు గుర్తుపట్టలేరు. ఎందుచేతనంటే కవిత్వం ఆషామాషిగా వచ్చేది కాదు కనక, ఒక తదేకదీక్షతో చేసే ఉపాసనచేతనే సిద్ధించే విద్య కనక- అంచేత ఈ కాలపు అయోమయకవిత్వంలో అచ్చుతప్పుల్లాగా ఈ సభల్లో వీళ్లూ ఉంటారు. ఉన్నందుచేత ఆక్షేపణాలేదు. లేనందుచేత ఆదాయమూలేదు. కనకనే ఎక్కడయినా ఒక బజారుమూర్ఖ వాక్యం రాగానే చప్పట్లుకొడతారు. ఒక కుకవో అకవో ఒక చొకబారు జోకువేస్తే హర్షధ్వానాలు చేస్తారు. దీనికి కవిత్వ మెందుకు? ఏ గారడీవిద్యో లేక కామిక్కో మేజిక్కో ఏదో చేస్తే సరిపోదా? కవిత్వం పేరెందుకు పాపం. కానీ ఇవే కవిసమ్మేళనాల్లో కనిపించేదృశ్యాలు. నిజమైన కవిత్వం చదివితే నీరుకారిపోయినట్లు కూర్చుంటారు నిర్వికారంగా. ఇక చదివేవాడు ఒక నిమిషం చదువుతాడు రెండునిమిషాలు చదువుతాడు మూడో

నిమిషం వచ్చేసరికి, ముదనష్టపుకవిత్వం ఎందుకు రాస్తున్నట్లు ఎందుకు ఇక్కడ వీడుస్తున్నట్లు అని ముడుచుకుపోయి కూలబడతాడు.

అసలు పిళ్లు ఎట్లాడున్నారంటే- పచ్చలు వజ్రాలుపొదిగిన ఒక అందమైన అంగుళీయకాన్ని ఆఫ్రికా అడవుల్లో వదేశామనుకోండి, ఆ జనులు దాన్ని చస్తే ముట్టుకోరు, తొక్కుతూ నడిచిపోతారేగాని ఏమిటిది ఎక్కడిదిది అనుకోరు. వాళ్ళ అన్నకోశ పరిమితజీవనవిధానంలో దానికి ఏస్థానమూలేదు కనక అది వాళ్ళని ఏవిధంగానూ ఆకర్షించలేదు. దాన్ని అంగుళీయకమన్నా ఆలుగడ్డ అన్నా ఒకటే వాళ్ళకి– బహుశా ఆలుగడ్డ అంటే హాయిగా ఉంటుంది వాళ్ళ ప్రాణానికి; ఈనాడు తెలుగుదేశంలో కవిత్వం ఆఫ్రికా అడవుల్లో ఆ అంగుళీయకంలా ఉంది మరి. కవిత్వం అంటే ఇదయ్యాబాబో అదికాదు అని ఒక పొలికేకవేసే మహోద్యమం ఉవ్వెత్తుగా లేవవలసిన అవసరం వచ్చివడింది దేశంలో. లేకపోతే కవిత్వం గతిలేనిదయిపోతుంది.

ఆకలికవిత్వంరాయి ఆవకాయికవిత్వం రాయి, పద్యంలోరాయి, గద్యంలో రాయి, సీకు చేతనయిన మార్గంలో నీకు చేతనయింది ఏడుప్ మాకు తగాదాలేదు కానీ నీవు అసలుకవిత్వం రాయాలి- ఇదీ ఈనాడు తలయెత్తే ప్రశ్న. ఈ ప్రశ్న గురించి స్పృహ ప్రజల్లో రెచ్చగొట్టబడాలి. నిజమైన కవితాభిమానుల కర్తవ్యం ఇదీ ఈనాడు. కవిత్వం రాసే విధివిధానాలమీద పట్టుదలలు వదలిపోయిన ఈ రోజు కవిత్వం రానేవాళ్ళకి మరింత ప్రమాదం ఏర్పడిందేగానీ మరింత సౌలభ్యం దొరికిందనుకోడం పొరపాటు.

కవిత్వమంటే పద్యం కాదోయ్ అని వచనకవిత్వంవాళ్ళు పద్యకవిత్వంవాళ్ళని ఆక్షేపించారు ఒకప్పుడు. ఇప్పుడు అదే వాళ్ళకూ వర్తింపబడుతుంది. కవిత్వం అంటే వచనం రానినంతమాత్రాన చాలదోయ్అంటున్నారు. కవిత్వంలో కేవలం నినాదాలమీద ఆధారపడేవాళ్ళకు ఇది భస్మాసుర హస్తమయిందన్నమాట. ఈ వెధవ ఛందస్సుమూలానగానీ లేకపోతే మావాడు బ్రహ్మాండంగా కవిత్వం రాసి పారేసేవాడు అనే అవకాశం పోయింది. ఈనాడు పద్యమే అడ్డువస్తోంది మనవాడి ప్రతిభకు అనే దొంగవేషాలు వేయడానికి పిల్లేని రోజులువచ్చాయి. వచనంలోనేరాయి ఏం ఫరవాలేదు, కానీ కవిత్వం రాయరా అని బెదిరించేసరికి ముసుగు వీరుల నిజన్వరూపాలు బయటపడే ప్రమాదం వచ్చివడింది. ఇది ఒక చారిత్రిక సన్నివేశం తెలుగు కవితారంగంలో. దీన్ని గుర్తించాలి మనం.

ఈనాడు కవిత్వం కానిది కవిత్వంగా చలామణీ అవడానికి లభించిన నదవ కాళ్లాల్లో ఒకటి వచనకవిత్వం రెండోది అయోమయత్వం మూడోది అకాడెమీ ఆధిపత్యం. ఎంత అయోమయంగా రాస్తే అంత వచనకవిత్వం ఆవుతుందని చాలామంది మహా'కౌస్' కాగితాల వరిశ్రమకు చాలా శ్రమకలిగిస్తున్నారు.

కానీ ఈ అయోమయ కవిత్వానికి ఆదిపురుషులుగా అవతరించిన ఆంధ్ర మహాకవుల వంశవృక్షానికి మూలపురుషులు ముఖ్యంగా టి. యస్. ఇలియట్, డైలాన్ థామస్‌లు. సరే ఎవర్ని ప్రమాణంగా పెట్టుకున్నా అసలు కావలసిం దేమిటి- ఏదో ఒక విద్యలో ప్రావీణ్యం గడించడం. కవిత్వం అంటే ఏమిటో తెలుసుకోకుండా, ఇక్కడివాళ్ళవిగానీ అక్కడివాళ్ళవిగానీ మహాకవుల రచనా శిల్పమర్మాలు పరిశీలించకుండా, గ్రహించకుండా, ఒకడు కవితావిద్య పొంద గలడా ? అనేదే ప్రశ్న. ఏ శిక్షణా లేకుండా ఏచదువూ లేకుండా కవిత చెప్ప డానికి- అందులో పితామహుడూ, పిత పితామహుడూ, అవడానికి వీడంత అసాధారణప్రతిభాసంపన్నుడా? వాడురాసింది చదివితే బుద్ధిమంతులకు ఆముదం శ్రాగిన ఎఫెక్టు వస్తోందేమిటి? ఏమీలేదు. వట్టిప్రతిభ చాలదు ; అంతప్రతిభ వీరందరికీ లేనూలేదు. పోనీ ఆ ఇలియట్‌నయినా శ్రుణ్ణంగా చదివారా అంటే దానికేసాక్ష్యమూ లేదు. ఆ ఇలియట్ గొప్ప పండితుడు. ఇరయ్యో శతాబ్దానికి తిలకాయమానమైన జార్జిశ్యాంటాయనాకు శిష్యుడు. ఇలియట్‌లో కవిత్వంకంటే పాండిత్యం చెప్పుకోదగింది. ఆత్మనంయనం కవిత్వం అంటాడు. పూర్వమహా కవుల్ని విశేషంగా చదవాలంటాడు. బతికిఉన్న కవిశక్తిని చచ్చినకవులతో పోల్చిచూడాలి అంటాడు. (Poetry is the extinction but not expression of personality ... The living poet is to be placed among the dead poets to assess his poetic content...)

"కావ్యస్యాత్మా ధ్వనిరితి బుధైర్యః సమామ్నాతపూర్వః" అని ధ్వన్యాలోక కర్త చెపితే పాతచింతకాయపచ్చడి అన్నాడు మన గడ్డం మహాకవి. కానీ డైలాస్‌థామస్‌ని కవిత్వం అంటే ఏమిట్రానాయనా నీ అభిప్రాయం అని అడిగితే అతడిలా అన్నాడు-"కవితానిర్మాణశిల్పం అంటే నీవు రాసే వాక్యంలో కొన్ని ఖాళీలు కొన్ని రంధ్రాలు ఉండాలి; ఆ ఖాళీల్లో ఆ రంధ్రాల్లో చెప్పబడని అర్థాల ప్రతిధ్వనులు నిండాలి. వాక్యంలో ఈ చాకచక్యం ఉండాలి" అంటాడు. ("The best craftsmanship always leaves holes and gaps in the works of the Poem so that something that is not in the Poem can

creep, crawl, flash, or thunder in") మరి దీనికేమంటారు. ఒరే నాయనా: కవిత్వం అనే ఆత్మవస్తువు అడుగడుక్కీ మారేదికాదు. స్వరూపం మారుతుం దేమో కానీ స్వభావం మారదు. పాతకొత్తల భేదాలంతా దుస్తుల్లో ముస్తాబుల్లోనే కానీ గుండెకాయల్లోకాదు. గుండెకాయ గుండెకాయగానేఉంటుంది. అన్నిదేశాల్లో అన్నికాలాల్లో పర్వతాలు వుట్టినప్పటినుంచీ పోల్‌వేలరీ కలంపట్టుకున్నప్పటి వరకూ. ఆనాడు నన్నయ్య "నిండుమనంబు నవ్యనవనీత సమానముపల్కు- దారుణాఖండల శస్త్రతుల్యము" అంటే ఈనాడు గున్నయ్య "హృదయంలో వెన్నెలచేలు కన్నుల్లో నిప్పులవాన" అంటాడు. అది కాకపోతే మరొకటి ఏదు స్తాడు. కానీ ఎటుతిప్పనా మొత్తంమీద తాత్పర్యం అంతేగా.

డైలాన్‌థామస్ కానీ, టి. యస్. ఇలియట్ కానీ,- ఎందులో వారి ప్రతిభ పండిందో దాన్ని తీసుకోడు మనవాడు, ఏది తీసుకోగూడదో అదే తీసుకుంటాడు. వీడి గొప్పతనం అందులోనే ఉంది. టి. యస్. ఇలియట్ గొప్ప కవిగాడు, గొప్ప పండితుడు. ఇలియట్ కంటే గొప్పకవులు యూరప్‌దేశాల్లో చాలామంది ఉన్నారు. ఫ్రెంచి కవుల్లో చాలామంది ఆయనకంటే గొప్పవాళ్లే. అసలు నా కనివిస్తుంది- ఇలియట్ బ్రిటిష్ ఇంపీరియలిజం తయారుచేసిన ఒక వస్తువు. ఇండియాలో బ్రిటిష్‌వాళ్ళమూలంగా ప్రపంచాన్ని ఇంగ్లీషుద్వారా చూడడం ఇంగ్లీషువ్వారా కొలవడం అలవాటయింది. ఇంగ్లీషుద్వారంనుంచి చూస్తే ఇలియట్ ఆకాశం అంటే మహాపర్వతంలా కనివిస్తాడు. అట్లాగే ఫ్రెంచి కాలనీల్లో ఆ వలసదేశాల ప్రజలకి ఎవడో ఫ్రెంచివాడు మహాకవిగా కనివిస్తాడు. అట్లాగే దచ్చివగైరా. కానీ ఈనాడు ఇండియాలో మనం ప్రపంచంలో ఎక్కడాలేని గొప్ప సాహిత్యశాస్త్రానికి వారసులం అనే స్పృహతో ఇతర సాహిత్యాల్ని అవగతం చేసుకోవాలి. సాహిత్యశాస్త్రం మొదటినుంచీ ఉన్న ఈదేశంలో కవుల మీద రచనా విషయంలో మరింత బాధ్యత ఉంది.

పాశ్చాత్య సాహిత్యసంపర్కం మరింత ప్రమాదాన్ని తెచ్చిందేకానీ కుకవు లకూ అకవులకూ, ఆదాయమేమీ చేయలేదు. నిజమైన కవిత్వం చిత్తశుద్ధితో రాసే ఆ పాశ్చాత్యులతో వీళ్ళని పోల్చడం వీళ్ళకు డేంజరేగానీ మరేమీ కాదు. ఆసలు ప్రజల్లో వాడుకేమిటంటే వాళ్ళని వీళ్ళు కావీ కొడుతున్నారని దేశంలో కూడా కేంద్ర అకాడమీ, జ్ఞానపీఠ అవార్డు మొదలైన నూతన చారిత్రక కారణాలు మమ్మరంగా ముసురుకోవడంచేత భారతీయ భాషలు పరస్పర సాన్నిహిత్యం

పొందుతున్నాయి. కనక వీళ్ళని ఆ భాషల్లోవచ్చే కవిత్వంతోకూడా పోలుస్తాము. ఫలితం- ఈనాడు తెలుగువాడు ప్రపంచ కవితతోనూ తదితర భారతీయ కవితలతోనూ పోల్చి విలువకట్టబడే ప్రమాదం వచ్చింది. పోటి ఎక్కువయింది. ఈ జాతీయ అంతర్జాతీయ కొలతల్లో వీడు గజమవుతాడో దిగ్గజమవుతాడో, అడుగవుతాడో అంగుళమవుతాడో అదే వాడికీ తెలుగు జాతికీ ప్రతిష్ఠగానీ అప్రతిష్ఠగానీ తెస్తుంది.

In my poem the Telugu original Ritu Ghosh I can recall to my mind the force behind the poem was the awakenment of man, a new awareness of himself, a certain feeling to over-throw the burden of human suffering and an urge to fly off into the free. This is naturally in tune with the intellectual frame work of my distinguished friend and the result is we have her English translation of it before us today.

Translaiion of course has its own inherent handicaps. How a literal translation cannot necessarily bring out the spirit of the original is too welknown to be explained in detail. Naturally the translation has to keep in view the literary and the linguistic specialities of the language into which the original is translated. Consequently a certain amount of freedom becomes indispensable to the translator in moulding figures, phrases and expressions.

The translator in this case had the advantage of the author's presence to explain the subtle nuances of language and content of the poem and in the process of translation finally the poem acquired a new meaning.

Vedic Hinduism had no idol-worship. Its rituals were purely Yagjna and Yaaga. Temple-building, therefore, could not have been related to Hinduism originally.

India presents a confusion of cults and creeds all which later had und.rgone a fusion. The Tantras which seem to be mainly responsible for idol-worship, could not have been originally connected to the Vedic cult, due to the basic differences of their texture and technique. For instance, the Tantras enjoin chanting of the hymn silently inside and loud chanting, according to them is ineffective; whereas the vedas require chanting of thei

hymns aloud. That is why, their hymns are set to notation and the same Pattern of notations is adopted all over India and from times immemorial. There are numerous such differences between the vedic and tantric cults.

The details of the physical features of the vedic Gods like Indra, Varuna etc. are not described in the vedas as the Tantras describe every little detail of the Tantric Gods with Photographic accuracy. The Tantric cult requires that the devotee should concentrate his mind on the form of the deity which he is worshipping and a Dhyaana Sloka (a Verse) is given describing the form of the deity. The vedic cult has no counterpart for this. The tantric cult places before the devotee an idol physically, which the Vedic cult does not do. So idol-worship must have been a tantric graft intothe Vedic Hinduism after the fusion of the two. Their fusion could not have taken place prior to the advent of Jainism and Buddhism, who must have adopted the tantric techniques or rather sponsored them, during the Mahayana period to enhance their popular appeal.

I think Shakti cult must have been a very premitive cult intertwined with the indigenous populations of India and Tantricism must have been something of a sophisticated development of Shakti cult, both of which having their roots in the eldest layers of the foundations of Indian culture and Religion. This could be the the reason why Buddism had first exploited the benefits of using the tantric techniques to extend its appeal over large masses of common people, just as they adopted the popular tonguss of Prakrit discarding Sanskrit which confined itself to only higher sections of Society in those days.

After Buddhism and Jainism went into full swing of temple-building, the Vedic cult might have also fallen in line, only to survive. We may note that no Hindu temple in India is earlier than the Jain or Buddhistic temple. I have also a doubt whether the Hindu temple of India came, after Hinduism took to temple-building in the Far East. Because Sylvan Levi and other Scholars who have studied the temples in the Far East, report that there are temples in places like Bali Islands, where the temples do not have any idol insides, as the later temples either in those parts or in India, have. The Balinese people, it is reported, go to these deityless temples and start their worship first with inviting the

deity to come and seat himself on the carved stone-slab, vacantly kept in the centre of the Sanctum sanctorium. It is necessary to note here that these deities are Vedic and Semi Vedic but not tantric (the tantric Gods are more or less the same as the Puranic. The Puranas evidently came, after the fusion of Vedic and tantric cults was complete). Thus the transition stage of the period of fusion might have taken place in the countries of Far East where alone there was more Severe contending between the forces of Buddhism and Hinduism, than in India. In India, Buddhism seems to have vanished under the overgrowing power of Hinduism without considerable fight. And other forces like Muslim invasions also might have reduced the differences of Buddhism and Hinduism to mere formalities

Thus I think we can infer that Hindus in India must have started building temples only after Far East and that too after complete fusion of Vedic and tantric cults and the emergence of fulfledged Puranas.

ఈనాడు నాలుగు అందమైన ఉపమానాలు, వది అందమైన పదాలు కలిపి నంతమాత్రాన కవిత్వం కాదు. ఆరోజులు పోయాయి. Poetics లో చెప్పిన చెక్కిక్కుకు సరిపోవడం మూలంగా చెక్కికల్‌గా కవిత్వం అనిపించుకునే హక్కు సంపాదించుకున్నా లాభంలేదు. ఆమాత్రం కసీసపు చెక్కికల్ రూపమన్నా ఉన్న కవిత్వంకూడా తెలుగుదేశంలో లేకపోవడంచేత చెక్కిక్కునిగురించి ఉద్ఘోషించవలసిన అవసరం ఏర్పడిందిగానీ, లేకపోతే కవిత్వపు పరమార్థం చాలా గొప్పది. ఎంతో లోకానికి ఉపకారంచెయ్యవలసిన ఉత్తమసాధనం అది. నగర వీథుల్లో పోతున్నప్పుడో, ఏ నాలుగో అంతస్తుమీదినించి క్రిందికి చూచినప్పుడో, కనిపించే తండోపతండాలుగా కదిలిపోతున్న ప్రజాప్రవాహాన్ని చూస్తే, మన కవిత్వం ఎందుకు? వీళ్ళతో ఏసంబంధమూ లేకపోతే అని ఒక భావం తళుక్కున మెరుస్తుంది: కోటానుకోట్ల ప్రజలు బాధపడుతున్నారు ఈ దేశంలో, ఇతర దేశాల్లో ... ఈ బాధితలోకాన్ని సుఖమయంచేసే ఉద్యమ యజ్ఞంలో ఈ కవిత ఒక్క చిన్న సమిధ అయినా కాకపోతే ఏమిటి నా కలానికి సార్థకత: విస్తరి ముందు కూర్చుని నోట్లో ముద్దపెట్టుకోబోతుంటే, బయట ఆకలిగొంతు ఆర్తనాదంచేస్తే నోట్లో ముద్దపెట్టుకోడానికి మనస్సు అంగీకరించనట్లు,ప్రజాప్రవాహం

ఒకవైపు పోతూఉంటే కవితాప్రవాహం మరోవైపు పోతే ఎట్లా? కవయిన ప్రతి వాడికీ ఎదురయ్యే ప్రశ్నే ఇది.

ఊరంటుకొని ప్రజలు చస్తుంటే, రాజకీయవాది ఫయిరింజన్ తెప్పించడం, దానిమీద ఎక్కి గంతులెయ్యడం, ఆపనులకూ ఈపనులకూ వాళ్ళనీ వీళ్ళనీ పురమాయిస్తూ దిక్కులు దద్దరిల్లేట్లు కేకలువేయడం- ఇదంతా చూస్తే ఊరికి నిప్పంటుకోవడం వాడికి పండుగయినట్లు కనిపిస్తుంది; వాడు ఆ సందర్భాన్ని ప్రజాసేవకుడుగా రాణించడానికి ఒక గొప్ప అవకాశంగా వినియోగించుకుంటు న్నట్లు స్పష్టమవుతుంది. గడ్డంకాలి ఒకడు గంతులేస్తుంటే అందులో బీడి ముట్టించుకోటానికి వచ్చాడట మరొకడు ఇలాంటి పాత్రధారులే కవిత్వంలో కూడా ఉన్నారు. ప్రజాబాధనే ఇతివృత్తంగా తీసుకునేవాళ్ళలో ఎక్కువమంది ఆ బాధలపట్ల వాళ్ళ హృదయం ద్రవించికాదు. చచ్చేప్రజలు చస్తూఉంటే, వాళ్ల ఇతివృత్తాలతో కవిత్వమో కథో రాస్తూ ఈ మహాకవిమాత్రం చెక్కుచెదరకుండా అట్లాగే ఉంటాడు. ప్రజాకవి అనిపించుకుని కీర్తిశిఖరం ఎక్కి కూర్చుందామన్న ఒక లోకవంచన తప్పితే మరేమీ ఈ తెగలో కనిపించదు. చిత్తశుద్ధిఉన్న మహానుభావులూ కొందరు లేకపోలేదు. కానీ point ఏమిటంటే– ఈ మైనారిటీ వాళ్ళకంటే ఆ మెజారిటీవాళ్ళ ఆర్భాటమే ఎక్కువ. ఏదో కీర్తి సంపాదిద్దామనో, బహుమతులు సంపాదిద్దామనో, ఏదో ఒక స్వార్థకాంక్షతో కవిత్వపు పంచచేరిన వారే వీళ్ళు. ఇందులో జరుగుబాటు లేకపోతే ఏ సినిమావ్యాపారమో, రాజకీయ పార్టీపనో లేకపోతే ఏ మందులకొట్టు పెట్టుకోవడమో, ఇలాంటివేవో చెయ్య డానికికూడా తయారే. నిజంగా వాళ్ళు ఆ ఇతరరంగాల్లోనే ఎక్కువగా రాణి స్తారు; ఇందులో అనవసరంగా చేరి ఈ సాహిత్యోపజీవుల్ని చావగొట్టడం తప్పితే వారికి సంబంధించినవిషయం ఇక్కడ ఏమీ లేదు.

ఇదుగో వీళ్ళు కవిత్వంపేరుతో రాసే కవిత్వంలో వచ్చే భాషఉందే అది చచ్చేంత నవ్వొస్తుంది చదువుతూఉంటే. వాడికి ప్రజలు చచ్చినా ఈగవాలి నట్లుండదు, కానీ ఆకలిమంటలంటాడు, అగ్నిజ్వాలలంటాడు, వాడి దుంపదెగా, ఎంత ఆర్భాటం చేస్తాడో చెప్పడానికి వీల్లేదు అదంతా ప్రింటులో వస్తూఉంది, కవిత్వం అయిపోతూఉంది, మరి. గాలిలోఉంది ఆ ప్రభావం అంతా. వీడు నృష్టించాడొక భాష ఈనాడు. అది ఒక గొప్ప జార్గన్ అయి కూర్చుంది. వాడు గుండెలు బాదుకుంటాడే తప్ప, ఆ గుండెల్లో ఏమీలేదు ఫీలింగు. అంటే వాడు

వాడే వదాలు వర్థి డొక్కు-లన్నమాట. ఈ బ్రాండు కవులు ఏదో ఒకరాజకీయ ఉద్యమానికి తోకల్లా తిరగడమేగానీ సాహిత్యంలోమాత్రం వీళ్ళు ఎక్‌స్ట్రాలు. Robert Graves తన 'The Common Asphodel'లో వీళ్ళనిగురించి "Literary loose-ends are always anxious to acquire character and reputation by attaching themselves to a cause," అన్నాడు.

వీళ్ళు సృష్టించిన ఈ జార్గన్ కవితాగుండెకు గురిచేసిన గన్. ఈనాడేకాదు ఈ loose ends ప్రతి యుగంలోనూ ఉంటారు.

"ఏలర ఈ చలంబుడిగి ఏలర బాలర సొలమాలతీజాలములో" అనే భాషలో ఎంత జార్గన్ ఉందో ఎవరికితెలుసు? దీంట్లో దాంట్లో జార్గన్ లేదని చిత్తశుద్ధితో నమ్మేవాళ్ళు వేలకు వేలు ఆనాడూ ఉన్నారు ఈనాడూ ఉన్నారు. దొంగస్వాములవారూ కర్మసిద్ధాంతాన్ని గురించి ప్రసంగిస్తాడు ఎవడు దొంగో ఎవడు నిజమో తెలుసుకోలేనివాళ్ళే ప్రజల్లో ఎక్కువమంది ఉంటారు ప్రతియుగంలోనూ. కనకనే Arthur Koestler, "The definition of the individual was: a multitude of one million divided by one million," అంటాడు.

ఈ జార్గన్‌ని పరిహసించడానికి చేసే ప్రయత్నంనించే నవత పుడుతుంది. పదేళ్ళుగడిచినా పాతికేళ్ళుగడిచినా వాడిందే వాడుతూ, అందరూ వాడేదే వీడూ వాడుతూఉంటే, అది నవ్యత ఎట్లా అవుతుంది? ఆకలిమంటలు, అగ్నిజ్వాలలూ అని అందరూ అంటున్నారు, అంటేచాలు లోపలికి పోవడానికి టిక్కెట్టులా పనిచేస్తూఉంది– "ఓవన్ సిసేం" అన్నట్టు– ఆ మాటలంటే చాలు నీవు కవివా కాదా అని ఎవరూ నిన్ను తనికీచేయడంలేదు కవి అనే చప్పున ఒప్పుకుంటున్నారు, లోపలికిపోతే లాభాలరాసి జాజ్వల్యమానంగా ఎదట కనిపిస్తూనే ఉంది; కనక ఈ జార్గన్ వాడెయ్ దాన్నే ఆధునిక కవిత్వం అనేస్తారు– ఇదీ ధోరణి. ఇలాంటి లాభసాటి బేరాన్నిగురించే అంటాడు Robert Graves, "Poetry does develop in the sense that it is contemporaneous with civilization: but it has to protect itself from contemporaneous influences rather than woo them since there is no merit in believing in modernism for modernism's sake." అన్ని నోళ్ళూ నమిలి ఉమ్మివేసిన విప్పి మళ్ళీ నమిలేవాడు కవికాడు; వాడికి బిరుదులూ పదవులూ ఈ తెలుగు దేశంలో గనక వస్తున్నాయిగానీ మరోచోటయితే చస్తే రావు.

When I saw the Sea-shore temple of Mahabalipuram from a distance, I was surprised to find in it strong resemblances, of the temples of Far East. I was more surprised to see the lying Vishnu insinde the temple. He looked like lying-Buddha to me. The two up-turned hands of the deity did not look natural, and also the Mukuta (the crown) on the head. Without these two additions, the statue could be inferred as that of lying-Buddha. In the event of such an inference, it will be interesting to extend it further to the other lying-Vishnus of South India. (There are no such lying-Vishnus in the North India; Perhaps not even lying-Buddhas that side). There are four such temples which are centuries old, including Mahabalipuram, apart from several such temples found in many villages and towns, all of which are only of recent origin. The first mentioned four are Mahabalipuram, Tiruvendram, Srirangam, Srirangapatnam. I am inclined to believe that three of the above temples derive their origin from the Mahabalipuram temple, which must have been originally a Buddhistic temple.

If we connect these temples with the temples of Srilanka, Siam Cambodia etc., and then the old house-building architecture, layout and sculpture, of these countries, we can see that these temples of lying-Vishnu are based, in style and sculpute, on those temples, and have hardly anything in common with the other Hindu temples of South or North India. Mahabalipuram temple has more in common with the cultural style of the Mongolloid races of Far East.

We have lying-Buddhas in large number in Sri Lanka dating back to the early centuries of A.D. It looks to me that Lanka must have been the centre of a civilization which diseminated northward and that process should have been there from the Ramayana period. Tamil and its sister languages in the Peninsular tip of India could be the extensions of the great language that prevailed or prevails in Lanka. In the period of Mahayana Buddhism, the Far East influences reached Lanka and tried to exert on the Indian Peninsula from that side; because, the other sides of India by that time became strongly Hinduised and impenetrable for any other influence.

కవి అన్నవాడు త్రిదశుడు; వాడికి మూడు దశలున్నాయి గనక. కవితా ప్రతిభ ఉండడం ఒక దశ; ఆ ప్రతిభను వినియోగించి కవిత్వం రాయడం రెండో దశ; రానిన కవిత్వానికి గుర్తింపురావడం మూడో దశ. వరమవద సోపానపటం లాంటిది తెలుగుదేశంలో కవితారంగం అందులో నిచ్చెన్లకంటే పాములే ఎక్కువ. అదలా ఉంచుదాం- కవితాప్రతిభ ఉంటే ఏంలాభం, ఇరవై నాలుగు ఘంటలూ తిండికోసం తిప్పలుపడుతున్నాడనుకోండి, జీవితం ఒక్క చిరునవ్వుకూడా ఆ దౌర్భాగ్యుడిమీద విసరలేదనుకోండి, ప్రతిభ ఉండిమాత్రం ఏంలాభం? ఊరగాయ పెట్టుకోవలసిందే, ఒక్క ముక్కరాసే అవకాశం ఉండదు. ఇలాంటి అవాంతరాలకు గురికాకుండా వాడు కవిత్వంరాసే అవకాశం కూడా కలగాలి. అందుచేత ఈ రెండోదికూడా గొప్పదశే సరే వ్రాశాడు- జీవితం వాడి మొహాన ఒక నవ్వు పారేసింది- అంతమాత్రంతో అంతా అయినట్లేనా? ఇల్లలకగానే పండుగవుతుందా? ఇక అసలుగొడవ 'షురు' ఇక్కడ్నించే అవుతుంది. నీవు మహా ప్రతిభావంతుడివి, బండెడు పుస్తకాలు రాశావు, నీముందు కాళిదాసు బలాదూరు, కానీ ఏంలాభం! నీ బండెడుపుస్తకాలూ, నీ ప్రతిభా, ఏవ్వీ చెయ్యలేవు నీకు! ప్రజలు, పత్రికలు, విమర్శకులు, అగాధమీలు, కులాలు, బలాలు, ఎన్నో సవాలక్ష నందర్భాలుంటాయి. ఈ సుడిగుండాలన్నీ తట్టుకుని గట్టెక్కుతాడా? ఏమో. నిజమైన కవి ఎక్కలేడనే చెపుతాను నిష్కర్షగా. ఎందుచేతనంటే ఇది తెలుగుదేశం! మరోదేశం అయితే చెప్పగలనేమో కానీ, ఇక్కడి ప్రత్యేక పరిస్థితుల్నిగురించి ఇవి అని చెప్పడానికి తెలుగు భాష చాలదు. ప్రజలు నీ కవిత్వాన్ని అర్థంచేసుకోలేకపోవచ్చు; అప్పుడేంలాభం నీవు గొప్పకవివయినా? ఒళ్ళి చవటవంటారు. తెలుగుదేశంలో ఈనాడు అర్థమయిందే కవిత్వం అని ప్రజాభిప్రాయం, పండితాభిప్రాయం, పత్రికాభిప్రాయం. కానీ దురదృష్టవశాత్తు కవికీ మామూలు ప్రజలకూ, కవిత్వానికీ మామూలు భాషకూ, కవిచూపుకూ మామూలు ప్రజలచూపుకూ విశిష్టమైన భేదం ఉంది వాస్తవంగా. ప్రపంచంలో అన్నిదేశాల పండితులు, ప్రజలు, కవులు దీన్ని ఒప్పుకుంటారు. ఈ సత్యం వాళ్ళకు మామూలు విషయం కనక దీనిమీద వాళ్ళలో వేచీలేదు. కానీ తెలుగుదేశంలో మాత్రం ఉన్న వేచీఅంతా ఇదే. మరేమవుతుంది? పీడు- అంటే మనవాడు, ప్రపంచంలో అందరూ రానినట్లు కవిత్వం రాస్తే? ఏమవుతుంది- పీడు రాసిన కవిత్వం ఆ ప్రజలకు అర్థంకాదు ఏమిటయ్యా పీడిగోల అంటారు మహాజనులు. అప్పుడు మహాకవి ఎవడవుతాడు? అర్థమయ్యే భాషలో రాసేవాడు! అంటే ఎవరికి అర్థమయ్యేది- అందరికీ- అంటే- రిక్షావాడుగారికి, గుమాస్తాగారికి, చిల్లరకొట్టు శేషగిరిరావుగారికి, కలెక్టరుగారికి, మంత్రి

గారికి ఇల్లాగా ఎంతమందయితే ఉన్నారో జీవులు ఈ దౌర్భాగ్యపు ఆంధ్రదేశంలో, వాళ్ళందరికీ అర్థంకావాలి, వాళ్ళు చప్పట్లుకొట్టాలి అప్పుడు వీడికి జన్మ చరితార్థం కావాలి. కాదుఁ అంతటితో ఏమయింది. పత్రికలవాళ్ళున్నారు, వాళ్ళకు నచ్చాలి. ఆ తర్వాత మరొక వింతజాతి ఉంది వీటన్నిటిపైనా. సాహిత్య విమర్శ. వీళ్ళ యోగ్యత అనిర్వచనీయము. వీళ్ళు డిగ్రీ పండితమండూక బిరుదాంకితులు. వీళ్ళిప్పుడు విలకపీకేసి (వేంటూ, బుష్‌కోటూ ధరించి) వీరవిహారం చేస్తున్నారు. కవిత్వాన్ని గురించి రివ్యూలు చేస్తారు, థీసిస్సులు రాస్తారు. ఏవేవో గారడీ విద్యలు చేస్తారు. ఈ విద్యలన్నీ కోటివిద్యలు కూటికొరకే అన్న సామెతలో కలిసిపోతాయి. నదీనాం సాగరో గతిఃకవికానివాడ్ని కవికాడు అని ఘట్టిగా చెప్పలేని జీవులుఁ

ప్రజలకు కవిత్వం ఏమిటో తెలీదనేది స్పష్టం. విమర్శకులకు కవిత్వం ఏమిటో తెలీదనేది అంత స్పష్టం కాదు. ఎందుకంటే వాళ్ళు ఎమ్యేలు చదివిన వాళ్ళు, అందెవేసిన చేతులు, గుండెలు తీసిన బంట్లు. అట్టివాళ్ళకు కవిత్వం అంటే ఏమిటో తెలీదాఁ తెలియవచ్చు, తెలీకపోవచ్చుఁ తెలీకపోవడానికి దేశంలో ప్రస్తుత చదువులపరిస్థితి సాక్ష్యం; వాళ్ళు అకవుల్నీ కుకవుల్నీ సుకవులుగా చెపుతూఉండడం, మరో సాక్ష్యం. అయితే, కవిత్వం అంటే ఏమిటో తెలిసిన వాళ్ళుకూడా కవిగానివాడ్ని కవి అని ఎందుకంటున్నారుఁ ఎందుకు వాడ్ని బుజాలమీద ఎక్కించుకుని ఊరేగుతున్నారుఁ కారణం- ఈ దేశంలో, ప్రత్యేకించి తెలుగుదేశంలో, చదువుల పరిస్థితి అధ్వాన్నం కావడమే కాకుండా, నీతికూడా నీలిగి చచ్చింది. కనక ఒకవైపు వీడు కవికాడు అని తెలుస్తూకూడా విమర్శకుడు అనేక అనిర్వచనీయ కారణాలచేత గడ్డితింటాడు. ఒకడ్ని కవి అనాలంటే ఈనాటి తెలుగుదేశంలో ప్రతిభ చాలా అప్రధానమైన కారణం. ప్రధానమైనవన్నీ అసాహిత్య కారణాలు. అవి, ఇవి అని ఎలా చెప్పగలంనోటితో, మననోటితో. ఇన్ని తట్టుకుని నిలబడాలి కవి అనిపించుకోవాలంటే. ఇదంతా ఎవడో రాజకీయ చతురుడికి సాధ్యం కావలసిందే కానీ మానవమాత్రుడివల్ల అయ్యే వనికాదు– మఠి దీన్నంతా సాహిత్యమనే అంటారుఁ

ఇలాంటి దుర్గంధ పారావారాన్ని తరించి ఎవడు బయటపడగలడుఁ కవిత్వ మంటే ఏదో ఏడవగలంగానీ ఈ మిగతా వేడుకలన్నీ ఎవడివల్ల అవుతాయి. కవైతేఁ నీతిలేని జాతిలో పుట్టడమే సిగ్గర్మ అనుకుని తమాషాచూస్తూ గడపడమే. దెయ్యాలముందు బిడ్డలు బతుకుతారాఁ

బాబో ఈ కర్నాటకనంగీతం చెవుల్ని టకటక లాడిస్తోంది. ఇక తెలుగు సినిమా సంగీతం చెప్పక్కర్లేదు-సశరీర నరకానికి సిమెంటురోడ్డు రేడియో గొప్ప న్యూసెన్సుగా తయారయింది పాపం మధ్యతరగతి కుటుంబాలు పొదుపు చేసుకున్న డబ్బు రేడియోల మీద వెట్టి ఈ సంగీతం కొనుక్కున్నట్లపుతూంది. చెవుల్ని, గుండెల్ని, నాజూకయిన సంస్కారాలనీ అన్నిటిని నాశనం చేస్తోంది ఈ విచిత్ర సంగీతం. కర్నాటక సంగీతం తెలుగు దేశానికి సంబంధించిందికాదు. మనది చాలా సున్నితమయిన సంగీతం భావంమీద ప్రాణం నిలిపే సంగీతం. సున్నితంగా ఉంటుంది. జుట్టు జుట్టు పట్టుకుంటున్నట్లు కనిపించే కర్నాటక సంగీతంతో మనకు సంబంధంలేదు. వది పదిహేను సంవత్సరాలనుంచీ తెలుగు దేశంలో ఈ ఉపద్రవం ఎక్కువయింది. మనది హిందూస్తానీ సంగీతం మనం దాన్నే అలవాటు చేసుకోవాలి. అనలు సినిమావాళ్లు మద్రాసు ఖాళీచేయకపోతే తెలుగు ప్రజలకు సంగీత సాహిత్య సంస్కారాలు పాడయిపోయే ప్రమాదం ఉంది. కొన్ని తరాలు దెబ్బతింటాయి. త్వరగా మేలుకోవలసిన విషయం ఇది.

భారతదేశపు ఇతర ప్రాంతాలతో మన సంబంధాలు పెరగాలి. దానిచేత మనకు యావద్భారత వర్తమాన సజీవత లభిస్తుంది అన్ని సంగీత మార్గాల్లో యావద్భారతదేశంలోనూ పంజాబు శైలి అత్యుత్తమమయింది. నగం భాగం పాకిస్తాన్‌లో కలిసిపోవడం దురదృష్టం. పంజాబు భారతదేశానికే మధురాతి మధురమైన సంగీత కంఠం రేడియోను ఆ సంగీతాలన్నీ వినడానికి వాడుకోవాలి తెలుగుగృహాలు.

యావద్భారత స్వరూపాన్ని సంగీత సాహిత్యసంస్కారాల ద్వారా అవగతం చేసుకోడానికీ ఆ స్వరూపంలో మిళితం కావడానికీ హైదరాబాదు ఆదర్శనగరం. ఈ నగరాన్ని మన ప్రజలు తెలుగీకరించడం కంటే ఉన్నదాన్ని ఉన్నట్లుగానే అనుభవించడం లాభదాయకం.

ఒక రోజు ఇద్దరు తెలుగు సాహిత్యాధికారులు కూర్చొని ఉన్నారు. పామరుడిన్ని నేనూ కూచోఉన్నాను. శ్రీనాథుడిలో వక్రోక్తి అని చర్చ. శ్రీనాథుడికీ వక్రోక్తికీ ఉన్న సంబంధం గోమలాష్టమికి వీర్లపండక్కూ ఉన్న సంబంధమే అని నేనూ. హరచూడా హరిణాంక వక్రతయు అనే వద్యం ఉందిగదా సాక్ష్యం అని వారూ.

కుంతకుడు చెప్పిన షడ్విధ వక్రోక్తుల్లో ఉన్న వర్ణ ప్రాతిపదిక ఇత్యాది మొదటి రెండు విధాలచేత శ్రీనాథుడు వక్రోక్తి మార్గస్థుడు అనవచ్చునేమోగానీ భామహ మతానుసారం మాత్రంకాదు. కానీ వర్ణపద సంబంధ వక్రోక్తి ఉండటానికి వీల్లేదు ఎందుచేతనంటే వక్రోక్తి ఉక్తికి సంబంధించిందే గానీ వర్ణపదాలకు సంబంధించినదికాదు. కనక కుంతకమతంకూడ అంతవరకూ తప్పే అంటూ వాదించాను, నా జిహ్వాచాపల్యం కొద్దీ. ఇంకా అన్నాను—వక్రోక్తిని అలంకా

రికులు చివరకు అలంకారప్రాయం చేసి నిర్వచించిన తర్వాత ఏ నిర్వచనమైతే సాహిత్యంలో చలామణీ అవుతూ ఉందో ఆ నిర్వచనానికి శ్రీనాథుడిలో ఉందను కునే వక్రోక్తి నిలుస్తుందా లేదా చూచుకోవాలి. అంటే ఆయన వక్రోక్తిలో శ్లేష ఉందా కాకువు ఉంచా అని చూడాలి-అన్నాను. ఆ నిపుణులు ఇద్దరూ వెంటనే "వక్రోక్తికీ శ్లేషకూ సంబంధమేమిటి, నాన్సెన్స్," అన్నారు- ఏకగ్రీవగాం. "వక్రోక్తిః శ్లేష కాకుభ్యాం అపరార్థ ప్రకల్పనం" అని పూర్వం చదువుకున్న చంద్రాలోకం నోటిదాకా వచ్చింది

Development of human conscience is the greatest and grandest adventure of life on earth. It represents the struggle of faltering humanity against the forces of darkness within and without. Human conscience sometimes won and sometimes lost which reflected in the rise and fall of nations in history. I see there is a crying need to rewrite the story of mankind from the angle of human conscience, for, the history of mankind after all is the history of human conscience.

No people ever fell to decay by the fall of their empires, or political hegemony, because that never represents the real life of a people. Greece and Rome in the West saw many times the rise and fall of their political fortunes in their hey-day. But what is called the Greek thought and the Roman thought rose steadily without any retrogression despite such fluctuations; and fall of Rome was real only with the crucifixion of Jesus Christ (which was long after many Ceasers of power had come and gone).

లెనిన్ ఉన్న అక్టోబరు రివల్యూషన్ చిత్రం అంటే నాకు ఎంత ఇష్టమో చెప్పలేను. నదులు, కొండలు, అడవులు ఉన్న ఒక గొప్ప Land scape తైల వర్ణ చిత్రాన్ని చూస్తున్నట్లు తదేకాసక్తితో దాన్ని చూస్తూ గంటల తరబడి కూర్చోగలను. మా ఇంట్లో హాల్లో ముఖ్యస్థలంలో దాన్ని కొన్ని ఏళ్ళక్రితం తగిలించాను. కాఫీ తాగేటప్పుడూ భోజనం చేసేటప్పుడూ దానిముందే కూర్చునే వాడ్ని. ఒక రోజు హాల్లోకి రాగానే ఆ చోట మరొక రంగుల చిత్రం ఉంది. అది లేదు ; షాక్ కొట్టినట్లయింది. ఇది ఏదో ఇల్లస్ట్రేటెడ్ వీక్లీలో వచ్చే కలర్ ఫోటోలా ఉంది. చెట్లు, నదులు, కొండలు ఒక కోట. ఒళ్ళు మండింది. ఎవ రక్కడున్న పటం తీశేశారు అని గర్జించాను. ఇల్లు ప్రతిధ్వనించింది. మేం కాదు నాన్నా, వనమాలి, అని వసుంధర అంది మెల్లగా. అది తీసి అవతల పారేద్దా మని చేత్తో పట్టుకున్నా. వనమాలి అని చిత్రం మీద అడుగున వనమాలి సంతకం ఉంది. ఆగాను. ఇదెవరు గీశారమ్మాయ్, అని అడిగాను. వాడే వనమాలి అన్నారు. తర్వాత వాడు గీచిన చిత్రాలన్నీ చూచి చిత్రంగా ఉందే అన్నా !

INDEX సూచిక

Africa has many Gandhis 97
Africa and communism 111
Africa heir to the new world 122
Age changes concepts 172
A. B. Keith and Dhwani 189
Birth of Africa 77
Cohesion of knowledge East and West 6
Change in motion of stars 56
Concept of Journey 102
Christ and Socrates 148
Christianity in Old Europe 154
Capacity of sensory organs 185
Dante on Ganges and Indus 83, 84
Democracy a Philosophy of life 115
Europe, colonialism, industrialization 64
Emergence of man in creation and role of sensory organs 76
Europe and colonialism 136
Eliot on Poetry and belief 168
Europe aged 174
Further evolution of man 169
Handicap of Western mind 43
Homer and Valmiki 128
Idiom enemy of modernity 3
Indian superiority in literary Science 9
India in Ancient World 36
I want my wings 160
Indianity in Poetry 164
India centre of Old world 36
Kiosk 120
Knowledge universal 149
Life of Democracies 190
Mythological references in Poetry 3
Modern Poet 10
Mediaeval Europe and Italy 99
Man does not live by bread alone 118

My time 140
Negritude and Indianity 105
Play, short-story, Novel 16
Poetics East and West 67
People in Govt - Africa 87
Poetry and Politics 140
Poetics in ancient Greece and Rome 177
Peri Hypsous 193
Russians makers of novel 38
Scene of time and country of Beaudelaire and Rimbaud 84
Second Renaissance in Europe 95
Subtle nuances - Intellectual movements in Europe 100
Stateless Society 103
Symbolism in Indian literature 187
Sea shore temple Mahabalipuram Buddistic 206
Thus spake Zarathustra 89
Temples in Andhra 144
Translation in Modern world 145
Visit to Hampi 35
Values of Negritude 80
Views on Poetry around the world 90
Vedic Hinduism, no idolatry 201
World's material and intellectual resources 2
West rooted in Pagan culture 23
Will Durant, M L. West on India 189
ఆర్చిబాల్డు మెక్లీషు 69
ఇండియాలో ఉరుదూ కవిత్వం 108
ఈ దేశంలో కావ్యతత్త్వ విచారం 73
ఉపనిషచ్ఛాస్త్రములు 114
ఉపమాలం కారం, సింబలిజం 60
కవి త్రిదశుడు 207
కవిత్వం జ్ఞాపకానికి నిలవాలి 9
కవితాభ్యాసం వచనంతో ప్రారంభం 19
కవి దేన్ని గురించి వ్రాయాలి 86
కవి అనే శబ్దం పుట్టు పూర్వోత్తరాలు 161
కథ పద్యాల్లో రాస్తే కవిత్వమా 171

కవిత్వం నిర్వచనీయమా 148, 149
కవిత్వం తెలుగు దేశంలో వట్టి మాటలు 158
కవిత్వ ప్రయోజనమూ కవిత్వ భాష 208
కాంతి ఉప పదార్థం 135
చైనా కవిత్వం 154
చైనా కథలు 167
జపానులో కవిత్వం 79
జ్ఞాన చక్షువు కావాలి కవికి 6
తెలుగు దేశంలో పూర్వం యావద్భారత దృష్టి 162
తెలుగు సాహిత్యంలో అంతమైన భాష 109
ధ్వనికంచె సింబలిజం గొప్పది 48
నదీం పుష్పోదుపవాహం—కవిత్వమంటే ఏమిటి? 38
నిర్భయంగా వ్యవహరించే కవులు కావాలి 100
నిర్జీవజీవ పదార్థాల మధ్యదశ వైరస్ 126
పాబ్లో నెరూడా 181
పాశ్చాత్య కావ్యతత్త్వ విచారం 44
పాశ్చాత్య భారతీయ సంగీతం 107
పార్సీ కవిత, చైనా కవిత 103
ప్రపంచంలో కావ్యమీమాంస 26
ప్రతి యుగంలో ఒక కవిత్వ ఫ్యాషన్ 106
బాధపడకుంటే చెపుతా-తెలుగు కవిత్వం చెత్త 196
భగవద్గీత స్థానం 186
భూగోళానికి రంధ్రం 116
మనదేశంలో దృశ్య కావ్యాలు 79
మేఘసందేశమూ వాల్మీకి 130
లక్ష సద్గ్రంథాలూ ఒక నజ్జనుడు 5
విశ్వేశ్వర పండితుడి చమత్కార చంద్రిక 55
విజ్ఞాన పథకంలో దేవుడి స్థానం 104
హరిహరనాథుడు 133

Works by G. Seshendra Sharma

POETRY

Sohrab A long poem in Classical Metre based on Mathew Arnold's translation of 'Sohrab & Rustom' from the Shahnama, printed in 1951. The forward is by Venkata Parvatishwara Kavulu.

Ritu Ghosh. (Cry of the Seasons) A long poem published in 1963. Forward by Kavi Samraat Shri Vishvanatha Sathyanarayana (The Recipient of Jnana Pitha Award). Translated into English by Indira Devi Dhanrajgir.

Champoo Vinodini. Humorous and satirical poems published in 1968.

Seshajyotsana. A collection of latest poems, rendered into English by Indira Devi Dhanrajgir, translated into Urdu by Dr. Gias Siddiqi with Hindi transliteration, published in 1972 by The Indian Languages Forum, Hyderabad-12.

Mande Suryudu. (The Burning Sun) a new collection of poems which in its epic theme celebrates labour as its hero. Translated into english by the poet published by The Indian Languages Forum, Hyderabad-12.

Pakshulu. (The Birds) a collection of poems printed in 1969.

*Padavalu, keratalu.*Telugu translation of Beaudelaire's poems Published by The Indian Languages Forum, Hyde rabad-12.

Prapancha Kavita — Telugu Translations of leading Poets of the world (in print)

PLAY

Mabbullo Darbaru.(The Court in The Clouds) a play, printed in 1968, now in second edition. Translated into Urdu by Qutub Sarshar published by The Indian Languages Forum,Hyderabad-12

SHORT STORY

Vivhala. (The Agonised) collection of short stories, first printed in 1961 now in second edition. Translated into Urdu by Qutub Sarshar published by The Indian Languages Forum Hyderabad-12

LITERARY CRITICISM

Shodasi. A revaluation of Valmiki's Epic Ramayana, printed in 1965. The foreward is by Gunderao Harkare. Translated into Hindi, published by The Indian Languages Forum Hyderabad-12

Swarna Hamsa. (The Golden Swan) an interpretation of Harsha Bhatta's Sanskrit ClassicNaishadhiya Charita, published in 1967.

Sahitya Kaumudi. (The Moonlight of Literature) a collection of literary essays on classical Telugu Poets and their works, published in 1968.

Kavithwam Paaripoyindi- an assessment of techniques, sources and trends prevailing inTelugu poetry (in Print).

SCIENCE & OTHER ESSAYS

Narudu Nakshatralu (Man & Stars) a collection of essays published in 1963

Oohalo. (Thoughts) a collection of eight essays published in 1969.

Vishva Vivechana. (A Study of The Universe) collection of essays first printed in 1963, now in second edition. Published by the Indian Languages forum, Hyderabad-12.

NOTE BOOK

Rakta Rekha The Poet's Note Book, a very expressive book which is a window to his mind. A mental portrait. Published by The Indian Languages Forum, Hyderabad-12

BOOKS IN ENGLISH

Meghdoot. (The Cloud Messenger) English translation of Kalidasa's famous Classic done Jointly with Indira Devi Dhanrajgir Published by The Indian Languages Forum, Hyderabad-12.

Relationship of Meghdoot with The Epic Ramayana. A research work done jointly with Indira Devi Dhanrajgir. Published by The Indian Languages Forum, Hyderabad-12.

$+\sqrt{6}$

Seshendra Sarma is one of the most outstanding minds of modern Asia. He is the foremost of the Telugu poets to day who has tuned poetry to the gigantic strides of human history and embellished literature with the thrills and triumphs of the 20th century. A revolutionary poet who spurned the pedestrian and pedantic poetry equally, a brilliant critic and scholar of sanskrit, this versatile poet has breathed a new vision of modernity to his vernacular.

The consciousness of this poet is strewn all over the pages of this NOTEBOOK 'Rakta Rekha' (The Arc of Blood); this book has the distinction of carrying the cargoe of thoughts that floated for over two decades in his blood streams. In this NOTEBOOK he lays bare the prolific tide of his intellect. He says in his preface :

"Youth looks at life through stained glass windows of illusion, and maturity bequeaths the gift of appreciating the heartlessness and selfishness of life. In poetry only an iota of ones experience creeps in, that too, slyly. But in a NOTEBOOK the tides of our thinking get anchored over the shores of paper, while life still drifts on in the red river..."

The Indian Languages Forum

Such minds place Telugu on the world map of intellectualism. Readers conversant with names like Paul Valery, Gauguin, Dag Hammarskjold will have to add the name of G. Seshendra Sarma the writer from India to that dynasty of intellectuals. This is a book with which you grow wings. The reader touches the nuances of the poet's soul and flies along with him to the farthest realms of thought.

Indira Devi Dhanrajgir

Check List

Book Number	AADO1E281	Date	27/10/2021
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CI, xii, xiv, 216, 217		
Missing Pages	NO		
Prepared By	Ch. Ramya	Cutting By	Yameema
Scanned By	Swathi	Pages	235